ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
బుధవారం 16 ఆగస్టు 2017 | 16






పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

సంక్షేమం, అభివృద్ధి

రెండింటికీ సమ ప్రాధాన్యం

స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప





జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప.

- దినదినాభివృద్ధి చెందుతున్న విశాఖ.. మరింత ప్రగతిపథంలోకి జిల్లా
- 2018 నాటికి పోలవరం ఎడమ కాలువ పూర్తిచేస్తాం
- 1.45 లక్షల ఎకరాలకు నీరందిస్తాం..వ్యవసాయ, అనుబంధ రంగాలపై దృష్టి
- విద్య, వైద్య రంగాలకు పెద్దపీట.. ఏజెన్సీలో రూ.10 కోట్లతో రిసార్ట్స్ నిర్మాణం
- 1.1 లక్షల కుటుంబాలకు వంద రోజుల 'ఉపాధి'
- నగరంలో 51,911 మంది మహిళలకు ఇళ్ల పట్టాలు
- స్మార్ట్ సిటీగా గుర్తింపు తెచ్చాం.. జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటు
- రూ.1900 కోట్ల అంచనాతో రెండు జాతీయ రహదారులు
- ఏజెన్సీలో ఐదు లక్షల ఎకరాల్లో కాఫీ, మిరియాల సాగు లక్ష్యం

-వివరాలు 6, 7, 8, 9, 13,16 పేజీల్లో...



పాడేరులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన

గంజాయి స్మగ్లర్ల మధ్య వార్



హత్యకు గురైన రఘువర్మ

- నర్సీపట్నంలో యువకుడి హత్యకు ఇదే కారణం
- ఉదయం గొడవ...సాయంత్రానికి మర్డర్
- మూలకారకుడి కోసం పోలీసుల గాలింపు
- హతుడు గంజాయి కేసుల్లో నిందితుడు
- వందలాది మంది చూస్తుండగానే ఘోరం
- పోలీసులకు సవాల్

గంజాయి స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు యత్నిస్తున్న పోలీస్ శాఖకు సోమవారం నర్సీపట్నంలో పట్టపగలు జరిగిన హత్య సవాల్‌గా మారింది. ప్రారంభంలో అతికొద్దిమందికి ఆదాయ వనరుగా మొదలైన గంజాయి రవాణా నేడు మాఫియా చేతుల్లోకి వెళ్లడంతో తుపాకుల సంస్కృతి ప్రవేశించి చివరకు హత్యల వరకూ వచ్చింది.

-మెయిన్ ఎడిషన్‌లో...


అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా!

నేరాలకు నిలయంగా మారిన నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్


నియంత్రణలో విఫలమవుతున్న పోలీసులు 10



పెద్దలకు భూ పందేరం!



పట్టాదార్ పాస్‌బుక్



ఆన్‌లైన్‌లో నమోదైన దృశ్యం

- అచ్యుతాపురం మండల వాసులకు మునగపాక మండలంలో 25 ఎకరాల ప్రభుత్వ భూమి ధారాదత్తం
- లబ్ధిదారులంతా ఇంచుమించు ఒకే కుటుంబానికి చెందినవారు
- ఏడేళ్ల కిందట డి పట్టాలు
- రెవెన్యూ సహకారం



పంపిణీ చేసిన భూమిలో వేసిన సరుగుడు తోట

అచ్యుతాపురం, ఆగస్టు 15: పాతిక ఎకరాల ప్రభుత్వ భూమి పెద్దల పరమైంది. ఇందుకు రెవెన్యూ అధికారులు సహకరించారు. అచ్యుతాపురం మండలం ఎర్రవరం, దుక్కితూరు గ్రామాలకు చెందిన ధనవంతులకు మునగపాక మండలం నరేంద్రపురం

...మిగతా 6వ పేజీలో...

పాడేరులో పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం



10



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.



మన్యం సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

స్వాతంత్ర్య వేడుకల్లో ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు: మన్యం సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి అన్నారు. తలారిసింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ఏజెన్సీలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ద్వారా రూ.16.3 కోట్లతో 14 రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ట్రైకార్ ద్వారా 482 మంది గిరిజనులకు రుణాలను అందించామని, సీసీడీపీ పథకంలో బడి పిల్లలను ప్రోత్సహించేందుకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున రూ.8.96 లక్షలు వెచ్చించామని చెప్పారు. వెలుగు విభాగం ద్వారా 670 పల్లెల్లో గ్రావెటీ పథకాలను నిర్మించనున్నట్టు చెప్పారు. ఉద్యానవన పంటలను ప్రోత్సహించేందుకు రూ.5.57 కోట్లతో ఎరువులు, పనిముట్లు, మరో రూ.25 కోట్లతో డ్రైయింగ్ యార్డులు, టార్పలిన్లు,



అల్యూమినియమ్ నిచ్చెలు అందిస్తున్నామన్నారు. అలాగే కాఫీ టూరిజం పేరిట డుంబ్రిగుడ మండలం కొల్లాపుట్టు వద్ద కాఫీ తోటల్లో కాటేజీలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే ఈశ్వరితో కలిసి జాతీయ జెండాను పీవో ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మణికుమారి, టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బొర్రా నాగరాజు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయకుమార్, ఏపీవో కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ శ్రీనివాసరావు, వెలుగు ఏపీడీ సుబ్బారావు, అధికారులు, పాల్గొన్నారు.



శ్రీకృష్ణాపురం ఆశ్రమ పాఠశాల బాలికల నృత్యం



తలారిసింగి విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు



ధింసా నృత్యం చేస్తున్న గురుకుల విద్యార్థినులు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

దేశభక్తి గేయాలకు విద్యార్థుల నృత్యాలు.. కనువిందు చేసిన మల్లకంబ విన్యాసాలు

పాడేరు: స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కొయ్యూరు విద్యార్థులు సాహసోపేతంగా చేసిన మల్లకంబ విన్యాసాలు అబ్బురపరిచాయి. ఏక్‌దంతియా అనే గీతానికి స్థానిక గురుకుల కళాశాల బాలికలు, భారత మాతను అనే గేయానికి అక్షర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. శ్రీకృష్ణాపురం ఆశ్రమ పాఠశాల బాలికలు యే ధునియా ఏక్ దుల్హన్ అనే పాటకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే సెయింట్స్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు జయహో అనే దేశభక్తి గీతంతో డ్రగ్స్, బాలికల రక్షణ, మహిళలను గౌరవించాలనే సందేశాలతో ప్రదర్శనలు ఇచ్చారు. హుకుంపేట మండలం గూడ గ్రామానికి చెందిన ఓ.కృపానందం అనే గిరిజన యువకుడు తనే స్వయంగా స్వరపరచి 'వందేమాతరం' అనే గీతాన్ని ఆలపించాడు. తలారిసింగి ఆశ్రమ పాఠశాల బాలురు ఘల్లు ఘల్లు అనే గీతానికి, వెన్నెల్లో ముత్యమా అనే పాటకు స్థానిక గురుకుల పాఠశాల బాలికలు, ఎక్‌హే-తేరా నామ్‌హై సాచ్ అనే గీతానికి కస్తుర్బా బాలికల విద్యాలయం బాలికలు, వందేమాతం అనే పాటకు బీవీకే పాఠశాలల విద్యార్థులు, వందేమాతరం పాటను రీమిక్స్ చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, జయహో పాటకు మదర్ కళాశాల విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. విలువిద్య క్రీడాకారులు తమ విద్యను ప్రదర్శించి అలరించారు. అలాగే పిరమిడ్ విన్యాసాలు చూడముచ్చటగా ఉన్నాయి.

గిరిజన విద్యార్థినికి రక్తహీనత

పాడేరు రూరల్: జి.మాడుగుల కస్తూర్బా పాఠశాల విద్యార్థి కె.కుమారి(11) తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నది. దీంతో పాఠశాల మంగళవారం సిబ్బంది ఏరియా ఆస్పత్రికి తీసుకు వచ్చారు. బాలికను ఆస్పత్రిలోనే ఉంచి అవసరమైన రక్తాన్ని వైద్యులు ఎక్కిస్తున్నారు.

నకిలీ కానిస్టేబుల్ వ్యవహారంపై విచారణ

సీలేరు: ధారకొండలో సారా తయారీదారుల నుంచి డబ్బులు వసూలు చేసిన నకిలీ కానిస్టేబుల్ వ్యవహారంపై ఎక్సైజ్ ఎస్ఐ బి.రాజశేఖర్ మంగళవారం విచారణ చేపట్టారు. ధారకొండ గ్రామానికి వచ్చి చాకిరేవుగెడ్డకు చెందిన బాధితులు కిముడు సీతమ్మ, కిముడు బుద్రిలను సంఘటన జరిగిన తీరుపై విచారించారు. సర్పంచ్, వీఆర్వోల సమక్షంలో బాధితులు లిఖితపూర్వకంగా లేఖ రాసి ఎక్సైజ్ ఎస్ఐకు అందజేశారు. దీనిపై విలేఖర్లతో ఎఉస్ఐ మాట్లాడుతూ, నకిలీ కానిస్టేబుల్‌తో పాటు అతనితో వచ్చి పరారీ అయిన వారి ఆచూకీ కోసం గాలిస్తున్నామని చెప్పారు. ఇందులో ఒకరు ధారకొండకు చెందిన ధారమల్లేశ్వరరావుగా గుర్తించామన్నారు. విచారణ నివేదికను ఎన్‌ఫోర్సుమెంట్ డిప్యూటీ కమిషనర్‌కు, డైరెక్టర్‌కు అందజేస్తామని ఎస్ఐ తెలిపారు.

సరిహద్దు గ్రామాల్లో ఎగరని జాతీయ జెండా

మావోల హెచ్చరికలతోనే..

సీలేరు: ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని పలు గ్రామాల్లో మావోయిస్టుల ఆంక్షలతో స్వాతంత్ర్య వేడకలు జరగలేదు. చిత్రకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని కుర్మనూరు పంచాయతీలోని ఒక గ్రామంలో మావోయిస్టులు నల్ల జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవం బూటకమని పేర్కొన్నారు. అలాగే చిత్రకొండ కటాఫ్ ఏరియాలోని అయినుపప్పులూరు, పెటల్, కప్పతొట్టి, నాగులూరు, జోడాం, కేందుగూడా, చింతగున్నల్, రాచబెడ, మధ్యపాకల, గిల్లమడుగు తదితర ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగుర వేయలేదని సమాచారం.



జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

150 అడుగుల త్రివర్ణ పతాకం

ఎస్.రాయవరం (నక్కపల్లి): మండలంలోని అడ్డరోడ్డు జంక్షన్‌లో మంగళవారం ఉదయం 150 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా స్థానిక నేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 150 అడుగుల పొడవటి జెండాతో విద్యార్థినీ, విద్యార్థులు భారత్ మాతాకీ జై అంటూ ఎలుగెత్తి చాటారు. అలాగే కళాశాల నుంచి తిమ్మాపురం, అడ్డరోడ్డు మీదుగా జాతీయ రహదారి జంక్షన్ వరకూ విద్యార్థులు 150 అడుగుల పతాకాన్ని ఊరేగించి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏజర్ల వినోద్‌రాజు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు తన్నీరు ఎరకయ్య, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

అరకులోయ	94408 67497	డుంబ్రిగుడ	94918 02681
అరకు రూరల్	94401 13448	హుకుంపేట	8500097775
అనంతగిరి	73828 27555	ముంచంగిపుట్టు	94928 19993
అనంతగిరి రూరల్	94411 79874	పెదబయలు	94923 44301



అరకు ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు

మన్యంలో స్వతంత్ర్య పోరు గర్వకారణం

అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ● మన్యంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం





కొత్త భల్లుగుడ ఆటోస్టాండ్ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ, అల్లూరి పబ్లిక్ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనలు,

దేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఏజెన్సీలోని అన్ని ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. విద్యాలయాలు, కార్యాలయాల ఆవరణలో జాతీయ పతాకం రెపరెపలాడింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అరకురూరల్: స్వాతంత్ర్య ఉద్యమంలో విశాఖ మన్యం కూడా ప్రధాన పాత్ర పోషించిందని చెప్పుకోవడం గర్వంగా ఉందని అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు సర్వేశ్వరరావు అన్నారు. అరకు నియోజకవర్గ కేంద్రం అరకులోయలో నిర్వహించిన వేడుకలో ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో విశాఖ మన్యం కూడా ప్రధాన పాత్ర పోషించిందని చెప్పుకోవడం గర్వంగానే ఉందన్నారు. మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు తనదైన శైలిలో గిరిజనులతో కలిసి తెల్లదొరలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. ప్రతీ ఒక్కరూ స్వాతంత్ర్య పోరాట యోధుల వివరాలను తెలుసుకుని వారి బాటన నడవాలని.. అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు సర్వేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో ఎస్సీఎస్టీ కమీషన్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ, వైస్ ఎంపీపీ అమ్మన్న, జడ్పీటీసీ సభ్యురాలు కె.వనజ, పెదలబుడు సర్పంచ్ గులాబీ, మాజీ సర్పంచ్ రఘునాథ్, వైస్ సర్పంచ్ సత్యానందం, టీడీపీ కార్యదర్శి గెమ్మెలి బాబురావు స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అదే విధంగా మండల పరిషత్, పీఆర్ ఇంజినీరింగ్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పెదలబుడు పంచాయతీ కార్యాలయం వద్ద టీడబ్ల్యు బాలికోన్నత ఆశ్రమ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎరుగువేశారు. సీఏహెచ్ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో ఎస్టీ కమీషన్ సభ్యుడు సోమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో విజయ్‌కుమార్, కొత్త భల్లుగుడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, కొత్త భల్లుగుడ టీడబ్ల్యు బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో శెట్టి రాజులమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు అప్పలమ్మ, స్థానిక ఆశ్రమోన్నత పాఠశాల హెచ్‌ఎం మంగమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. భల్లుగుడ ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులు బస్‌షెల్టర్ వద్ద జెండా పండగను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో మండల టీడీపీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎస్.భాస్కర్‌రావు, యువనాయకులు సొనాయి క్రిష్ణారావు, స్థానిక పంచాయతీ వార్డుమెంబర్లు పాల్గొన్నారు. స్థానిక అల్లూరి పబ్లిక్ పాఠశాలలో జెండా పండగ ఘనంగా నిర్వహించారు.

ముంచంగిపుట్టులో..

మండలంలో ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ వి.పద్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు, బాలికలు 1, 2 పాఠశాలల్లో ఎంపీపీ పద్మ, స్థానిక సర్పంచ్ బలరాం పాఠశాలల్లో పతాకావిష్కరణ చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఆర్పీఎఫ్ కమాండెంట్ రోషన్‌లాల్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. అలాగే ఐసీడీఎస్, సీహెచ్‌సీ, నేతాజీ ఇంగ్లీషు మీడియం పాఠశాల, జూనియర్ కళాశాలల్లో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. బాలుర పాఠశాల 1లో విద్యార్థులు పిడమిడ్స్ విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. నాలుగు రోడ్లకూడలిలో ఎంపీటీసీ సభ్యుడు కె.గాసిరావు, సుజనకోట పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ ఎస్.రుక్మందర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, తహసీల్దార్ కొండలరావు, ఏఎస్ఐ భాస్కర్‌రావు, అర్జున్‌రావు, హెచ్‌ఎంలు రాజేశ్వరి, సన్యాసమ్మ, గోపాలస్వామి, మాణిక్యలరావు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెదబయలులో

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య వేడుకలను మండలంలోని అన్ని పాఠశాలలు యాజమాన్యాలు ఒకే చోట నిర్వహించడం ఎంతో ఆనందదాయకమన్నారు. మండల విద్యాశాఖాధికారి కె.సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.ఉమామహేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు జర్సింగి గంగాభవానీ, స్థానిక ఎస్ఐ రామకృష్ణ, సర్పంచ్ విజయ్, ఎంపీటీసీ సభ్యురాలు సావిత్రి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం.అప్పారావు, రంగారావు, దేముళ్లు, బుచ్చిబాబు, లక్ష్మయ్య, టీడీపీ నాయకులు వి.కొండయ్య, ఎస్.సన్యాసిదొర, గిరిజన సంఘం నాయకులు సన్నిబాబు, మాజీ ఎంపీపీ జె.బాలంనాయుడు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలతో పాటు అతి మారుమూల ప్రాంతాలైన గోమంగి, రూడకోట, కొరవంగి పాఠశాలల్లో సైతం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండగను నిర్వహించారు.

డుంబ్రిగుడలో..

మండలంలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, గ్రంథాలయం, పీహెచ్‌సీలతో పాటు ప్రభుత్వ పాఠశాలలైనా కస్తూర్బా, బాలికల పాఠశాల, బాలుర పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఇక్కడి పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. మారుమూల పాఠశాలలు గుంటసీమ, నందివలస, జాంగుడలలో జెండా పండుగను నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ వి.జమున, జెడ్పీటీసీ ఎం.కుజ్జమ్మ, పోతంగి పంచాయతీ సర్పంచ్ జి.గున్ను, తహసీల్దార్ బాబూసుందరం, ఇన్‌చార్జ్ ఎంపీడీవో మీనాకుమారి, కేజీబీవీ ప్రత్యేక అధికారి రాజేశ్వరి, బాలికల పాఠశాల హెచ్‌ఎం వి.కొండమ్మ, బాలుర హెచ్.ఎం కె.బాలాజీ, మాజీ ఎంపీపీ కె.ధన్నేరావు, మండల టీడీపీ అధ్యక్షుడు టి.సుబ్బారావు, మండల వైసీపీ అధ్యక్షుడు శెట్టి సొర్రు, మాజీ జడ్పీటీసీ ఎం.శ్రీరాములు, జన్మభూమి అధ్యక్షుడు కె.సుబ్బారావు, వెంకటరావు, మొద్దొ పాఠశాలల ఉపాధ్యాయులు జ్యోతి, లత, అప్పలమ్మ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన పీహెచ్‌సీ సిబ్బంది

మండలంలోని స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి సింధూరం పడాల్ ఆధ్వర్యంలో సుమారు 70 మొక్కలను పీహెచ్‌సీ పరిసరాల్లో నాటారు. ప్రతీ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేసి వెళ్లిపోవడమే సాధారణమేనని.. ఈ ఏడాది అందుకు భిన్నంగా మొక్కలను నాటి ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని సిబ్బంది నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో మామిడి, జామ, నేరేడు, సంపంగి, పనస తదితర మొక్కలను నాటారు. ప్రతీ ఒక్క మొక్కను ఒక్కొక్కరు దత్తత తీసుకుని సంరక్షించాలని వైద్యాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో మరో వైద్యాధికారి శాంతికిరణ్ శెట్టి, వైద్యసిబ్బంది ఎస్.స్వామి, కె.రవింద్ర, మిల్టాన్, హరికృష్ణ, సింహాచలం, బాబూరావు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

మండలంలోని ఆగస్టు 15 వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు గుజ్జెల పైడితల్లి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. అన్నిశాఖల అధికారులు అంకితభావంతో పనిచేస్తే మన్యం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర మహిళా సాధికారిత డైరక్టర్ భూర్జలక్ష్మి, తహసీల్దార్ జయప్రకాష్, ఏఎస్ఐ మురళి పాల్గొన్నారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో

పెదబయలు: మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల క్రితం స్వాతంత్ర్య సంబరాలకు బదులు బ్లాక్‌డే జరుపుకోవాలని పలు ప్రాంతాల్లో మావోయిస్టులు జెండాలు కట్టినప్పటికీ.. గోమంగి, రూడకోట, అరడకోట, సీకరి పాఠశాలలతో పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాలు ఎగురవేశారు.



డుంబ్రిగుడ కేజీబీవీలో జెండాను ఎగరవేసిన అనంతరం మాట్లాడుతున్న ఎంపీపీ వి.జమున, జడ్పీటీసీ కుజ్జమ్మ



డుంబ్రిగుడలో మొక్కలు నాటుతున్న పీహెచ్‌సీ సిబ్బంది



అనంతగిరి తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న మండలాధ్యక్షురాలు గుజ్జెలపైడితల్లి



ముంచంగిపుట్టు పోలీసు స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పోలీసులు

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎంపీపీ వి.పద్మ ● 'ఆశ్రమం'లో నూతన భవనం ప్రారంభం


ముంచంగిపుట్టులో అదనపు భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పద్మ, తదితరులు

ముంచంగిపుట్టు: గిరి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంని ఎంపీపీ వి.పద్మ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో ఐఏపీ నిధులు రూ.కోటి 25 లక్షలు వెచ్చించి నిర్మించిన అదనపు తరగతి భవనాన్ని మంగళవారం ఎంపీపీ పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాఠశాలల్లో వసతి సమస్యతో విద్యార్థులు అవస్థలు పుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం అదనపు తరగతి భవనాలు మంజూరు చేసి విద్యార్థుల కష్టాలు తీర్చిందన్నారు. విద్యార్థులంతా ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను వినియోగించుకుని చక్కగా చదువుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఆశ్రమాల్లో విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే అనారోగ్య సమస్య తలెత్తదన్నారు. ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకుని విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు రావడంతో పాటు గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావచ్చని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, సర్పంచ్ కె.బలరాం, ఎంపీటీసీ సభ్యుడు గాసిరావు, హెచ్ఎం మాణిక్యాలరావు, ఉపాధ్యాయులు చక్రధర్, సింహాచలం, భీమన్న, నాగేశ్వరరావు, సురేష్, పాల్గొన్నారు.


పెదబయలు మండంలో అరడకోట ఆశ్రమ పాఠశాలలో కుళాయిని ప్రారంభిస్తున్న దృశ్యం

పెదబయలు: మండలంలోని అరడకోట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌరశక్తి ఆధారిత నీటి సరఫరా పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ పథకాన్ని రూ. 5 లక్షలు వెచ్చించారు. దీన్ని ఆగస్టు 15 జెండా పండగ సందర్భంగా మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పుష్కలంగా నీరు అందించేందుకు గాను కొళాయిలను ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు లకే నీలకంఠేవ్వరస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టిపులి చంద్రుపడాల్, పాఠశాల సిబ్బందితో పాటు అరడకోట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


అడుగులపుట్టులో నాటు వైద్యం

ఏజెన్సీలో ఇప్పటికీ నాటు వైద్యమే

పెదబయలు: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా..ఏజెన్సీ ప్రాంతంలో నేటికీ గిరిజనులు నాటు వైద్యాన్నే ఆశ్రయిస్తున్నారు. దీనికి నిదర్శనం ఈ చిత్రమే. ప్రస్తుత యుగంలో వ్యాధులు సంభవిస్తే ఆస్పత్రిలకు వెళ్లకుండా నాటు వైద్యాన్ని ఆశ్రయించడం విశేషం. మండలంలోని అడుగులపుట్టు గ్రామంలో ఓ చిన్నారికి జ్వరం రావడంతో, ఆస్పత్రికి తరలించకుండా ఇలా దారి మధ్యలో పూజలు చేస్తే రోగం తగ్గుతుందని నమ్ముతున్న గిరిజనులు ఇలా పూజలు నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు మారుమూల గ్రామాల గిరిజనులు వ్యాధుల సోకితే ఆస్పత్రిలకు వెళ్లి వైద్యసేవలు పొందే విధంగా అవగాహన కల్పించాల్సి ఉంది.

108లో అంబులెన్స్‌లో ప్రసవం


జన్మించిన బిడ్డను చూపిస్తున్న 108 అంబులెన్స్ సిబ్బంది

డుంబ్రిగుడ: మండలంలోని కంద్రూం పంచాయతీకి చెందిన వంతాల తులావతి(26) అనే గిరిజన మహిళ ప్రసవ వేదనతో మంగళవారం అనంతగిరి మండలం కొత్తూరు గ్రామ సమీపంలో 108 వాహనంలో పండంటి బిడ్డను జన్మనిచ్చింది. 108 స్పింది అప్పలనాయుడు, వీర్రాజులు అందించిన ప్రకారం ఉరిటి నొప్పులతో బాధపడుతున్న తులావతిని స్థానిక పీహెచ్‌సీకి తరలించేందుకు కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌ను ఫోన్ చేయగా , అంబులెన్స్ మొదట స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అయితే పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో అక్కడ నుంచి అరకులోయ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ సైతం ప్రసవం చేయలేని పరిస్థితిలో విశాఖ కేజీహెచ్‌సీలో తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో విశాఖ కేజీహెచ్‌కు తరలిస్తుండడంతో మార్గంమధ్యలో కొత్తూరు వద్ద 108 అంబులెన్స్‌లోనే మగ శిశువును జన్మనిచ్చింది.

ట్రిపుల్ ఐటీకి కొత్తవలస పాఠశాల విద్యార్థి ఎంపిక


కిల్లో వెంకటమూర్తి

అనంతగిరిరూరల్: కొత్తవలస గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో ఈఏడాది పదోతరగతి చదివిన కిల్లో వెంకటమూర్తి నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బందలుప్పి వివేక్ తెలిపారు. టోకూరు పంచాయతీ ములియగుడ గ్రామానికి చెందిన వెంకటమూర్తి టెన్త్ పరీక్షల్లో 8.7 శాతం మార్కులను సాధించి మండలంలో మొదటి స్థానాన్ని సంపాదించాడు. అతడికి ట్రిపుల్ ఐఐటీలో సీటు రావడంపై తల్లిదండ్రులు కొల్లో సుంక్రి, అప్పన్నలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుదాస్, అప్పలరాజు, భాస్కరరావు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థికి పాఠశాల డిప్యూటీ వార్డెన్ రామచంద్రరరావు రూ.500 ప్రోత్సాహకాన్ని అందజేశారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన ఉండాలి

● బొర్రా సర్పంచ్ దోనేరు సుందరమ్మ


ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ సుందరమ్మ

అనంతగిరిరూరల్: మండలంలోని బొర్రా పంచాయతీలో 21 మంది లబ్ధిదారులకు మంగళవారం ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ దోనేరు సుందరమ్మ చేతుల మీదుగా లబ్దిదారులకు ఐదు కిలోల గ్యాస్ సిలండర్లతో పాటు గ్యాస్‌స్టవ్, రెగ్యులేటర్లను అందజేశారు.

పొగరహిత జిల్లాగా మారిన విశాఖలో అందరూ గ్యాస్ వినియోగంపై అవగాహన ఏర్పరుచుకోవాలని ఆమె సుందరమ్మ అన్నారు. గ్యాస్ వినియోగం వల్ల పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ జన్ని లక్ష్మి, టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు జన్ని అప్పారావు, సేల్స్‌మ్యాన్ అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

చాపరాయిలో పర్యాటకుల సందడి

డుంబ్రిగుడ: మండలంలోని పర్యాటక కేంద్రం చాపరాయి జలతరంగిణి వద్ద మంగళవారం పర్యాటకులు సందడి చేశారు. వరసగా నాలుగురోజులు సెలవుదినాలకు తోడు ఆగస్టు 15 కావడంతో రాష్ట్రం నలు మూలలు నుంచి పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో చాపరాయి పర్యాటకుల తాకిడితో కిటకిటలాడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు చాపరాయిలో నీరు పుష్కలంగా ఉన్నందున గెడ్డలో దిగి పర్యాటకులు స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. మరో పక్క పర్యాటకులను ఆనందింప చేయడానికి థింసా నృత్యాలు నిర్వహిస్తు పర్యాటకులను ఆకర్షిసున్నారు. గత రెండు వారాలుగా అంతంత మాత్రంగా ఉన్న పర్యాటకుల తాకిడి ఈ వారం ఒక్కసారిగా పెరగడంతో టెండర్ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'కాఫీ'తో ఆర్థికంగా బలపడాలి

● ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి ఆకాంక్ష

పాడేరు: కాఫీ తోటల పెంపకం ద్వారా గిరిజనులు ఆర్థికంగా బలపడాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి ఆకాంక్షించారు. సామూహిక కాఫీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం వంతాడపల్లి పంచాయతీ కోట్లగరువు ప్రాంతంలో పీవో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కాఫీ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోశారు. అనంతరం గిరిజన రైతులతో పీవో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న కాఫీ మొక్కలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాటిని సంరక్షించుకుని చక్కని ఆదాయం పొందేందుకు కృషి చేయాలన్నారు. మొక్కల సంరక్షణకు అవసరమైన సలహాలు, సూచనలు కాఫీ విభాగం అధికారులు, సిబ్బంది అందిస్తారని, గిరిజన రైతులు ప్రత్యేక శ్రద్ధ కనబరచి తోటలను పెంచుకుంటే సరిపోతుందని పీవో సూచించారు.

3,021 ఎకరాల్లో కాఫీ మొక్కలు

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఏజెన్సీలోని 11 మండలాల పరిధిలో మంగళవారం 3,021 ఎకరాల్లో సామూహికంగా కాఫీ మొక్కలను నాటించామని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి చెప్పారు. కాఫీ విభాగం అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులకు ఈ బాధ్యతలు అప్పగించామన్నారు. అనంతగిరి మండలంలో 264 ఎకరాల్లో, అరకులోయలో 396, డుంబ్రిగుడలో 274, హుకుంపేటలో 220, పెదబయలులో 252, ముంచంగిపుట్టులో 202, పాడేరులో 302, జి.మాడుగులలో 272, చింతపల్లిలో 275, జీకే వీధిలో 284, కొయ్యూరు మండలంలో 280 ఎకరాల్లో కాఫీ మొక్కలను నాటించినట్టు పీవో వివరించారు.

ఘనంగా కృష్ణాష్టమి


ఉట్టి కొడుతున్న యువకులు

అరకురూరల్: శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సోమ, మంగళ వారాలు తాంగులగుడలోని రాధాకృష్ణ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామానికి చెందిన పలువురు చిన్నారులతో రాధాకృష్ణుల వేషాధారణతో ఊరేగింపు కార్యక్రమాన్ని పట్టణంలో చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూలిలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉట్టి కొట్టేందుకు పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొని పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ ప్రతినిధులు పి.హరి, కిల్లో బిందోష్, కె.జగన్నాథం, కోగేశ్వరావు, అర్జున్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

అనంతగిరి: మండలంలోని కాశీపట్నం, తుమ్మానువలస గ్రామాల్లో పుస్తకాలు పెన్నులను విద్యార్థినులకు.. వాసవీ క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేశారు. కాశీపట్నం సర్పంచ్ శిరగందేముడు చేతులమీదుగా గ్రామంలో గల మూడు పాఠశాల విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. ఆగష్టు 15సందర్భంగా సుమారు 200మందికి పంపిణీ చేశామని క్లబ్ ప్రతినిదులు కొల్లా నాగేష్, ముత్యాలరావు, రమణ, సీతామహాలక్ష్మి, బుల్లమ్మ తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి

రెండింటికీ సమ ప్రాధాన్యం: స్వాతంత్ర్య వేడుకల్లో ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ నవ్యాంధ్రను అగ్రపథంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం విశేష కృషిచేస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని పోలీస్ బ్యారెక్స్‌లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి కలలను సాకారం చేయడానికి పునరంకితమవ్వాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్మార్ట్‌సిటీగా, రాష్ట్ర ఆర్థిక రాజధానిగా విశాఖ దినదినాభివృద్ధి చెందుతోందని చినరాజప్ప అన్నారు. అందరూ కలిసి జిల్లాను మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ 2018 నాటికి పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నదని పేర్కొన్నారు. ఇది పూర్తయితే జిల్లాలో 1.45 లక్షల ఎకరాలకు సాగునీరు అందే మార్గం ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.1537 కోట్లు పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొని, 82,989 మందికి రూ.602 కోట్ల రూపాయలు అందజేశామన్నారు.

విద్య, వైద్య రంగాలకు పెద్దపీట

విశాఖ జిల్లాను విద్య, వైద్య రంగాల్లో ముందు వరుసలో వుంచాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. పలు పాఠశాలల్లో డిజిటల్, ఆన్‌లైన్ పద్ధతిలో విద్యాబోధన జరుగుతోందని పేర్కొన్నారు. విశాఖను ప్రముఖ విద్యాకేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఐఐఎం, పెట్రోలియం విశ్వవిద్యాలయం, లా యూనివర్సిటీ తదితర విద్యాసంస్థలను ఏర్పాటు చేశామన్నారు. గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏజెన్సీలోని 11 మండలాల్లో వైద్యుల కొరత లేకుండా పోస్టులు భర్తీ చేశామన్నారు. రెండు హెల్త్ ఏటీఎంలను, గర్భిణుల కోసం తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్‌లను నడుపుతున్నామని తెలిపారు. కాపు కార్పొరేషన్ ద్వారా జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన పలువురికి రూ.10 కోట్ల విలువైన 40 యూనిట్లను 50 శాతం రాయితీపై అందజేశామని చెప్పారు. బీసీ అభ్యుదయ యోజన కింద 2,469 మంది లబ్ధిదారులకు రూ.27.74 కోట్లు మంజూరు చేశామన్నారు. షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ద్వారా డైరెక్ట్ లోన్ పథకం కింద ఎస్సీ నిరుద్యోగులు 93 మందికి ఇన్నోవాలు, ట్రాక్టర్లు, ఆటోలు, జెరాక్స్ యూనిట్ల కోసం రూ.4 కోట్లు మంజూరుచేశామన్నారు. మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా చంద్రన్న చేయూత ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని ఒక్కొక్క మహిళకు రూ.10 వేలు పెట్టుబడి నిధిగా అందించామని తెలిపారు. జిల్లాలో 44,214 సంఘాలకు లబ్ధి చేకూరిందన్నారు. స్త్రీ నిధి పథకం కింద ఈ ఏడాది 8,313 మంది మహిళా స్వయంసహాయక సంఘ సభ్యులకు రూ.19.26 కోట్లు కేటాయించామన్నారు. స్త్రీ శిశు సంక్షేమానికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అన్న అమృత హస్తం కింద గుడ్డు, పాలు అందించామన్నారు.

విశాఖకు పర్యాటక వన్నెలు

విశాఖను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని చినరాజప్ప తెలిపారు. ఏజెన్సీలోని పలు ప్రాంతాల్లో కొత్తగా రూ.10 కోట్ల వ్యయంతో రిసార్ట్స్ నిర్మాణంతో పాటు రుషికొండ, యారాడ బీచ్‌లలో అనేక ప్రాజెక్టులు రానున్నాయన్నారు. వుడా ఆధ్వర్యంలో హెలీ టూరిజం, కైలాసగిరి స్కైటవర్, టీయూ-142 ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియాలను త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో హోటళ్లు, ట్రావెల్స్, బోటింగ్ క్లబ్బుల ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు.



జిల్లా నీటి యాజమాన్య సంస్థ శకటం

పరిశ్రమల స్థాపనకు కృషి

విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సుల్లో రూ.4.78 కోట్ల విలువైన 361 ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాలో రూ.56,443 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 26 ఒప్పందాలు జరిగాయని, ఇవి త్వరలోనే కార్యరూపం దాల్చనున్నాయన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 2016-17లో 1.1 లక్షల కుటుంబాలకు వంద రోజులు పని కల్పించామన్నారు. ఉపాధి వ్యయంలో రూ.642.15 కోట్ల ఖర్చుతో దేశంలోనే జిల్లాను నాల్గవ స్థానంలో నిలపగలిగామన్నారు. నీరు-చెట్టు పథకం కింద చెరువుల పూడికతీత, కొత్త చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టామని పేర్కొన్నారు. జిల్లాలో రూ.39 కోట్ల అంచనాలతో 941 పనులు ప్రగతిలో ఉన్నాయని వెల్లడించారు.

మహిళలకు ఇళ్ల పట్టాలు

దేశంలో ఎక్కడా లేనివిధంగా తొలిసారిగా విశాఖలో మహిళల పేరిట ఇళ్ల స్థలాల పట్టాలను అందించిన ఘనత ప్రభుత్వానికే చెందుతుందని మంత్రి చినరాజప్ప అన్నారు. నిరుపేదలు నివాసముంటున్న వంద గజాల్లోపు భూములను క్రమబద్ధీకరిస్తూ రెండు విడతల్లో 51,911 మంది మహిళా లబ్ధిదారులకు సుమారు రూ.8,369 కోట్ల విలువైన 35.9 లక్షల చదరపు గజాల భూమిని పంపిణీ చేశామని పేర్కొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి సిట్

విశాఖలో భూవివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకంగా సిట్‌ను నియమించిందని మంత్రి తెలిపారు. భూవివాదాలు, రికార్డుల ట్యాంపరింగ్ వంటి సమస్యలపై ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ భూములకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామన్నారు.

స్వచ్ఛ భారత్‌లో ప్రగతి

జిల్లాలో గత ఏడాది 28 గ్రామ పంచాయతీలను, ఈ ఏడాది ఇప్పటివరకు 106 గ్రామ పంచాయతీలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్, గ్రామీణ ఉపాధి కింద 2,43,988 మరుగుదొడ్లు మంజూరుచేశామని తెలిపారు. నిరుపేద హిందూ, ముస్లిం, క్రైస్తవులకు చంద్రన్న కానుకలు అందించి పండుగపూట వెలుగులు నింపామని చెప్పారు. జిల్లాలో కొత్తగా 66,860 వంట గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. ఎన్‌టీఆర్ భరోసా పింఛను పథకం కింద ప్రతినెలా సుమారు మూడు లక్షల మందికి రూ.36.86 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

స్మార్టు విశాఖ..

విశాఖ నగరాన్ని ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రూ.1,602 కోట్ల అంచనా వ్యయంతో ఐదు సంవత్సరాలకు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. స్మార్ట్‌సిటీ ప్రతిపాదనల్లో నిరంతర మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల, స్మార్టు వీధులు, పచ్చదనం, భూగర్భ విద్యుత్ లైన్లు, తీరప్రాంత రక్షణ, బీచ్‌రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గతేడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖకు ఐదవ ర్యాంకు రాగా ఈ ఏడాది మూడో స్థానం దక్కిందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ఎకానమికీ, లావాదేవీలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు, హ్యాకింగ్‌ను అరికట్టేందుకు పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలనే లక్ష్యంతో ప్రపంచంలోనే తొలిసారిగా ఫిన్‌టెక్ టవర్‌ను విశాఖలో ప్రారంభించామని మంత్రి తెలిపారు.

రెండు జాతీయ రహదారులు

జిల్లాలో సుమారు రూ.1900 కోట్ల అంచనాతో 284 కిలోమీటర్ల పొడవుగల రెండు జాతీయ రహదారులకు డీపీఆర్ సిద్ధం చేశామని తెలిపారు. మరో రూ.3 వేల కోట్ల అంచనాతో రాజమండ్రి నుంచి విజయనగరం కలుపుతూ 444 కిలోమీటర్ల పొడవున డబుల్ రోడ్డు మంజూరు చేశామని తెలిపారు. క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ కొమ్మాదిలో రూ.2.41 కోట్ల వ్యయంతో మినీస్టేడియం పనులు పూర్తయ్యాయన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కన్వర్జెన్సీతో 123 పాఠశాలల్లో క్రీడామైదానాలను అభివృద్ధి చేశామన్నారు. గిరిజనుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి రూ.5 లక్షల ఎకరాల్లో కాఫీ, మిరియాలు సాగు లక్ష్యంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్‌టీఆర్ సుజల స్రవంతి పథకం కింద రూ.2కే 20 లీటర్ల తాగునీరు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత మూడేళ్లలో నేరాల సంఖ్య తగ్గించామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అన్నివిధాలా కృషిచేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు ఇతరత్రా అన్నివర్గాలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

హాజరైన అతిథులు

పతాకావిష్కరణ అనంతరం మంత్రి చినరాజప్ప, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివిధ విద్యా సంస్థల నుంచి వచ్చిన ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో డీఐజీ శ్రీకాంత్, నగర పోలీస్ కమిషనర్ యోగానంద్, జాయింట్ సీపీ నాగేంద్రకుమార్, జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జాయింట్ కలెక్టర్ సృజన, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, జడ్పీ చైర్పర్సన్ లాలం భవానీ, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, విష్ణుకుమార్‌రాజు, డీసీసీబీ చైర్మన్ సుకుమార వర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సతీసమేతంగా హాజరయ్యారు.

అలరించిన శకటాలు

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పలు శాఖలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. డీఆర్‌డీఏ శకటానికి మొదటి బహుమతి, గృహనిర్మాణ శాఖ శకటానికి ద్వితీయ, వైద్య, ఆరోగ్య శాఖ శకటానికి తృతీయ బహుమతులు ప్రకటించారు. మిగిలిన అన్ని శాఖల శకటాలు కూడా చూపరులను అలరించాయి.

ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల నృత్యాలు

వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధురవాడకు చెందిన విజయం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పాడుదుమా స్వేచ్ఛాగీతం, శాక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన దేశమేరా రంగేలా నృత్యాలు ఆకట్టుకున్నాయి. మల్కాపురం, జ్ఞానాపురం జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు ఆలోచింపజేసింది. పెన్ స్కూల్ విద్యార్థులు, మధురవాడ జీవీఎంసీ స్కూల్ విద్యార్థులు జయహో జయహో నృత్యం ఆకట్టుకున్నాయి.

ఆస్తుల పంపిణీ...

వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ రుణాలు పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ, ఎస్సీ, బీసీ, కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతులు, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాళ్లలో 4,355 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద రూ.13,565 కోట్ల విలువ చేసే ఆస్తులను అందజేశారు.

పెద్దలకు భూ పందేరం!

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పరిధిలో 25.34 ఎకరాల ప్రభుత్వ భూమిని పంపిణీ చేశారు. ఒకే కుటుంబంలోని సభ్యుల పేరుపై డి.పట్టాలు ఇచ్చారు. ఈ తంతు అంతా 2010లో జరిగింది. ఒక సామాజిక వర్గానికి చెందినవారికే ఈ భూమి కేటాయించడం విశేషం. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూమి పొందాలంటే తెల్లరేషన్ కార్డు కలిగివుండడంతోపాటు స్థానికులై వుండాలి. వారికి మరెక్కడా భూమి వుండకూడదు. ఇవేమీ చూడకుండా రెవెన్యూ అధికారులు ఇతర మండలానికి చెందినవారికి పాతిక ఎకరాలను ఇచ్చేశారు.

అచ్యుతాపురం-మునగపాక మండలాల సరిహద్దులో నరేంద్రపురం గ్రామం వుంది. గ్రామంలో సగభాగం అచ్యుతాపురం మండలంలో వుండగా మరో సగం మునగపాక మండల పరిధిలో వుంది. అయితే మునగపాక మండల పరిధిలో గల 161, 162, 163 సర్వే నంబర్‌లలో సుమారు 25 ఎకరాల ప్రభుత్వ స్థలం వుంది. ఈ స్థలాన్ని అచ్యుతాపురం మండలం ఎర్రవరం, దుక్కితూరు గ్రామాలకు చెందినవారికి ఇచ్చేశారు. సర్వే నంబర్‌లను సబ్ డివిజన్ చేయించి 161/1లో బొట్లా సింహాచలం కుమార్తె లక్ష్మికి (ఖాతా నంబర్ 272) 3.81 ఎకరాలు, 161/2లో ఖాతా నంబర్ 274 ప్రకారం పిన్నమరాజు సన్యాసిరాజు భార్య సత్యవేణికి 4.24 ఎకరాలు, 162/1లో (ఖాతా నంబర్ 276) రాజాన చినసన్నిబాబు భార్య రాజులమ్మ పేరున 3.72 ఎకరాలు, 162/2లో పిన్నమరాజు బుచ్చి వెంకటపతిరాజు భార్య నిధిరాజుకి 3.7 ఎకరాలు, 163/1లో రాజాన పెద సన్నిబాబు భార్య అచ్చయ్యమ్మ పేరున 5.03 ఎకరాలు, 163/3లో పిన్నమరాజు శంకర విజయరామరాజు భార్య వెంకట రాజ్యలక్ష్మిదేవి పేరున 4.94 ఎకరాలకు 2010 ఏప్రిల్‌లో డీ పట్టాలిచ్చేశారు. వీరంతా మునగపాక మండలం నరేంద్రపురం గ్రామానికి చెందినవారుగా రికార్డుల్లో పేర్కొన్నారు. అయితే నిజానికి వీరంతా అచ్యుతాపురం మండలం ఎర్రవరానికి చెందినవారు. అలాగే ఒకే కుటుంబానికి చెందినవారు. అయితే వీరు ఎర్రవరానికి చెందినవారైనప్పటికీ ఇక్కడ ఎవరూ వుండడం లేదు. పక్కా ఇళ్లు, వ్యవసాయ భూములు వున్నాయి. ఇందులో నిధిరాజు భర్త ఇతర దేశంలో ఉద్యోగం చేస్తున్నారు. ఇక బొట్టా లక్ష్మితోపాటు కుటుంబం మల్లవరంలో వుంటున్నారు. రాజాన రాజులమ్మ, అచ్చయ్యమ్మ అచ్యుతాపురం మండలం దుప్పితూరుకు చెందినవారు. అయితే వీరంతా పిన్నమరాజు కుటుంబీకులకు సన్నిహితులు కావడంతో వారి పేరున పట్టాలు ఇచ్చారు. కానీ మొత్తం 25.34 ఎకరాల భూమి కూడా పిన్నమరాజు కుటుంబీకుల సాగులోనే వుంది. ప్రస్తుతం ఈ భూమిలో సరుగుడు తోట వుంది. ఈ పాతిక ఎకరాల భూమిని వీరు కౌలుకు ఇతరులకు ఇచ్చేశారు. ఇక్కడ ఎకరా భూమి రూ.15 లక్షలు పలుకుతోంది. ఆ లెక్కన చూస్తే ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.3.5 కోట్లకు పైమాటే. ఇటీవల మల్లవరంలో కొండపోరంబోకులో పశువుల పాక వేసుకుంటే పీకి పారేసిన రెవెన్యూ అధికారులు మరి ధనవంతులకు ప్రభుత్వ భూమికి ఎలా కట్టబెట్టారని ఆ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ భూ ధారదత్తంపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..

మహనీయుల త్యాగాలను మరువరాదు

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను మరువరాదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధనకు ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పలువురు దేశభక్తుల సేవలను కొనియాడారు. మహోన్నత వ్యక్తుల స్ఫూర్తితో దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సృజన, సహాయ కలెక్టర్ మిషాసింగ్, డీఆర్‌వో చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సూర్యప్రకాష్, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేత



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ బ్యారెక్స్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జిల్లా అధికారులు సి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎ.కల్యాణచక్రవర్తి, జి.నాగమణి, టీవీ సూర్యప్రకాశ్, జాన్ గాలియట్, జి.అర్జున్, ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్.రాధారాణి, ఎంవీ గోవిందరాజులు, ఎంవీ సూర్యకళ, డి.వేణుగోపాల్, ఎ.సిరి (వరుసగా కుడివైపు నుంచి ఎడమకు)



...అందుకుంటున్న అధికారులు, సిబ్బంది డి.ప్రమీలాగాంధీ, ఎం.రాజేశ్వరి, జి.జవహర్‌లాల్‌నెహ్రూ, సత్తిబాబు, బీవీ రమణ, కె.పద్మలత, ప్రకాశరావు, పి.నరసింహమూర్తి, కేవీ రాజ్యలక్ష్మి, పి.రామారావు, కేవీ ఈశ్వరరావు, పి.శేష శైలజ, సీతారామరాజు, హరిప్రసాద్



...ఇ.సందీప్, ఆర్.పూర్ణిమాదేవి, ఎం.సువర్ణ రాజు, పి.ఆనందరావు, వి.సుధాకర్, కె.రాజారావు, ఎస్.వెంకట్, ఓ.సూర్యనారాయణ, వి.భవానీశంకర్, ఎం.బలరామరాజు, పి.దేవీకుమారి, ఎంవీఎస్ రెడ్డి, కె.కోటిలింగశర్మ, టి.పద్మావతి



...విజినిగిరి రాజు, బి.వేదమూర్తి, ఎస్‌వీఎస్ రమణమూర్తి, కె.శేషగిరికుమార్, కె.స్వర్ణలత, ఎం.శ్రీనివాసరావు, జిలానీ బాషా, జి.సత్యనారాయణ, ఎం.నరసింహులు, కె.మధుసూదనరావు, పి.శ్రీనివాసరావు, కె.దుర్గాసురేఖ, ఎల్.పద్మావతి, బి.రమేశ్, కె.శ్రీనివాసరావు



...జె.సీతారామరాజు, కె.స్వర్ణలత, జీవీఎన్ చంద్రశేఖర్‌రావు, డి.రాజేశ్, ఎల్‌బీఎస్‌హెచ్ దేవి, బి.సత్యవాణి, వై.గోవిందరావు, టీవీఆర్‌కే కుమార్, ఎస్.రామ్మూర్తి, కె.సూర్యనారాయణ, కె.రామారావు, రాజులనాయుడు, కె.పైడపునాయుడు, టి.లక్ష్మి, వైకే కిశోర్‌కుమార్



...ఎంవీ నారాయణ, సింహాద్రినాయుడు, కె.వైకుంఠరావు, సీహెచ్ ఉమాకాంత్, జె.ధర్మేంద్ర, ఎస్.రమేశ్, కొల్లి సతీశ్, జి.నరసింగరావు, జి.శ్రీకాంత్, ఐశ్వర్య రస్తోగి, పి.అనిల్‌కుమార్, మహేంద్ర మాథే, కె.అప్పలరాజు, పి.జగదీశ్, అమీర్‌హుస్సేన్ ఖాన్



పోలీసులకు ఉత్తమ సేవా పతకాలు..

స్వాతంత్ర్య సంబరాల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకుగాను రాష్ట్ర హోం శాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతులమీదుగా మెడల్స్ అందుకుంటున్న పోలీస్ అధికారులు శంకరరావు, కె.కాళిదాస్, వి.ధనరాజు, పి.రమణ, జీఎం గాంధీ, ఎస్.సత్యనారాయణ తదితరులు (వరుసగా కుడివైపు నుంచి ఎడమకు)

ప్రభుత్వ న్యాయవాది రవికుమార్‌కు

ప్రతిభా పురస్కారం

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా కోర్టులోని ప్రభుత్వ న్యాయవాది తాళ్లూరి రవికుమార్‌కు రాష్ట్ర హోం శాఖా మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలీస్ బ్యారెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని రవికుమార్ అందుకున్నారు. 2015లో ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన రవికుమార్ విధి నిర్వహణలో చూపు తున్న ప్రతిభను గుర్తించిన న్యాయశాఖ అధికారులు గత మూడేళ్లుగా ఆయన్ను ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేశారు.

జిల్లాలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, కబ్జాలు, రికార్డుల ట్యాంపరింగ్‌ను సకాలంలో రవికుమార్ గుర్తించి తగిన చర్యలకు జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వస్తున్నారు. దీంతో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతానికి అడ్డుకట్టపడి నట్టయింది. రవికుమార్‌కు పురస్కారం అందుకోవడం పట్ల పలు వురు న్యాయశాఖ అధికారులు, న్యాయ వాదులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నమ్మి సన్యాసిరావు కూడా మంత్రి చినరాజప్ప చేతులమీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు.



చినరాజప్ప చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న తాళ్లూరి రవికుమార్, నమ్మి సన్యాసిరావు

యువోత్తేజం



జాతీయ పతాకాలతో జాతీయ రహదారిపై రైల్వే న్యూకాలనీ యువకుల ర్యాలీ

యువతలో దేశభక్తి ఉప్పొంగింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు ముందుకు కదిలింది. జాతీయ జెండాలను చేతబూని నగరంలో యువకులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. జై భారత్ నినాదాలతో హోరెత్తించారు. బీచ్ రోడ్డులో సందడి చేశారు. అధిక సంఖ్యలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం



బీచ్ రోడ్డులో బైక్‌ర్యాలీ













ముస్లింల ర్యాలీ





ఘనంగా పోలీస్ బ్యారెక్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవం

- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- సంక్షేమ పథకాలకు అద్దం పట్టిన శకటాలు





బెలూన్లు ఎగురవేస్తున్న మంత్రి చినరాజప్ప

పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న డిప్యూటీ సీఎం చినరాజప్ప

స్వాతంత్ర్య సంబరం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ప్రత్యేకంగా రూపొందించిన శకటాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అద్దం పట్టాయి. నగరంలోని పోలీస్ బ్యారెక్స్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో పలు శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. లబ్ధిదారులకు వివిధ పథకాల కింద ఆస్తులు పంపిణీ చేశారు.

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం



యువకుల బైక్ ర్యాలీ



లాక్‌హౌస్ కెమెరాను ఆవిష్కరిస్తున్న చినరాజప్ప



ప్రథమ బహుమతి సాధించిన డీఆర్‌డీఏ వెలుగు శకటం



ద్వితీయ బహుమతి సాధించిన గృహ నిర్మాణ శాఖ శకటం



తృతీయ బహుమతి సాధించిన వైద్య, ఆరోగ్య శాఖ శకటం



కలెక్టర్ దంపతులతో హోం మంత్రి చినరాజప్ప



దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న చినరాజప్ప



డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ



విద్యార్థులను అభినందిస్తున్న హోం మంత్రి



మురిసిన మువ్వన్నెలు





మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పిల్లలు, పెద్దలు బీచ్ రోడ్డులో గుర్రాలు, ఒంటెలపై ఆశీనులై జాతీయ జెండాను చేతబూని స్వాతంత్ర్య దినోత్సవ శోభను ఇనుమడింపజేశారు. మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు. వీరిని సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం



ఏం జరిగిందో..?

- పాడేరులో పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం
- పరిస్థితి విషమం
- కేజీహెచ్‌కి తరలింపు
- అంతుపట్టని కారణాలు
- ర్యాగింగే వల్లేనని కుటుంబ సభ్యుల ఆరోపణ



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన లోకేష్

పాడేరురూరల్ : ఏం జరిగిందో తెలియదు..ఎంత కష్టం వచ్చిందో అర్థం కావడం లేదు. స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఓ విద్యార్థి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కు తరలించారు. జిల్లాలోని ఆనందపురం మండలం గిడిజాల గ్రామానికి చెందిన బంటిపల్లి చందరరావు కుమారుడు లోకేష్ (16) పాడేరులోని ప్రభుత్వ ఆదర్శ రెసిడెన్సియల్ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం ఉదయం ఆరు గంటలకు వసతి గృహంలోని తన గదిలో స్నేహితులు ఎవరూ లేని సమయంలో వ్యవసాయానికి ఉపయోగించే పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అంతలోనే గదికి వచ్చిన తోటి విద్యార్థులు వాంతులు చేసుకుంటూ గిలగిల కొట్టుకుంటున్న లోకేష్‌ను చూసి వెంటనే వసతిగృహ ఇన్‌చార్జి విజయ్‌కుమార్‌కు చెప్పడంతో ఆయన విషయాన్ని కళాశాల ప్రధానాచార్యులు గోపీకి తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థుల సహకారంతో 108 వాహనంలో స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఏరియా ఆస్పత్రి వైద్యాధికారిణి ఎన్. శోభారాణి ప్రథమ చికిత్స అందించారు. అపస్మారక స్థితిలో ఉన్న విద్యార్థిని 48 గంటలు వైద్యుల పరిశీలనలో ఉంచాలని సూచించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి కుటుంబసభ్యులు మధ్యాహ్నం ఆస్పత్రికి చేరుకున్నారు. తమ కుమారుడు ఇష్ట పూర్వకంగానే కళాశాలలో చేరాడని, అక్కడ సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ వల్లే ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని ఆరోపించారు. కాగా విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యాధికారి మోహనరావు సూచన మేరకు కేజీహెచ్‌కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎం. రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా!

- నేరాలకు నిలయంగా మారిన నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్
- నియంత్రణలో పోలీసులు విఫలం
- సిబ్బంది కొరతతో హోంగార్డులపై భారం
- నిబంధనలకు తిలోదకాలిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం

నర్సీపట్నం, ఆగస్టు 15 : నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నేరాలకు నిలయంగా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఆర్టీసీ యాజమాన్య నిర్లక్ష్య ధోరణి, నియంత్రణ శాఖల వైఫల్యం కారణంగా గంజాయి, మద్యం విక్రయాలు, ఈవ్‌టీజింగ్, దొంగతనాలు, వ్యభిచారం, అక్రమ రవాణా, కిడ్నాప్‌లు, కొట్లాటలు...చివరకు హత్యలకు కూడా కాంప్లెక్స్ కేంద్రంగా మారింది. పట్టణ నడిబొడ్డున, అత్యంత ఖరీదైన వ్యాపార ప్రాంతంగా గుర్తింపుపొందిన ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లోనే విరివిగా లాడ్జిలు, హోటళ్లు, సినిమాహాళ్లు, మద్యం దుకాణాలు వున్నాయి. దీంతో గత సంవత్సర కాలంగా ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అసాంఘిక కార్యకలాపాల జోరు పెరిగింది. ముఖ్యంగా పోలీస్ శాఖ నిఘా లేకపోవడం, సిబ్బంది కొరతతో ఒకరిద్దరు హోంగార్డులను నియమిస్తుండడంతో నేరస్థులకు అడ్డూఅదుపూలేకుండా పోయింది. ప్రతిరోజు సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 11 గంటల వరకు ఆర్టీసీ కాంప్లెక్స్ బహిరంగ నేరాలకు నిలయంగా కొనసాగుతుంది. పట్టణ పరిధిలో ఇరవైకి పైగా ప్రైవేటు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఉండడం, వాటిలో చదువుకునేందుకు నర్సీపట్నం ప్రతిరోజూ పరిసర పది మండలాల నుంచి వందలాది మంది యువతీ యువకులు వచ్చి వెళుతుండడంతో రోడ్ మూకల దృష్టి అంతా ఆర్టీసీ కాంప్లెక్స్‌పైనే వుంది. గ్రామీణ ప్రాంత యువతీ, యువకులను భయపెట్టి లొంగదీసుకునేందుకు కొన్ని గ్యాంగ్‌లు కాంప్లెక్స్‌లోనే తిష్ఠ వేస్తున్నాయి. ఈవ్‌టీజింగ్‌ను అరికట్టేందుకు షీటీమ్‌లు ఏర్పాటు చేస్తున్నామని పోలీసు అధికారులు ప్రకటించినా ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహారాలు నడుస్తున్నాయి. రాత్రివేళల్లో కాంప్లెక్స్‌లో వ్యభిచారం కూడా సాగుతోంది.

వాట్సాప్ వీడియోలు పరిశీలన

నర్సీపట్నం : ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం జరిగిన రఘువర్మ హత్య కేసుకు సంబంధించి సామాజిక మాధ్యమాల ద్వారా కొందరు పంపించిన వాట్సాప్ వీడియోలను పోలీసులు పరిశీలన చేసినట్టు తెలిసింది. హత్యకు సంబంధించి ఆధారాలు ఉన్నప్పటికీ కేసు దర్యాప్తునకు వాట్సాప్ వీడియోలు ఉపయోగపడతాయన్న కోణంలో వాటిని కూడా పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా సంఘటన జరిగినంతసేపు వందలాది మంది చూస్తున్నప్పటికీ ఎవరూ స్పందించకపోవడం తదితర అంశాలను కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

వ్యాపార కేంద్రంగా మారిన ఆర్టీసీ కాంప్లెక్స్

ప్రజా ప్రయోజనార్థం మూడు దశాబ్దాల క్రితం పంచాయతీల నుంచి తీసుకున్న ఏడెకరాల స్థలం విలువ నేడు కోట్ల రూపాయలకు చేరడంతో ఆర్టీసీ యాజమాన్యం కాంప్లెక్స్‌ను ప్రైవేటు వ్యాపారాలకు కేంద్రంగా మార్చింది. కాంప్లెక్స్ ఆవరణలో 20కిపైగా దుకాణాలను నిర్మించి అద్దెకు ఇచ్చింది. ఖాళీగా వున్న మరో రెండు ఎకరాలను ఇటీవల మరో ప్రైవేటు యాజమాన్యానికి మల్టీప్లెక్స్ నిర్మాణానికి ఇచ్చింది. నిబంధనల ప్రకారం ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడానికి ఆర్టీసీ షాపులను అద్దెకిచ్చారనేది అగ్రిమెంట్‌లో వుంటుంది తప్ప, సదరు షాపుల్లో అమ్మే వస్తువులు వేరే వుంటున్నాయి. మద్యం, గంజాయి, సిగరెట్‌లు వంటి విక్రయాలు కూడా ఆర్టీసీ కాంప్లెక్స్‌లోనే కొనసాగుతున్నాయి. తమ కళ్లెదురుగానే నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా ఆర్టీసీ అధికారులు బోద్యం చూస్తున్నారు తప్ప నియంత్రించలేకపోతున్నారు.

నేరాల నియంత్రణలో పోలీసు శాఖ వైఫల్యం

గత ఏడాది కాలంగా నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నేరాలకు నిలయంగా కొనసాగుతున్నా, వాటి నియంత్రణలో పోలీసు శాఖ విఫలమవుతుంది. జిల్లా, సబ్‌డివిజన్ స్థాయి అధికారులు తరచుగా చెప్పే మాటలు, చేసే ప్రకటనలు పోలీస్ స్టేషన్‌ల స్థాయిలో అమలు కావడం లేదు. గతంలో ప్రత్యేకించి ఆర్టీసీ కాంప్లెక్స్‌లోనే వుండే విధంగా క్రైమ్ పార్టీ పేరుతో మఫ్టీలో కానిస్టేబుళ్లు ఉండేవారు. అయితే నేడు అటువంటి సిబ్బంది లేకపోవడం, హోంగార్డులపైనే భారం అంతా వేయడంతో నేరాలు ఊపందుకున్నాయి. కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎంతవరకు ఉపయోగపడుతున్నవనేది పోలీసులే చెప్పాలి. కాంప్లెక్స్ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుందంటూ పట్టణ పోలీసులకు పలువురు ఫిర్యాదు చేసినా, కంటి తుడుపు చర్యలే తప్ప, శాశ్వత నివారణ చర్యలు తీసుకోకపోవడంతో హత్య సంఘటనకు కూడా ఆర్టీసీ కాంప్లెక్స్ వేదికగా మారింది.

వివాహితపై హత్యాయత్నం

భర్త, అత్త, బావ, తోటి కోడలు, చినమామ అరెస్టు

కొయ్యూరు : ఆస్తి తగాదాల నేపథ్యంలో తనను, తన పిల్లలను హత మార్చేందుకు భర్తతో పాటు కుటుంబీకులు ప్రయత్నిస్తున్నారని కంఠారం గ్రామానికి చెందిన పసుపులేటి సత్యవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మంగళవారం ఐదుగురిని అరెస్టు చేశారు. ఎస్ఐ రుక్మాంగధరరావు తెలిపిన వివరాల మేరకు...మండలంలోని కొండగోకిరి గ్రామానికి చెందిన సత్యవేణికి కంఠారం గ్రామానికి చెందిన పసుపులేటి సత్యనారాయణతో ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి వినయ్‌కుమార్, శ్రవణ్‌కుమార్ అనే ఇద్దరు కుమారులు. శ్రవణ్ కుమార్ పుట్టాక సత్యనారాయణ భార్యను వదిలి మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. అనంతరం సత్యవతిని, పిల్లలను పట్టించుకోవడం మానేయడంతో గత నెల 21న సత్యవేణి కొయ్యూరు పోలీసులను ఆశ్రయించింది. ఆ తరు వాత నుంచి ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గత నెల 7వ తేదీన కంఠారంలో ఉపాధి పనులకు వెళ్లిన సత్యవతి పది గంటల సమయంలో వచ్చి చల్లి అన్నం తినడానికి గిన్నె మూత తీయగా అన్నం రంగు మారిపోయింది.దీంతో అనుమానం వచ్చి విషయాన్ని గ్రామ పెద్దలకు తెలపడమే కాకుండా స్థానిక డ్వాక్రా మహిళలతో కలిసి పోలీసులను ఆశ్రయించింది. ఉన్న కొద్దిపాటి ఆస్తిలో తమకు ఉన్న వాటాను కుటుంబీకులు కాజేసే దురాలోచనతో తనతోపాటు తన ఇద్దరు పిల్లలను హతమార్చేందుకు భర్త సత్యనారాయణ అత్త చినబుల్లి, బావ సాంబమూర్తి, తోటికోడలు, చినమామ మాణిక్యం ఈ ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆ ఐదుగురిని అరెస్టు చేశారు.

విద్యుదాఘాతంతో విద్యార్థికి తీవ్ర గాయాలు



పాడేరురూరల్:విద్యుత్ షాక్‌కు గురైన విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు కేజీహెచ్‌కు తరలించారు. ఏరియా ఆస్పత్రి వైద్యుడు వి. మోహనరావు తెలిపిన వివరాల మేరకు..ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయతీ మలకరిపుట్టు గ్రామానికి చెందిన వి.వెంకట్(15) పెదబయలు మండలం సీకరి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. వరుసగా నాలుగు రోజులు పాఠశాలకు సెలవు రావడంతో స్వగ్రామానికి వచ్చాడు. ఇంటిలో విద్యుత్ సమస్య రావడంతో మంగళవారం ఉదయం ఇంటి పక్కనున్న విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులుచేస్తుండగా షాక్‌కుగురై స్తంభంపై నుంచి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ఏరియా ఆస్పత్రికి తీసుకురాగా ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు కేజీహెచ్‌కి తరలించారు.

ఆటో బోల్తా పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



చింతపల్లి : లంబసింగి ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా పడడంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం చిత్రాళ్లగొప్పు గ్రామం నుంచి నర్సీపట్నం పనసకాయల లోడ్‌తో వెళ్తున్న ఆటో లంబసింగి బోడకొండమ్మ గుడి దిగువ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించే క్రమంలో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో అందులో ముగ్గురిలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రైవేటు వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

తాండవలో గుర్తు తెలియని మృతదేహం

పాయకరావుపేట : స్థానిక మంగవరం కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు మంగళవారం గుర్తించారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మృతుడి వయస్సు సుమారు 50 ఏళ్ల ఉంటాయి. తాండవ నది ఎగువ ప్రాంతంలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తూ జారిపడి మృతి చెంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు. ఎస్ఐ బాబూరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబులెన్స్ బోల్తా తప్పిన ప్రమాదం



చోడవరం : పట్టణానికి సమీపంలోని గౌరీపట్నం వద్ద ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చెందిన అంబులెన్స్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో జరిగింది. విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆస్పత్రికి చెందిన అంబులెన్స్‌లో రావికమతానికి చెందిన రోగిని చికిత్స అనంతరం మంగళవారం తీసుకుని వచ్చి రావికమతంలో దించారు. తిరిగి అక్కడి నుంచి వస్తుండగా గౌరీపట్నం సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలూ తగలలేదు.

కారుపై కూలిన భారీ వృక్షం

- ప్రాణాలతో బయటపడిన భార్యా భర్తలు
- ఫిర్యాదు చేసినా పట్టని ఆర్అండ్ బీ అధికారులు



ఎలమంచిలి: పట్టణంలోని పీవీ కాంప్లెక్సు రోడ్డు మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో పార్కింగ్ చేసిన కారుపై భారీ చెట్టు కూలిపోయింది. ఈ సంఘటనలో భార్యా భర్తలు త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డారు. స్థానికుల వివరాల మేరకు.. పీఎన్ఆర్‌పేటకు చెందిన సోమయాజులు శర్మ, ఆయన భార్య రోజా ఎలమంచిలిలో ప్రైవేటు వైద్యులు. వారు రోజూ పీవీ కాంప్లెక్సు నుంచి పీఎన్ ఆర్‌పేటకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ మేరకు రాత్రి 9 గంటల సమయంలో రోడ్డు పక్కన నిలిపి ఉన్న కారును తీస్తుండగా అక్కడే ఉన్న చెట్టు కూలిపోయింది. చెట్టు కూలే శబ్దం విన్న సోమయాజులు, రోజా వెంటనే బయటకు వచ్చేయడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా చెట్టును తొలగించాలని స్థానికులు ఎప్పటి నుంచో అధికారులను కోరుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు.

యథేచ్ఛగా మద్యం,మాంసం విక్రయాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాంసం,మద్యం,చేపల అమ్మకాలు చేయరాదని నిబంధనలు వుండగా ఇందుకు విరుద్ధంగా మంగళవారం జిల్లాలోని పలు మండలాల్లో యథావిధిగా జరిగాయి. జిల్లాలోని అనకాపల్లి, కశింకోట, మాడుగుల, రావికమతం మండలాల్లోని పలు గ్రామాల్లో, ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులోనూ మాంసం,మద్మం, చేపల విక్రయాలు జరగడంపై పలువురు నాయకులు అధికారులను తీవ్రంగా విమర్శిస్తున్నారు.

అనకాపల్లి, కశింకోటలలో..



పూడిమడక రోడ్డులో చేపలు విక్రయిస్తున్న దృశ్యం

అనకాపల్లి/కశింకోటరూరల్: పట్టణంలో మంగళవారం నిబంధనలకు విరుద్ధంగా మాంసం, చేపల విక్రయాలు జరిగాయి. అయినప్పటికీ జోనల్ అధికారులు చోద్యం చూశారు. స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే, గాంధీజయంతి రోజున మద్యం, మాంసం, చేపల విక్రయాలు జరపరాదన్న నిబంధన వున్నప్పటికీ ఇక్కడ విక్రయాలు జరిపారు. అలాగే మద్యం విక్రయం కూడా జరిగింది. ఆ మేరకు ఎక్సైజ్ పోలీసులు మునగపాకలో రెండు కేసులు, రైల్వేస్టేషన్ వద్ద ఒక కేసు నమోదు చేశారు. అనకాపల్లిలో జోనల్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని కశింకోట, తాళ్లపాలెం గ్రామాల్లో మాంసం అమ్మకాలు జరిగాయి.

మాడుగుల మండలంలో...



వీరనారాయణంలో మాంసం విక్రయిస్తున్న దృశ్యం

మాడుగుల: స్వాతంత్ర్య దినోత్సవం రోజు మద్య, మంసాలు విక్రయించరాదన్న నిబంధనలు గాలిలో కలిసిపోయాయి. మండలంలోని వీరనారాయణంలో మంగళవారం మాంస విక్రయాలు యథేచ్ఛగా జరిగాయి. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. మాడుగుల మండల కేంద్రం, ఘాటీరోడ్డు జంక్షన్‌లలో మాంసం విక్రయాలు జోరుగా సాగాయి. అలాగే కొన్ని గ్రామాల్లో మద్యం అమ్మకాలు కూడా జరిగినట్టు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మాంసం విక్రయాలు అధికంగా అమ్మకాలు జరిగాయి.

రావికమతంలో...



రావికమతంలో చేపలు విక్రయాలు చేస్తున్న దృశ్యం

రావికమతం: స్వాతంత్ర దినోత్సవం రోజున మాంసం విక్రయాలు యథావిధిగా జరిగాయి. మండల కేంద్రంలో మంగళవారం వందలాది కోళ్లు, మేకలు, గొర్రెల మాంసం విక్రయాన్ని జరిపారు. చేపల విక్రయాలు కూడా భారీగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీవహింసను చేయరాదని మాంసం విక్రయాలను ప్రభుత్వం నిషేధించింది. దీనిని అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత స్థానిక సంస్థలకు అప్పగించారు. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో అడ్డు, అదుపు లేకుండా యథేచ్ఛగా చేపలు, మాంసాన్ని విక్రయించారు.

అడ్డురోడ్డులో..



అడ్డురోడ్డు జంక్షన్‌లో ఆంధ్రాబ్యాంకు సమీపాన మాంసం విక్రయాలు

ఎస్.రాయవరం: స్వాతంత్ర్య దినోత్సవం రోజైన మంగళవారం మండలంలోని అడ్డురోడ్డు జంక్షన్‌లో యథావిధిగా మాంసం విక్రయాలు జరిగాయి. దీనిని సంబంధిత అధికారులెవరూ నిరోధించకపోవడంపై వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనపడుతోంది.అడ్డురోడ్డు పాత హైవే జంక్షన్ వద్ద చికెన్ సెంటర్లలో చికెన్ అమ్మకాలు జరిగాయి. ఆంధ్రాబ్యాంకు సమీపాన మాంసం అమ్మకాలు సాగాయి. అయినా అధికారులెవ్వరూ అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. అడ్డురోడ్డు చేపల మార్కెట్ ప్రాంతంలో చికెన్,మటన్ సెంటర్లను మూసివేసినప్పటికీ పాత హైవే జంక్షన్ వద్ద మాత్రం చికెన్, మటన్ సెంటర్లను మాత్రం మూసివేయకపోవడంతో పలువురు అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఆక్షేపించారు.



సీలేరు ఐటీఐ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించకపోవడంపై ఆగ్రహం

కారకులపై చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దల బైఠాయింపు ,,ఉన్నతాధికారులకు ఫిర్యాదు

సీలేరు: సీలేరు ఆర్ఐటీఐ వద్ద స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించకపోవడంపై స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, పలు పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పతాకావిష్కరణ చేయకపోవడంపై వీరంతా ఐటీఐ ఆవరణలో బైఠాయించి సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటీఐలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహిస్తున్నారని గ్రామ పెద్దలైన సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, ఇతర పార్టీల నాయకులను ఐటీఐకి ఆహ్వానించారు. తీరా వేడుకల్లో పాల్గొనడానికి వెళ్లిన నాయకులకు అక్కడ ఎవరూ లేకుండా తాళాలు వేసి వుండటాన్ని వారు వ్యతిరేకించారు. స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించకుండా వెళ్లిపోయిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఐటీడీఏ పీవో రవిసుభాష్,ఐటీఐ ఆర్‌జేడీలకు స్థానిక నాయకులు ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై స్థానిక ఎస్ఐ విభూషణరావుకు ఫిర్యాదు చేశామని ఐటీఐ వద్ద బైఠాయించిన నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కె.పరదేశీ, ఎంపీటీసీ సభ్యులు లూసీ, ఎంపీటీసీ మాజీ సభ్యులు సాంబమూర్తి, టీడీపీ జీకేవీధి మండల కార్యదర్శి నక్కా తిరుమలరావు, వైసీపీ సీలేరు పట్టణ గౌరవ అధ్యక్షుడు ఆకురాతి కృష్ణమూర్తి, డీసీసీ కార్యవర్గ సభ్యుడు కారే శ్రీనివాసు, శివరామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి, వీఆర్‌వోల గైర్హాజర్‌పై వార్డు సభ్యుల ఆగ్రహం

సీలేరు పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను దగ్గరుండి నిర్వహించాల్సిన కార్యదర్శి, వీఆర్‌వోలు డుమ్మా కొట్టడంపై పంచాయతీ వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సీలేరు మేజర్ పంచాయతీకైనా పూర్తిస్థాయి కార్యదర్శి, వీఆర్‌వోను నియమించాలని వార్డు సభ్యులు కోరారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



సీఎం చేతుల మీదుగా పురస్కారం అందుకున్న డ్వామా పీడీ కళ్యాణచక్రవర్తి

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పీడీ కళ్యాణచక్రవర్తి మంగళవారం తిరుపతిలో సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఉపాధి హామీ పనులు చేపట్టడంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో జిల్లాను నిలబెట్టినందుకు గుర్తింపుగా ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు, రూ.20 వేలు ప్రోత్సాహక నగదు బహుమతిని సీఎం అందజేశారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

సమాచార శాఖ సిబ్బంది సేవకు గుర్తింపుగా ఉపముఖ్యమంత్రి చినరాజప్ప మంగళవారం సేవా పురస్కారాలు అందజేశారు. ఫొటోగ్రాఫర్ వెంకటరావు, డ్రైవర్ జీవీఎస్ చంద్రశేఖర్, ఆఫీస్ సబార్డినేట్ రాజేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సమాచార శాఖ ఉప సంచాలకుడు వి.మణిరామ్, సహాయ సంచాలకులు ఎ.బాబ్జిలు పురస్కారాలందుకున్న ఉద్యోగులను అభినందించారు.

పురుషోత్తపట్నం ఎత్తిపోతలతో తీరనున్న నీటి సమస్య

మంత్రి అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనులు పూర్తయితే విశాఖ జిల్లా వాసుల నీటి కష్టాలు తీరిపోతాయని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి సీహెచ్ అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. ఈమేరకు మంగళవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. పురషోత్తపట్నం మొదటిదశను సీఎం చంద్రబాబునాడు మంగళవారం ప్రారంభించినందుకు ఆయనకు మంత్రి అయ్యన్న అభినందనలు తెలిపారు.

జడ్సీ తీరుపై ఎంపీ ముత్తంశెట్టి ఆగ్రహం

అనకాపల్లిటౌన్: జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ షేక్ సుభానిపై ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలు జరిగే సమయంలో ప్రొటోకాల్ పాటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమానికి వచ్చి ఆహ్వానించాలనే విషయం కూడా తెలియదా అని ప్రశ్నించారు. తాను కార్యాలయానికి వచ్చి మహేష్‌తో విషయం చెప్పానని సుభాని చెబుతున్న సమయంలో మహేష్ జోక్యం చేసుకొని ఏ కార్యక్రమానికి పిలవడం లేదని చెప్పడంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కల్పించుకొని ఎంపీ మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మీరెందుకు మాట్లాడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇకనుంచైనా పనితీరు మార్చుకోవాలని ఎంపీ శ్రీనివాసరావు జోనల్ కమిషనర్‌కు స్పష్టం చేశారు.

65 మద్యం సీసాలు స్వాధీనం

అనకాపల్లిటౌన్: మద్యం అమ్మకాలు సాగిస్తున్న ముగ్గురిని మంగళవారం అదుపులోకి తీసుకొని 65 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ వి.రవికుమార్ తెలిపారు. పట్టణంలోని భీమునిగుమ్మం జంక్షన్‌లో మద్యం అమ్మకాలు సాగిస్తున్న పి.రమేష్‌ను అదుపులోకి తీసుకొని తొమ్మిది క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మునగపాక గ్రామంలో ఎస్.దుర్గునాయుడు నుంచి 48 బాటిళ్లు, కె. మహాలక్ష్మినాయుడు నుంచి ఎనిమిది మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

16 మద్యం సీసాలు స్వాధీనం

అనకాపల్లిటౌన్: నిబంధనలకు విరుద్ధంగా మంగళవారం మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని కేసు దర్యాప్తు చేస్తున్న పట్టణ ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. గాంధీ మార్కెట్ వద్ద గోవాడకు చెందిన ఎం.శేఖర్ అనే వ్యక్తి మద్యం అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. గాంధీమార్కెట్ వైపు గాలింపు నిర్వహిస్తుండగా శేఖర్ మద్యం అమ్మకాలు సాగిస్తుండడంతో అరెస్ట్ చేసి 16 సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇపుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇపుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇపుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు


ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బీఇ/ బీటెక్/ బీఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబీఏ/ పీజీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రతిభకు పట్టాభిషేకం



అవార్డు అందుకుంటున్న జిల్లా ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ ఏవీఎస్ఆర్ మూర్తి

జిల్లా అధికారులకు పురస్కారాలు

ఉప ముఖ్యమంత్రి, కలెక్టర్ చేతుల మీదగా అందజేత

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ప్రతిభా పురస్కారాలను అందించారు. పోలీసు బ్యారెక్స్‌లో జరిగిన వేడుకల్లో పలువురు అధికారులు పురస్కారాలను అందుకున్నారు.

జిల్లా అధికారులు: సి.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ ఆఫీసర్, జి.నాగమణి, జిల్లా విద్యాశాఖాధికారి, టీవీ సూర్య ప్రకాష్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, జి.అర్జున, సూపరింటెండెంట్, కేజీహెచ్, డాక్టర్ శారదారాణి, సూపరింటెండెంట్, ప్రభుత్వ మానసిక ఆసుపత్రి, ఆర్ జూనేగాలియాప్, జిల్లా స్పోర్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్,ఎస్. వెంకటేశ్వరరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, తాల్లూరి రవికుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్.

డిప్యూటీ కలెక్టర్లు: ఎంవీ గోవిందరాజులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, స్టీల్‌ప్లాంట్,ఎంవీ సూర్యకళ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, అనకాపల్లి, డి.వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(టీడబ్ల్యు) అండ్ ఆర్డీవో, పాడేరు, ఎ.సిరి, సీఈవో, సెట్విస్, డి.పర్మిలా గాంధీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూ సంరక్షణ, ఎం.రాజేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కేఆర్ఆర్‌సీ, జి. జవహర్‌లాల్ నెహ్రూ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సివిల్ డిఫెన్స్, ఎ.సుబ్బరాజు, స్పెషల్ డిప్యూటీకలెక్టర్ (ఎల్ఏ), ఎన్‌హెచ్5, సీహెచ్ సత్తిబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎల్ఏ), ఏపీఐఐసీ, బీవీ రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎల్ఏ), ఎన్ఏఓబీ, యలమంచిలి, కె. పద్మలత, డిప్యూటీ ఎస్టేట్ మేనేజర్(క్లాస్-1), విశాఖ పోర్టు.

రెవెన్యూ విభాగం: బి.ఎస్.ప్రకాశరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కలెక్టర్ ఆఫీస్,2 పి. నరసింహమూర్తి, సూపరింటెండెంట్, ఈ సెక్షన్, కలెక్టర్ ఆఫీస్, బీఎస్ఎన్ మూర్తి, సూపరింటెండెంట్, హెచ్ సెక్షన్, కలెక్టర్ ఆఫీస్, కేవీ రామలక్ష్మి, సూపరింటెండెంట్, సీ సెక్షన్, కలెక్టర్ ఆఫీస్, బీవీ రమణి, సూపరింటెండెంట్, జి.సెక్షన్, కలెక్టర్ ఆఫీస్, పి. రామారావు, తహసీల్దార్, సబ్బవరం, కేవీ ఈశ్వరరావు, తహసీల్దార్, ఆనందపురం, బి రవికుమార్, తహసీల్దార్, అచ్యుతాపురం, కేవీఎస్ రవి, తహసీల్దార్, చోడవరం,పి శేషశైలజ, తహసీల్దార్, మాడుగుల, పి.అంబేద్కర్, తహసీల్దార్, గొలుగొండ, పి.ఉమామహేశ్వరరావు, తహసీల్దార్, చింతపల్లి, డి.సీతారామరాజు, డిప్యూటీ తహసీల్దార్(డి సెక్షన్), కలెక్టర్ ఆఫీసు, పి.లచ్చపాత్రుడు, అసిస్టెంట్ తహసీల్దార్ (ప్రొటోకాల్),ఎ.వేణుగోపాల్,హెడ్‌క్వార్టర్స్, తహసీల్దార్, పాయకరావుపేట, యలమంచిలి గణేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బి.రవిశంకర్, స్పెషల్ ఆర్ఐవో, తహసీల్దార్, విశాఖ రూరల్, సీహెచ్ రవికృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, తహసీల్దార్, పెందుర్తి, డి రమ, సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, కేఈ రాజవినీత్, జాయింట్ కలెక్టర్ సీసీ, ఐ.రమణ, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, ఆర్.రఘురామ్, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, టి.దివ్య, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, బి విజయ కుమారి, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, బి.శ్రీవాణి, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, ఎస్.భార్గవ్ వెంకటేష్, టైపిస్ట్, కలెక్టర్ ఆఫీస్, ఎ.ఆశాజ్యోతి, జూనియర్ అసిస్టెంట్, ఆర్డీవో ఆఫీస్, నర్సీపట్నం, డి.లక్ష్మీకాంత్, వీఆర్‌వో(ప్రొటోకాల్),ఎంబీ సుబ్బారావు, వీఆర్‌వో, డీవీ లక్ష్మి, వీఆర్‌వో, కె.మాధవ్ స్వామి, డ్రైవర్, బి.రాజు, ఆఫీస్ సబార్డినేట్, కలెక్టర్ ఆఫీస్, ఎస్.కిరణ్, ఆఫీస్ సబార్డినేట్, ఏసీ క్యాంప్ ఆఫీస్, ఎస్.ఖాదీర్‌బాబా, వీఆర్‌వో, ఎస్. రవి, వీఆర్‌వో, కె.శ్రీనివాసరావు, వీఆర్‌వో, ఎ.రమేష్, వీఆర్‌వో.

ఎంపీడీవోలు : కె.హరిప్రసాద్, భీమిలి, ఇ.సందీప్, యలమంచిలి, ఆర్.పూర్ణిమదేవి, కె. కోటపాడు, ఎం.సువర్ణ రాజు, గొలుగొండ, పి.ఉమామహేశ్వరరావు, అనకాపల్లి, ఎన్ రమేష్ రమణ, అనంతగిరి.

జీవీఎంసీ: పి.ఆనందరావు, సూపరింటెండెంట్ ఇంజనీర్, వి.సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.రాజారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్.వెంకటి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఓ.సూర్యనారాయణ, సోషల్ ఆర్గనైజర్, జి.శ్రీనివాస్, సూపరింటెండెంట్, డీఎస్ఎస్ కుమార్, సూపరింటెండెంట్, కె.చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్, డి.శ్రీనివాస్, హెడ్ మాస్టర్, జీవీఎంసీ హై స్కూల్, అనకాపల్లి, ఏవీ బ్రహ్మానందం, హెడ్ మాస్టర్, గవరపాలెం, కేవీ సుబ్బారావు, హెడ్ మాస్టర్, మల్కాపురం

విశాఖ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వుడా): వి.భవానీ శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎం.బలరామరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.దేవికుమారి, ప్లానింగ్ ఆఫీసర్, ఎంవీఎస్ రెడ్డి, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్, బి.దేవి ప్రసాద్ పాత్రో, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వీవీఎన్‌డీ ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎల్.నాని బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.సూర్యనారాయణ రాజు, ప్లానింగ్ వింగ్.

వ్యవసాయశాఖ : బి.రాజుబాబు, డిప్యూటీ డైరెక్టర్, బి.విజయ ప్రసాద్, అసిస్టెంట్ డైరక్టర్, కె.ఉమా ప్రసాద్, అగ్రికల్చర్ ఆఫీసర్, సీహెచ్ చిట్టిబాబు, ఏఈవో, గ్రేడ్-11, ఎన్.మాధురి, ఎంపీఈవో, కె.తవిటన్నబాబు, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్, జి.పాండురంగారెడ్డి, సీనియర్ అసిస్టెంట్, వి.ఆదిత్య, ఆఫీస్ సబార్డినేట్.

పశుసంవర్థక శాఖ: డాక్టర్ కె.కోటిలింగ శర్మ, అసిస్టెంట్ డైరెక్టర్, వెటర్నరీ ఆసుపత్రి, మాడుగుల, డాక్టర్ బాగడి రాము, వెటర్నరీ సర్జన్, వెటర్నరీ డిస్పెన్షరీ, గవరపాలెం, డాక్టర్ ఎస్ఎల్ జ్ఞానేశ్వరరావు, వెటర్నరీ సర్జర్, వెటర్నరీ డిస్పెన్సరీ.

ఆంధ్రా మెడికల్ కళాశాల : డాక్టర్ టి.పద్మావతి, ప్రొఫెసర్, డాక్టర్ సి.శివ కల్యాణి, అసోసియేట్ ప్రొఫెసర్, విజినిగిరి రాజు, జూనియర్ అసిస్టెంట్

ఏపీఈపీడీసీఎల్ : బి.వేదమూర్తి, డీఈ, ఎస్‌వీఎస్ రామమూర్తి, ఏఈ (ఆపరేషన్స్), చిట్టివలస, కె.శేషగిరి కుమార్, ఏఈడీఈ, సీఅండ్‌వో, చింతపల్లి, కె.స్వర్ణలత, సబ్ ఇంజనీర్, జోన్-1, ఎం.శ్రీనివాసరావు, ఏఎల్ఎం, డీ-3 సెక్షన్, జోన్-1, ఎస్కే జిలానీ భాష, ఫిల్టర్ ఆపరేటర్, ట్రాన్స్‌ఫార్మర్ డివిజన్.

ఏపీఎంఐపీ : పి.లక్ష్మణ ప్రసాద్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్.శ్రీదేవి, మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్.

ఏపీ సర్వశిక్షాభియాన్ : పి.సత్యనారాయణమూర్తి, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, పీవీ రమణ, అసిస్టెంట్ ఐఈ కో-ఆర్డినేటర్.

ఏపీఎస్ఆర్టీసీ : జి.సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, రీజనల్ మేనేజర్ ఆఫీస్, రేపాక వెంకట రామకృష్ణ, సూపరింటెండెంట్(మెకానికల్).

పోలీసు శాఖ : జి.శ్రీకాంత్ (అడిషినల్ ఎస్పీ), ఐశ్వర్య రక్కూళ్లి (ఏఎస్పీ నర్సీపట్నం), అనిల్ కుమార్ (డీఎస్పీ చింతపల్లి), మహేంద్ర మహీ (డిఎస్పీ, పాడేరు), అప్పలరాజు (సీఐ), వెంకునాయుడు (సీఐ), నారాయణరావు (సీఐ), కె.కె.వి.విజయనాథ్(సీఐ), కోటేశ్వరరావు (సీఐ), మధుసూదన్‌రావు (ఏఎస్ఐ), అరుణ్‌కిరణ్(ఎస్ఐ), అమ్మన్‌రావు(ఎస్ఐ), రామకృష్ణ (ఎస్ఐ), ధనుంజయరావు (ఎస్ఐ), రామకృష్ణ (ఎస్ఐ), ఎం.వి.రమణ (ఎస్ఐ), జి.సత్యనారాయణ (ఏఎస్ఐ), జి.సత్యనారాయణ (ఏఎస్ఐ), వి.ఎస్.వి. డి.ఆర్ .సిహెచ్.నాయుడు (ఆర్ఎస్ఐ), మన్మథరావు (ఆర్ ఎస్ఐ), అప్పలరాజు (ఏఎస్ఐ), రామకృష్ణ (ఏఎస్ఐ), భాస్కరరావు (ఏఎస్ఐ), జి.అప్పన్న (హెచ్‌సీ), శేష గిరిరావు (ఎఆర్‌హెచ్‌సీ), పెందుర్తి (హెచ్‌సీ), పి.ఎ.ఎన్.డి.ఫణిదత్తు (హెచ్‌సీ), కె.విఘ్నేశ్వరరావు (హెచ్‌సీ), జె.అప్పలకృష్ణ (హెచ్‌సీ), కె.ఎస్.రెడ్డి (హెచ్‌సీ), కె.శ్రీను (హెచ్‌సీ), ఎల్.ప్రభాకరరావు (ఎఆర్‌హెచ్‌సీ), జి.కృష్ణారావు (ఎఆర్‌హెచ్‌సీ), ఎ.జె.వర్మ (పీసీ), ఎం.శ్రీనివాసరావు(పీసీ), కె.ఎం.ఎం .కిరణ్‌బాబు (పీసీ), డి.రమేష్‌బాబు (పీసీ), ఎ.వరహాలు (పీసీ), ఆర్.రాజేష్ (పీసీ), పి.ప్రసాదరావు (పీసీ), ఎం.డి.బాలగణేష్ (పీసీ), ఐ.గణేష్ (పీసీ), ఎన్.రాజు (పీసీ), దుర్గాప్రసాద్ (పీసీ), పి.ధనురాజ్ (పీసీ), ఎల్.ఆర్.ఎస్.కృష్ణ (పీసీ), ఆర్.మహేష్‌కుమార్ (పీసీ), బి.సన్యాసిరావు (ఏఆర్‌పీసీ), సీహెచ్.రమణ (ఎఆర్‌పీసీ), పి.సన్యాసిరాజు (ఎఆర్‌పీసీ), ఎం.సముద్రం (పీసీ), ఎం.మహేశ్వరరావు (పీసీ), పి.నాగేశ్వరరావు (పీసీ), వై.వి.పి.ప్రసాద్ (పీసీ), రామకోటి (పీసీ), కె.బెన్నినాయుడు(పీసీ), సీహెచ్.అప్పలనాయుడు పీసీ, ఎస్.ఎస్.వాసు (పబ్లిక్ ప్రాసిక్యూటర్), ఎం.వేణుగోపాలరావు (పబ్లిక్ ప్రాసిక్యూటర్), నేమాని సన్యాసిరావు (అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్), కుమార్‌దత్తు (అడిషినల్ సూపరింటెండెంట్), సీహెచ్.లీలాధర్ (స్టోర్ సూపరిండెంటెంట్), శేషయ్య సీనియర్ అసిస్టెంట్), జి.ఇందిరా కుమారి (సీనియర్ అసిస్టెంట్), టి.భవానీ (జూనియర్ అసిస్టెంట్), ఎస్.ప్రతాప్‌కుమార్ (జూనియర్ అసిస్టెంట్), కె.భవానీ (జూనియర్ అసిస్టెంట్), కె.కుమార్ (జూనియర్ అస్టెంట్), ఎస్.కనకరాజు (అవుట్‌సోర్సింగ్).

బీవీఎస్ నాగేశ్వరరావు (ఏసీపీ), వై.గోవిందరావు(ఏసీపీ), టి.వి.ఆర్.కె.కుమార్ (రిజర్వ్ ఇన్‌స్పెక్టర్), ఎస్.శ్రీరామ్మూర్తినాయుడు (అడిషినల్ పిపి మహిళా సెక్షన్), కె.పృధ్వీరాజ్ (ఏపీపీ గ్రేడ్-1), కె.సూర్యనారాయణ (ఇన్‌స్పెక్టర్(క్రైమ్), కె.రామరావు (ఇన్‌స్పెక్టర్ క్రైమ్), సీహెచ్.రాజులునాయుడు (ఇన్‌సెక్టర్ క్రైమ్), కె.పి.నాయుడు (ఇన్‌స్పెక్టర్ క్రైమ్), టి.లక్ష్మి (ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్), వై.కె.కిషోర్‌కుమార్ (ఇన్‌స్పెక్టర్), నజీర్ అబ్దుల్ (వన్‌టౌన్), కె.శివప్రసాద్ (గాజువాక పీసీ), సీహెచ్.ధర్మానంద్ (భీమిలి ట్రాఫిక్), బి.సురేష్ (పీఎంపాలెం), వి.పద్మ (వుమెన్ పీసీ), బి.గోపీ (సీసీఎస్), యు.బాలాజీ (పీసీ), బి.నర్సింహామూర్తి (ఎస్సీ,ఎస్టీ సెల్), సీహెచ్.రామచంద్రరెడ్డి (సీటీఎఫ్), ఎ.చిన్నబాబు (సీటీఎఫ్), వి.వి.ఎస్.ప్రసాద్ (సిటీ అర్మడ్ రిజర్వ్), జి.ప్రకాష్ (సిటీ అర్మడ్ రిజర్వ్), డి.శ్రీనివాసరావు (సిటీ అర్మడ్ రిజర్వ్), కె.వి.ఎల్.ఎన్.ప్రసాద్ (సిటీ ఆర్మడ్ రిజర్వ్), కాళ్ల రాజేష్ (సిటీ ఆర్మడ్ రిజర్వ్), ఎం.అజుదిద్దీన్ (పీసీఆర్), ఎస్.హరి కిషోర్ (సెల్), టి.రమేష్ (దువ్వాడపీఎస్), ఎన్.వి.లక్ష్మి (స్టీల్‌ప్లాంట్ పీసీ), ఎం.విజయకుమార్ (పెందుర్తి ట్రాఫిక్), సీహెచ్.సంతోష్‌కుమాంర్ (సిటీ స్పెషల్ బ్రాంచి), ఎల్.లక్ష్మణ్ (కంచరపాలెం ట్రాఫిక్).

రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ : పి.జగదీష్ (సూపరింటెండెంట్) , బి.భారతి (జూనియర్ అసిస్టెంట్).

రహదారులు, భవనాలు: టి.మురళీకృష్ణ (ఏఈఈ), ఎం.సత్యవేణి (ఏఈఈ).

గ్రామీణ నీటి సరఫరాలు: బి.రాజేష్ (ఏఈఈ), డి.రాజేష్ (ఏఈఈ), కె.విశ్వతేజ్ (ఏఈఈ), కె.శ్రీనివాస్(ఏఈఈ), పి.ఈశ్వరీబాయ్(డీఈఈ).

సోషల్ వెల్ఫేర్: కె.రామారావు (డీఎస్‌డబ్ల్యువో), పి.వి.ఎస్.ఎస్.జయలక్ష్మి (ఎఎస్‌డబ్ల్యువో),

సర్వే అండ్ లాండ్స్ : ఎ.చిన్నబాబు (సర్వేయర్), కె.నాగేశ్వరరావు (ఏడీ సర్వేయర్), ఆర్.ఎస్.ప్రసాద్.

రవాణా : అమీర్ హుస్సేన్ (ఆర్టీవో అనకాపల్లి), జె.వి.ఎస్.ఎస్.ఎస్.ప్రసాద్ (ఎంఐ.వి, వి.కల్పన (సీనియర్ అసిస్టెంట్).

ఖజానా : గోపాల్‌శ్రావ్య (జూనియర్ అసిస్టెంట్), జె.స్నేహలత(ఏటీవో), ఎ.రామకృష్ణ (సీనియర్ అసిస్టెంట్), వి.రమణ (నైట్ వాచ్‌మన్),

జలవనరులు : కె.రమణ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), సతీష్‌కుమార్ జేఈఈ

సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ : దుప్పల రమణ (వార్డెన్), ఐ.శ్రీనివాసరావు (ప్రూఫ్ రీడర్), పి.గుర్రయ్య (సాంకేతిక సహాయకుడు).

జిల్లా పరిషత్ : ఏవీఎస్ఆర్.మూర్తి (సూపరిండెంటెంట్), వి.ఎన్.వి.శ్రీనివాస్ (సీనియర్ అసిస్టెంట్), సీహెచ్.వి.రమణ (జూనియర్ అసిస్టెంట్).

సేవా సంస్థలు : సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ - కె.రత్నకుమారి (అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ ఫర్ భారత్ సౌత్ గైడ్స్), రొక్కం కుమార్ (శంకర్), స్నేక్ స్నేచర్.

ఇతర అధికారులు

డాబాగార్డెన్స్ : పి.కవతి(సెక్రటరీ ఏపీ వ్యాట్ ట్రిబ్యునల్), బీసీ వెల్ఫేర్ నుంచి ఎం.నర్సింహులు (అసిస్టెంట్ బీసీసీ వెల్ఫేర్ అధికారి), పీకేవీఎస్ నర్సింహారావు (హాస్టల్ వెల్ఫేర్ అధికారి), ఎస్.రామచంద్రుడు (హాస్టల్ వెల్ఫేర్ అధికారి), సివిల్ సప్లయ్ శాఖ నుంచి కె.మధుసూదన్‌రావు (అసిస్టెంట్ సివిల్ సప్లయ్ ఆఫీసర్), ఎస్.ఎస్.వి.శ్రీనివాసులునాయుడు (డిప్యూటీ తహసీల్దార్), బి.వి.ఎస్.నియాగ్ (సీనియర్ అసిస్టెంట్), ఎన్.సోమేశ్వరరావు (జోనల్ ఇన్‌చార్జి), కె.భాస్కరరావు (జీఈఎన్ఎల్ ఇన్‌చార్జి), ఎస్.అనిత (అకౌంటెంట్),

కమర్షియల్ ట్యాక్స్: పి.శ్రీనివాసరావు (సీటీవో), కె.గోవర్ధన్ రావు(సీటీవో), కె.దుర్గాసురేష్ (సీటీవో), ఎ.కల్యాణి (మేనేజర్), బి.వి.వాణిప్రసాద్ (డీసీటీవో), ఎల్.పద్మావతి(డీసీటీవో), పి.శ్వేత (ఏసీటీవో), పి.ప్రతిభదేవి (ఏసీటీవో), బి.శివప్రకాష్ (సీనియర్ అసిస్టెంట్), కె.ప్రశాంత్‌భూషణ్ (సీనియర్ అసిస్టెంట్), పి.మిన్న రాజు (సీనియర్ అసిస్టెంట్), సీహెచ్.కనకరాజేష్ (జూనియర్ అసిస్టెంట్), డి.శాంతిస్వరూప్ (జూనియర్ అసిస్టెంట్), పి.ఈశ్వరరావు (ఆఫీస్ సబార్డినేటర్).

కన్స్యూమర్ శాఖ నుంచి పి.కె.లింగేశ్వరరావు (సెక్రటరీ), కె.వెంకటరమణ (అధ్యక్షుడు), ఐ.పి.ధర్మా(అధ్యక్షుడు), కో-ఆపరేటివ్ శాఖ నుంచి కె.మంజువాణి (డివిజనల్ కార్పొరేటివ్ అధికారి), జిల్లా వుమెన్ అండ్ చైల్డ్ ఏజెన్సీ (కె.శారదా (చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్), అల్లూ సత్యనారాయణ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి), జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ శాఖ నుంచి ఎం.అశోక్‌కుమార్ (డిప్యూటీ జనరల్ మేనేజర్), వై.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్, జిల్లా వాటర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ డ్వామా డి.వి.మల్లికార్జునరావు (అడిషినల్ ప్రాజెక్టు డైరెక్టర్), ఎం.శ్రీనివాస్ (అడిషినల్ ప్రోగ్రామ్ ఆఫీసర్), వి.శంకరరావు (ఇంజనీరింగ్ కన్సల్టెంట్), బి.కిషోర్ (టెక్నికల్ అసిస్టెంట్), కె.విశ్వనాథం (టెక్నికల్ అసిస్టెంట్), కె.హేమలత (కంప్యూటర్ ఆపరేటర్), కె.వెంకట పార్థసారథి కంప్యూటర్ ఆపరేటర్), కె.అజయ్‌కాంత్ (కంప్యూటర్ ఆపరేటర్), కె.వి.శాస్త్రి సూపరింటెండెంట్ (డ్వామా), టి.శ్రీనివాసరావు (ఫీల్డ్ అసిస్టెంట్), జ్ఞానేశ్వరి, (ఫీల్డ్ అసిస్టెంట్), ఆర్.సన్యాసిరావు (ఫీల్డ్ అసిస్టెంట్), పీకేవీ ప్రసాద్ ఏపీవో డ్వామా), జి.నానిబాబు అడిషినల్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎ.రాము నాయుడు (ఇంజనీరింగ్ కన్సల్టెంట్), ఎల్.సి.చంటిబాబు (టెక్నికల్ అసిస్టెంట్) , కె.చిరంజీవి ఫీల్డ్ అసిస్టెంట్, జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (డీఆర్‌డీఏ) శాఖ బి.రమేష్ (అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్), పి.వెంకటలక్ష్మి (అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్), బి.డి.తిలక్ (అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్), సీహెచ్‌జీజీఎన్‌వీవీ వరప్రసాద్ (ఏరియా కో-ఆర్డినేటర్), పి.రమణ సీనియర్ క్లస్టర్ కో -ఆర్డినేటర్), వై.లక్ష్మి (మండల సమైక్య క్లస్టర్ కో-ఆర్డినేటర్), యు.జగన్‌మోహన్‌రావు (అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్), బి.వి.అప్పల రాజు (సీసీ టూ పీడీ), జి.బాబూజీ (డ్రైవర్), యు.నారాయణ (ఆఫీసర్ అసిస్టెంట్), దేవాదాయ శాఖ కె.శ్రీనివాసరావు (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్), పి.రామకృష్ణ పరహంస (సూపరిండెంటెంట్), బి.రాంబాబు (అసిస్టెంట్ ఇంజనీరింగ్), వీ.బి.ఎన్. రమణమూర్తి (సూరింటెండెంట్), ఎన్‌సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్ శాఖ నుంచి ఆర్.మాధవన్, కె.వి.సత్యనారాయణ, నేషనల్ ఇన్ఫమేటిక్ సెంటర్ (ఎస్.బి.నాయుడురావు (అసిస్టెంట్‌డైరెక్టర్), పంచాయతీరాజ్ శాఖ ఎం.ఉషారాణి (ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్), ఎల్.యాదగిరిశ్వరరావు (ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్), ఎస్.జానకేశ్వరరావు (పంచాయతీరాజ్‌సెక్రటరీ), సీహెచ్ ప్రసాదరావు (పంచాయతీరాజ్ సెక్రటరీ), పి.కె.భాస్కర్ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), ఆర్.గిరిధర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), కె.అప్పారావు (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ ఎం.ప్రమీలా (అసిస్టెంట్ ఇంజనీర్), ఎం.విశ్వేశ్వరరావు, ఎస్.ఉమా మహేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ ఆర్.జైభీమ్ (ఇన్‌స్పెక్టర్), డి.శ్రీనివాసరావు ఎక్సైజ్ కానిస్టేబుల్), ఎ.శ్రీనివాసరావు ఎక్సైజ్ కానిస్టేబుల్), ఎస్.కె.డి.వి.ప్రసాద్ (సూపరిండెంటెంట్), వై.కిరణ్‌కుమార్ (జూనియర్ అసిస్టెంట్), ఆర్.డి.నాయుడు, టి.భాస్కరరావు.

2 వేల అడుగుల జాతీయ పతాకం



ఎన్ఏడీ కొత్తరోడ్డు జంక్షన్‌లో భారీ జాతీయ పతాకంతో ర్యాలీ

విశాఖపట్నం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రెండు వేల అడుగుల భారీ జాతీయ పతాకంతో మంగళవారం ర్యాలీ చేశారు. విశాఖ 66వ వార్డు వైసీపీ అధ్యక్షుడు దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో గోపాలపట్నం బంక్ నుంచి ఎన్ఏడీ జంక్షన్ వరకూ రెండు వేల అడుగుల భారీ పతాకంతో ర్యాలీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పశ్చిమ ఇన్‌ఛార్జ్ మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చిన్నారులకు దేశభక్తితో పాటు మహనీయుల త్యాగాలను తెలియజేయాలన్నారు.

కార్యక్రమంలో 66, 67, 68, 42 వార్డుల వైసీపీ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్యం దిశగా వాల్తేరు డివిజన్

డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ అజయ్ అరోరా

రైల్వేలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విశాఖపట్నం: తూర్పుకోస్తారైల్వే వాల్తేరు డివిజన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆర్పీఎఫ్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి వాల్తేరు డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ అజయ్ అరోరా ముఖ్యఅతిథిగా విచ్చేసి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలో అత్యధిక ఆదాయాన్ని సమకూరుస్తున్న డివిజన్లలో వాల్తేరు డివిజన్ ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. గత వార్షిక సంవత్సరంలో (2016-17) 52.70 మిలియన టన్నుల సరుకు రవాణా చేసి రూ.5864.24 కోట్లు, 35.57 మిలియన్ ప్రయాణికులను వివిధ గమ్యాలకు చేర్చి రూ.498.92 కోట్లు సమకూర్చడం ద్వారా మొత్తం రూ.6456.39 కోట్లను ఆర్జించిందని తెలిపారు. ఈ వార్షిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నుంచి జూలై వరకు 17.77 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.2054.16 కోట్లు, ప్రయాణికులను గమ్యాలకు చేర్చడం ద్వారా రూ.184.77 కోట్లు సమకూర్చి గత ఏడాదితో పోల్చితే



కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన

10.97 శాతం అభివృద్ధి పథంలో నడుస్తోందని పేర్కొన్నారు. ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

అనంతరం పలు సాంస్కతిక కార్యక్రమాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వలంటీర్లు ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో వాల్తేరు డివిజన్ బ్రాంచి అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్పీకి ప్రెసిడెంట్ పోలీసు మెడల్

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మకు విశిష్ట పోలీసు సేవలు అందించినందుకు ప్రెసిడెంట్ పోలీసు మెడల్ పురస్కారానికి ఎంపిక చేశారు. ఆయనతోపాటు జిల్లా పోలీసు ఓఎస్‌డీగా పనిచేసి ప్రస్తుతం కడప ఎస్పీగా పనిచేస్తున్న అట్టాడ బాపూజీకి, ముంచంగిపుట్టు ఎస్ఐ అరుణ్‌కిరణ్ పోలీసు మెడల్ పురస్కారాలు అందుకోనున్నారు. వచ్చే జనవరి 26న రిపబ్లిక్‌డే సందర్భంగా ఈ పురస్కారాలను అందుకుంటారు.

బస్సులో ప్రయాణికుడి మృతి

సింహాచలం : విజయనగరం నుంచి సింహాచలం వస్తున్న ఆర్టీసీ బస్సులో గుర్తు తెలియని ప్రయాణికుడు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు విజయనగరంలో పల్లెవెలుగు బస్సు ఎక్కిన గుర్తుతెలియని వ్యక్తి (58) సింహాచలానికి టికెట్టు తీసుకుని వెనుకసీటులో కూర్చున్నాడు. బస్సు సింహాచలం సమీపంలోని అడివివరం కూడలికి చేరుకునే సరికి అతడికి వెక్కిళ్లు మొదలై అంతలోనే స్పృహ తప్పారు. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు వెంటనే 108కు సమాచారం అందించా రు. బస్సు సింహాచలం బస్సుస్టేషన్‌కు చేరుకున్న అనంతరం 108 సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. బస్సు సిబ్బంది ఆర్టీసీ అధికారులు, గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.35
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.60
వంకాయలు(తెల్లవి)	రూ.35
వంకాయలు(నల్లవి)	రూ.35
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.40
క్యాబేజీ	రూ.30
బీన్స్	రూ.70
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.15
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.50
చిక్కుడు	రూ.--
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.40
అల్లం	రూ.60
చేమదుంపలు	రూ.40
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.40
ఆనపకాయ(చిన్నది)	రూ.15
ఆనపకాయ(పెద్దది)	రూ.20
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.65
మినపపప్పు	రూ.70
శనగ పప్పు	రూ.75
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.28
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ఫ్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో	
విశాఖపట్నం	360
విజయనగరం	364
శ్రీకాకుళం	364

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	87.00	85.00
విత్ స్కిన్	122.00	140.00
స్కిన్ లెస్	144.00	150.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం		
రెండో రకం		
మూడో రకం		

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫోటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan


చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు




తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
శ్రీనివాసమ్: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం : ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబరు 5,19, 23, 27, అక్టోబర్ 7 తప్ప)
రూ.50 దర్శనం : ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబర్ 15వ తేదీ ఉన్నాయి.
కల్యాణ మండపం: టీటీడీ కల్యాణ మండపం ఆగస్టు నెలలో 18,19,21,22,23, 24,25,26, 27,28,30,31 ఖాళీ ఉంది.

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు,
ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం



APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 14859

మువ్వన్నెల రెపరెపలు



పాడేరు కస్తూర్బా విద్యాలయం బాలికల నృత్యం

జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఊరూవాడ సంబరాలతో హోరెత్తాయి. వీధులు జెండాలతో కళకళలాడాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో అనిపించాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహనీయుల త్యాగఫలాన్ని గుర్తు చేశారు. అందరూ స్వాతంత్ర్య సమరయోధుల బాటలో నడిచి భవిష్యత్తు తరాలకు మంచి సమాజాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చారు.



నర్సీపట్నంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న డీఎఫ్‌వో జి.శేఖర్‌బాబు



ఎలమంచిలిలో ఐదు వేల అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు



చోడవరంలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు



అనకాపల్లి జీవీఎంసీలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గోవిందు



అనకాపల్లిలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే గోవిందు



పాడేరులో విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న పీవో రవిపట్టన్‌శెట్టి, ఎమ్మెల్యే ఈశ్వరి



కొయ్యూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మల్లకంబ విన్యాసాలు



పాడేరు తలారిసింగి విద్యార్థినుల ప్రదర్శన

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

గూడెంకొత్తవీధి: మండలంలోని రింతాడ భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని బ్యాగులు పంపిణీ చేసినట్టు ఐఈఆర్‌టీ అప్పారావు తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో విద్యా బోధన అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నారాయణరావు, ఉపాధ్యాయులు ఆర్.రామలక్ష్మి పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయంలో అధికారుల జెండా వందనం..


చింతపల్లిలో జాతీయ జెండాకు సెల్యూట్ కొడుతున్న అధికారులు


జి.మాడుగులలో జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరి


సీలేరులో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

పాడేరు నియోజక వర్గంలో వాడవాడలా జెండా పండుగ

పాడేరు రూరల్: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. వాడవాడలా జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. పాడేరు ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల వద్ద తహసీల్దార్ జె.దుర్గారవీంద్రనాథ్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీటీ వి.త్రినాథరావునాయుడు, ఆర్ఐలు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఎం.రామారావు పతాకావిష్కరణ జరిపారు. మండల పరిషత్, మహిళా మండలి, ఏఎంసీ, జీసీసీ కార్యాలయం, స్థానిక ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో పతాకావిష్కరణ కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు నిర్వహించారు. వ్యవసాయ కార్యాలయం వద్ద ఏడీ పి.శంకరరెడ్డి, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో పి.లలితకుమారి, ఎక్సైజ్ స్టేషన్ వద్ద సీఐ కె.రాజారావు జెండె ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు ఎరుకులు, మారాజు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.అప్పారావు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భీమశంకర్, ఆర్టీసీ డిపోలో డీఎం రమేష్, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె.వెంకటరత్నం, డి.గొందూరులో సర్పంచ్ రాంబాబు జెండా ఆవిష్కరించారు.

చింతపల్లిలో...

చింతపల్లి: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మచ్చమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ ఏసీ రాజవంశీ, వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్త దేశగిరి శేఖర్, ఉద్యాన పరిశోధన స్థానంలో డాక్టర్ శివకుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దేవడమ్మ, సీహెచ్‌సీలో వైద్యాధికారి మహేశ్వరరావు, కాఫీ బోర్డులో జేఎల్‌వో శ్రీరామ్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ నవీన్ జ్ఞానమణి, ఏపీఎఫ్ డీసీ దక్షిణంలో డీఎం శారద, వంగసారలో ఉత్తర డీఎం జీఎస్‌వీ సత్యం, జీసీసీ డివిజన్


జెండా వందనం చేస్తున్న పీవో, ఎమ్మెల్యే

కార్యాలయంలో డీఎం పార్వతమ్మ, టీడబ్ల్యూ ఇంజనీరింగ్ కార్యాలయంలో డీఈ డీవీఆర్‌ఎం రాజు, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గోవిందరావు, సీఏహెచ్ పాఠశాల-1, 2లో హెచ్‌ఎంలు కొండలరావు, చిన్నయ్యపడాల్, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కమల, లంబసింగి పాఠశాలలో జెడ్‌పీటీసీ సభ్యురాలు పద్మకుమారి, తాజంగి పాఠశాలలో సర్పంచ్ రామస్వామి, సెయింటాన్స్ పాఠశాలలో సిస్టర్ బైలజా, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్ జెండాను ఎగురవేశారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నేత బల్లుల పెద్దబ్బాయి ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కె.భాగ్యారావు, ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్, ఎంఈవో ప్రసాద్, సీఐ చంద్రశేఖరరావు, ఎస్ఐ రమేష్, హెచ్‌డబ్ల్యూవో పి.వినాయకరావు, జీసీసీ మేనేజర్ మురళీకృష్ణ, జేఈలు రఘు, జ్యోతిబాబు, ఏపీవో లక్ష్మీనారాయణ, వైద్యాధికారులు రఘు


స్వాతంత్ర్య వేడుకల్లో ప్రదర్శనలు తిలకిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు

రామ్, సువర్ణ, వరప్రసాద్, గిరిజన ఉద్యోగ సంఘాల నేత పి.బాలయ్య, ఎం.గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగులలో...

జి.మాడుగుల: స్వాతంత్ర్య వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పతాకావిష్కరణ చేశారు. అనంతరం పాఠశాల్లో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక యుగంలో విద్యార్థులు మరింత విజ్ఞానవంతులు అయ్యేందుకు డిజిటల్ తరగతులు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ టి.వెంకట్ విజయకుమార్ పతాకావిష్కరణ జరిపారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.శ్రీను పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.ప్రేమాకరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎంవీ.గంగరాజు, జడ్పీటీసీ సభ్యుడు సింగిడి ఆదినారాయణ, ఎం.వరహాలరాజు, ఎంఈవో కె.నాగభూషణం పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పాడి పంతులు జెండా ఎగురవేశారు.

కొయ్యూరులో...

కొయ్యూరు: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జి.సత్యనారాయణ జెండా ఎగుర వేశారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్‌ల్లో ఎస్ఐ రుఖ్మాంగధరావు, బాలారం పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు శ్రీరామ్మూర్తి, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించి నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఏవో విజయలక్ష్మి, ఎంఈవో బోడంనాయుడు, ఏటీడబ్ల్యూవో శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారి బసవేశ్వరరావు ఈవోపీఆర్డీ వరలక్ష్మి, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నేతలు సన్యాసిరావు, పాపారావు, కృష్ణ, డి.ప్రసాద్ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధిలో...

గూడెంకొత్తవీధి: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ దేవరమ, కస్తూర్బా పాఠశాలలో జడ్‌పీటీసీ సభ్యురాలు నళిని, జీసీసీ కార్యాలయంలో మేనేజర్ అప్పలరాజు, ఏకలవ్య పాఠశాలలో ప్రిన్సిపాల్ రమణ, బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మృధుభాషిణి, రెవెన్యూ కార్యాలయంలో డీటీ వెణుగోపాలరావు, రింతాడ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజ్యలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖరరావు, ఆర్ఐ డి.సత్యనారాయణ, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు సేవా రాజారావు, పద్మనాభం, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ పాల్గొన్నారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో బాలికలు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి.

సీలేరులో...

సీలేరు: స్వాతంత్ర్య వేడుకలను సీలేరులో ఘనంగా నిర్వహించారు. జెన్‌కో కార్యాలయం, డీఏవీ పాఠశాలలో ఎస్ఈ మురళీమోహన్ పతాకాన్ని ఆవష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పోలీ స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ బీసీ దాస్ జెండా ఎగురవేశారు. జల విద్యుత్ కేంద్రంలో డీఈ సుధాకర్, పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం, బాలికల ఆశ్రమ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వద్ద సర్పంచ్ పరదేశీ, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి శ్రీనివాస్, బాలురు గిరిజన గురుకుల పాఠశాల వద్ద ప్రిన్‌పాల్ ఆర్‌వీ మోహన్, సీలేరు కాన్వెంట్‌లో జెన్‌కో ఏఈ చలపతి, ధారకొండ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో సర్పంచ్ జి.రాజుఏసువరరావు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


జీకే వీధిలో జెండా ఎగుర వేస్తున్న సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్


కొయ్యూరులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


పాడేరు వేడుకల్లో గిరిజన విద్యార్థుల విలువిద్య ప్రదర్శన


పాడేరులో స్వాతంత్ర్య వేడుకలు తిలకిస్తున్న విద్యార్థులు

మాడుగుల ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-224233
ఎంపీడీఓ	9000 01928
తహసీల్దార్	88977 01286

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	జయ జానకీ నాయక
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	నక్షత్రం



మాడుగుల : జాతీయ జెండాకు వందనం చేస్తున్న పోలీసులు



మాడుగుల రూరల్ : తాటిపర్తి గిరిజన పాఠశాలలో...



దేవరాపల్లి : జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే బూడి

నింగికెగసిన త్రివర్ణ పతాక

వాడవాడలా మిన్నంటిన పంద్రాగస్టు సంబరాలు

మాడుగుల/మాడుగుల రూరల్: మాడుగుల మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకం రెపరెపలాడింది. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఉమామహేశ్వరరావు, బస్టాండ్ ఆటో యూనియన్ కార్యాలయం దగ్గర వైస్ ఎంపీపీ పెరుమాళ్ల వెంకటరావు, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఓంద్రు గంగమ్మ జెండాలను ఎగుర వేశారు. పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామ సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

మండలంలోని తాటిపర్తి గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, ఎం.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సురవరం కేజీబీవీలో మాడుగుల జెడ్పీటీసీ సభ్యురాలు గొల్లవిల్లి ప్రభావతి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. గొల్లవిల్లి సంజీవరావు, పడాల అప్పలనాయుడు, హెచ్ఎం రోజ్‌మేరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన దేశభక్తి గీతాలు అలరించాయి. ఎం. కోటపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషధారణతో అలరించారు. సర్పంచ్ శానాపతి శేషఫణి, ఉప సర్పంచ్ శానాపతి గంగాధర్, మాజీ సర్పంచ్ శానాపతి కొండలరావు, ఎంపీటీసీ సభ్యులు బొడ్డపాటి శ్రీరామ్మూర్తి, కోట్ని వరహాలరాజు, హెచ్ఎం సీహెచ్ వెంకటేశ్వరరావు. ఎస్ఎంసీ చైర్మన్ పైడిరావు తదితరులు పాల్గొన్నారు.







కె.కోటపాడులో ఎస్ఐ రాము, చీడికాడలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

దేవరాపల్లిలో....

దేవరాపల్లి: మండల కేంద్రమైన దేవరాపల్లితోపాటు పలు గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి జెండా ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డి.ఈశ్వరరావు జెండా ఎగురవేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, తెనుగుపూడి ఉన్నత పాఠశాల, కాశీపురం ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి పతాకాలను ఆవిష్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కిలపర్తి చిన్నమ్మలు జెండా ఎగురవేశారు.

కైరళి ఇంగ్లీష్‌మీడియం పాఠశాల విద్యార్థులు పలు వేషధారణలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. తెనుగుపూడి గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ కేవీ రమణ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ వైఎస్.నాగరాజు, ఎంపీడీవో డి.చంద్రశేఖర్, ఎంఈవో సీహెచ్.రవీంద్రబాబు, వైద్యాధికారి ఎ.సుష్మా కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

చీడికాడలో....

చీడికాడ: స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ కుచ్చు కళావతి జాతీయ జెండాలను ఎగురవేశారు. మంచాల మోడల్ స్కూల్, చీడికాడ కేజీబీవీ, అప్పలరాజుపురం, ఖండివరం ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యురాలు పి.సత్యవతి, చీడికాడ గ్రామంలో గల చెత్తనుండి సంపద తయారీ కేంద్రంలో సర్పంచ్ దాసరి పంపురు పతాకాలను ఆవిష్కరించారు. అర్జునగిరిలో వైస్ ఎంపీపీ కె.లక్ష్మి జెండా ఎగురవేశారు. ఎంఈవో కె.గంగరాజు, సూపరింటెండెంట్ మనోహర్, డిప్యూటీ తహసీల్దార్ జెకెఆర్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడులో....

కె.కోటపాడు : మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సబ్బవరపు పుష్పవతి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బీఏ రాణి, అయ్యన్న విద్యాసంస్థల్లో కె.కోటపాడు ఎస్ఐ డి.రాము, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మౌలా ఫుడ్ కార్పొరేషన్ గ్రేడ్-1 విశ్రాంత మేనేజర్ షేక్ అబ్దుల్ ఖాదర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

జూనియర్ కళాశాలలో ఎస్.ఐ.రాము, సర్పంచ్ డోకల లక్ష్మీనరసింహమూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు రెడ్డి అరుణ, ఎ.కోడూరు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సత్యనారాయణ, కేజిబివీలో జడ్పీటీసీ సభ్యుడు దాసరి గుర్రన్న జాతీయ జెండాలను ఎగురవేశారు. అయ్యన్న విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఖాసీమ్, ఈవోపీఆర్‌డీ ఎస్.అప్పారావు, ఎంఈవో టి.మధుమూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ జె.సంతోష్ పాల్గొన్నారు.

నిండు ప్రాణాన్ని కాపాడేది రక్తదానమే : పైలా ప్రసాదరావు

మాడుగుల: ఒక నిండు ప్రాణాన్ని కాపాడేది రక్తదానమేనని ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఎన్‌టీఆర్ రక్తదాన శిబిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు రక్తధానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఎంత డబ్బు, హోదా ఉన్నా సగటు మనిషి అవసరానికి ఆదుకునే గుణం ఉండాలని, రక్తదానాన్ని చెయ్యడం మంచిదని అన్నారు. ఈ దేశంలో రోగాల బారిన పడిన వ్యక్తులకు సకాలంలో రక్తం అందక మృత్యువాత పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. మాడుగుల కోటపాడుల్లో ఏర్పాటు చేసిన రక్తదాప శిబిరాలకు అనూహ్య స్పందన లబించిందన్నారు.

విద్యార్థులకు యూనిఫారం పంపిణీ

చీడికాడ: గ్రామీణ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని జీఎస్ఎన్ ట్రస్టు చైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని అర్జునగిరి మోడల్ స్కూల్‌లో 128మంది విద్యార్థులకు మంగళవారం యూనిఫారాలను అందజేశారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న విద్యానిధికి తనవంతుగా రూ.10 వేలు అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వైస్ ఎంపీపీ కశిరెడ్డి లక్ష్మి, కె.కోటపాడు జడ్పీటీసీ మాజీ సభ్యుడు కసిరెడ్డి అప్పలనాయుడు, ప్రధానోపాధ్యాయుడు బండారు ముత్యాలనాయుడు, ఎస్ఎంసీ చైర్మన్ పి.అమ్మతల్లినాయుడు తదితరులు పాల్గొన్నారు. విద్యానిధికి అర్జునగిరి గ్రామస్థుడు మోసూరి సత్యారావు రూ.5వేలు ప్రకటించారు.



యూనిఫారాలు అందజేస్తున్న సన్యాసినాయుడు

ఆటో డ్రైవర్లకు దుస్తుల పంపిణీ



ఆటో డ్రైవర్లకు యూనిఫారం అందజేస్తున్న ఎస్ఐ ఈశ్వరరావు

దేవరాపల్లి: మండలంలోని ఆటో డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించాలని ఎస్ఐ డి.ఈశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా వారికి యూనిఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫారాలు ధరించాలని అన్నారు. లైసెన్సులు, ఇతర రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.చంద్రశేఖర్, ఎంఈవో సీహెచ్.రవీంద్రబాబు, ఆటో యూనియన్ అధ్యక్షుడు డీవీ శంకరరావు, బొడ్డు వెంకటరావ తదితరులు పాల్గొన్నారు.

2019 ఎన్నికల్లో టీడీపీ టిక్కెట్ ఖాయం

ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు ధీమా



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రసాదరావు

మాడుగుల : రానున్న 2019 ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గం నుంచి తనకు తెలుగుదేశం పార్టీ టిక్కెట్ లభించడం ఖాయమని ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో కొన్ని కారణాల వల్ల టిక్కెట్ లభించలేదని అన్నారు. తాను ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా నియోజకవర్గానికి దూరంగా ఉన్న కారణంగా టిక్కెట్ రాలేదని అన్నారు. ఒకవేళ రాకుంటే తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే పరిస్థితి మాత్రం ఉండదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను రాజకీయాల్లోకి రావాలని భావిస్తున్నానన్నారు. విదార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించే విధంగా రాష్ట్రంలో 2500 పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు నిధులు అందజేశామన్నారు. రాబోయే రోజుల్లో అనేక రంగాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా విద్యారంగాభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. ఈ ఏడాది నవంబర్ నుంచి మాడుగుల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ప్రతినిధులు ఆశోక్, గంజివరపు శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

చోడవరం ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-245033
ఎంపీడీఓ	9959550097
తహసీల్దార్	8500632088

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	జయ జానకీ నాయక
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	నక్షత్రం

విజయీ విశ్వ తిరంగా ప్యారా..

వాడవాడలా ఉత్సాహంగా
71వ స్వాతంత్ర్య దిన వేడుకలు

జండా ఊంచా రహే హమారా

చోడవరం: స్వాతంత్ర్య దిన వేడుకలు వాడవాడలా మంగళవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ హైస్కూల్, బాలికల హైస్కూల్, ఆది ఆంధ్ర పాఠశాల, జుత్తాడ ఉన్నత పాఠశాల, కో ఆపరేటివ్ కాలనీల్లో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయనతో పాటు, గోవాడ షుగర్స్ చైర్మన్ మల్లునాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, జెడ్పీటీసీ సభ్యుడు కనిశెట్టి మత్యరాజు, దొమ్మేటి గిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాదాయశాఖ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈవో సత్యనారాయణతో పాటు, వివిధ దేవాలయాల చైర్మన్లు చేకూరి రాజు, పసుమర్తి మల్లిక్, వింజమూరి శంకర్, అలమండ బంగారయ్యలతో పాటు, విఘ్నేశ్వరాలయ చైర్మన్ కొడమంచిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గూనూరు కొండతల్లి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దొమ్మేటి అప్పలనర్స, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ మజ్జి గౌరీశంకర్‌లు జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో సీఐ ఎం.శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. స్థానిక కోర్టుల సముదాయంలో జరిగిన వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి శివరాంప్రసాద్ జెండా ఎగురవేశారు. అటవీశాఖ కార్యాలయం వద్ద అటవీశాఖ అధికారి రాం నరేష్ జెండా ఎగురవేశారు. విజ్ఞాన్ కళాశాలలో ఎంఈవో అచ్యుతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక కొత్తూరు జంక్షన్‌లో జరిగిన వేడుకల్లో బీజేపీ నాయకురాలు తాళపురెడ్డి మోహిని, స్థానిక సబ్‌జైల్‌లో జరిగిన వేడుకల్లో జైలర్ కృష్ణారావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు. మండలంలోని వివిధ పంచాయతీల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో జరిగిన వేడుకల్లో స్థానిక ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు జెండా వేడుకల్లో పాల్గొన్నారు.


వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న చైర్మన్ మజ్జి గౌరీశంకర్


గోవాడ ఫ్యాక్టరీలో జెండా ఆవిష్కరణలో చైర్మన్ మల్లునాయుడు, ఎండీ కె ఆర్ విక్టర్ రాజు

గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో....

గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో జరిగిన వేడుకల్లో చైర్మన్ గూనూరు మల్లునాయుడు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ కెఆర్ విక్టర్‌రాజు, వివిధ విభాగాల అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయం వద్ద...

స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆయన నోటుపుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యారావు, లింగబాబు, శ్రీకాంత్, నెహ్రూ, ప్రకాష్, భవానీ, జొన్నాడ శ్రీనివాస్, హారిక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంటలో...


పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ అప్పలనాయుడు

రోలుగుంట : మండలంలోని రోలుగుంట, కొవ్వూరు, కొమరవోలు, కొండపాలెం, గుండుబాడు, వడ్డిప, బుచ్చెంపేట తదితర గ్రామాల్లో ఘనంగా 71వ స్వాతంత్ర దిన వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీలార్ అప్పలనాయడు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె.శచీదేవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ హరికృష్ణ, కస్తూర్బా విద్యాలయంలో సర్పంచ్ పోతల లక్ష్మీ రమణమ్మ, గ్రామీణ బ్యాంకులో మేనేజర్ గౌరీశంకర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. రోలుగుంట, బుచ్చెంపేట ఆరోగ్యకేంద్రాల్లో వైద్యాధికారులు విజయకుమారి, బుచ్చెంపేట ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి బాపిరాజు, అంట్లపాలెంలో సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ సత్తిబాబు, కొవ్వూరులో ఎంపీటీసీ సభ్యురాలు యర్రంశెట్టి కాంతమ్మ జెండా ఎగురవేశారు. రోలుగుంట కస్తూర్బా విద్యాలయంలో వివిధ పోటీల్లో విజేతలకు ఎంపీడీవో శచీదేవి బహుమతులను అందజేశారు.

బుచ్చెయ్యపేటలో....


తహసీల్దార్ కార్యాలయం వద్ద ...

బుచ్చెయ్యపేట : మండలంలో మంగళవారం వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ చొడే కొండమ్మ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వడ్డాది కేఏడీ జడ్పీ హైస్కూల్, కస్తూర్బా స్కూల్‌లో సర్పంచ్ బత్తుల అరుణ, ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు బత్తుల అనూష, విజయరామరాజుపేట డిగ్రీ కళాశాలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, పాఠశాలల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురువేశారు. తహసీల్దార్ కేవీవీ శివ, ఎంపీడీవో టి.కొండలరావు, ప్రిన్సిపాల్ ప్రభాకరరావు, ప్రత్యేకాధికారి దొండా చంద్రకళ, హెచ్ఎం. బి.త్రినాథరావు, కోవెల జనార్దనరావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తదితరు పాల్గొన్నారు.

రావికమతంలో....


రావికమతం ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రామకృష్ణ

రావికమతం: మండలంలోని పలు ప్రాంతాల్లో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దంగేటి రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయప్రకాశరావు, టీడీపీ మండల అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు రాజాన శ్రీవాణి, ఎంఈవో కె.అప్పారావు, రావికమతం ఉపసర్పంచ్ గెంజి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గర్నికం కస్తూర్బా విద్యాలయంలో జడ్పీటీసీ సభ్యురాలు రాజాన శ్రీవాణి పతాకావిష్కరణ గావించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిద్ధయ్య జెండా ఎగురవేశారు. ఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు. కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో సీఐ కోటేశ్వరరావు, రావికమతం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ, రావికమతం, కొత్తకోట గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు పైడిమాత, కోట నీలవేణి పతాకాలను ఆవిష్కరించారు.

ఆకట్టుకున్న భాష్యం విద్యార్థుల ప్రదర్శన



చోడవరం: భాష్యం స్కూల్‌లో మంగళవారం ఘనంగా స్వాతంత్ర దిన వేడుగలు జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు త్రివర్ణపతాక దుస్తులు ధరించి జాతీయజెండా ఆకారంలోను, అలాగే భారతదేశపటం రూపంలో చేసిన ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పలు గ్రామాల్లో భారీ వర్షం

బుచ్చెయ్యపేట : మండలంలో వడ్డాది, బంగారుమెట్ట, లో పూడి, ఎల్.సింగవరం, మంగళాపురం, విజయరామరాజుపేట తదితర గ్రామాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 5.35 గంటల నుంచి 6.30 గంటల వరకు కురిసిన వర్షంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. వడ్డాది, బంగారుమెట్ట జంక్షన్లలో పల్లపు ప్రాంతాలు జలమయమ య్యాయి. ఈ వర్షాలు వరినాట్లకు ఉపకరిస్తాయని ఆయా గ్రామాల రైతులు తెలిపారు.


వడ్డాదిలో కురుస్తున్న భారీ వర్షం

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

సినిమా సిత్రాలు

శ్రీకన్య - ఫిదా
కన్య - దర్శకుడు
కన్యమినీ - వశం
సాయిశ్రీకన్య - ఇదేమి! దెయ్యం
రాజుమూవీమ్యాక్స్ - నక్షత్రం
బంగార్రాజు - గౌతమ్‌నందా

జాతీయ జెండాకు వందనం


మాకవరపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ


నాతవరంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు


కే.డి.పేట అటవీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న రేంజ్ అధికారి మహ్మద్ షఫీ

నర్సీపట్నం/మాకవరపాలెం/నాతవరం/కృష్ణాదేవీపేట : స్వాతంత్ర్యఫలాలను భావితరాలకు అందే విధంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని డివిజనల్ అటవీ శాఖాధికారి డా.జి.శేఖర్‌బాబు అన్నారు. మంగళవారం అటవీశాఖకార్యాలయంలో జెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. రేంజ్ కార్యాలయంలో రేంజర్ బి.వెంకటరమణ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పలువురు సెక్షన్ అధికారులు, గార్డులు, పాల్గొన్నారు. నర్సీపట్నం పట్టణంలోని కెన్విన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 20వ వార్డు కౌన్సిలర్ జె.బంగార్రాజు పతాకావిష్కరణ చేశారు. పట్టణంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివపురం నుంచి బొడ్డేపల్లి వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మాకవరపాలెం మండలంలో పలు ప్రభుత్వ కార్యలయాలు, పాఠశాల్లోని స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యలయం వద్ద తహశీల్దార్ కె.రమామణి, మాకవరపాలెం ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ కార్యయలం వద్ద, పీహెచ్‌సీలో ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ జెండా ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లోని ఎస్సై విజయ్‌కుమార్,విద్యుత్‌శాఖలో టీడీపీ మండల అధ్యక్షుడు రుత్తల శేషుకుమార్ పతకావిష్కరణ చేశారు. అవంతి ఇంజనీరింగ్ కళాశాల్లో ప్రిన్సిపాల్ మోహన్‌రావు, కస్తూర్బాపాఠశాల్లో జడ్పీటీసీ సభ్యురాలు కసిపల్లి కుమారి, తామరం ఇమాన్యూయల్ కళాశాల్లో సంస్థ అధినేత జీవన్‌రాయ్, వెంకటాపురం ప్రభుత్వ పాఠశాలల్లో బీజేపీ నాయకుడు రుత్తల యర్రాపాత్రుడు జెండను ఎగురవేశారు. సీతన్నఅగ్రహారం పాఠశాల్లో బంగారు అప్పలనాయుడు, బంగారు ఎర్రినాయుడు, 60 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, కంచాలు పంపిణీ చేశారు. సుర్ల నాయుడు కొండలఅగ్రహారం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 110మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. నాతవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జెడ్పీటీసీ సభ్యుడు కరక సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ జి.అశోక్, మండల పరిషత్ కార్యాయయంలో ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. గుమ్మిడిగొండలో సుర్ల వెంకటరమణ, నాతవరంలో బీజేపీ నాయకుడు పేరూరి బుల్లి దొరలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా వెన్నలపాలెం, మర్రిపాలెం, ఎం.బి.పట్నం పాఠశాలల్లో 500 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుడు లాలం శ్రీనివాసరావు కంచాలు, గ్లాసులు అందజేశారు. నాతవరం హైస్కూల్‌లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించినవారికి పైల పోతురాజు రూ.2 వేలు చొప్పున నగదును అందజేశారు. గన్నవరం పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ సింగంపల్లి జగదాంబ, ఎంపీపీ సన్యాసిదేముడు కంచాలు అందజేశారు. నాతవరంలో సర్పంచ్ అంకంరెడ్డి పార్వతి జాతీయ జెండాను ఎగురవేశారు. వేడుకలలో తాండవ ఛైర్మన్ పి.కొండబాబు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వెంకటరమణ, తహసీల్దార్ కనకారావు, ఎంఈవో అమృత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. గొలుగొండ మండలం ఏఎల్‌పురం, నాగాపురం, పాతకేడీపేట, చోద్యం, లింగంపేట, కొంగశింగి గ్రామాల్లో జాతీయ జెండా ఎగుర వేశారు. ఎందరో త్యాగాల ద్వారా స్వాతంత్ర్యం సాధించుకున్నామని గొలుగొండ జడ్పీటీసీ సభ్యుడు చిటికెల తారక వేణుగోపాల్, కొయ్యూరు సీఐ పీవీ ఉదయ్‌కుమార్ అన్నారు. కేడీపేట రేంజ్ అటవీ కార్యాలయంలో రేంజర్ మహ్మద్‌షఫీ, గ్రంథాలయం, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లగుడు పద్మ, పాతకేడీపేట, ఏఎల్‌పురం గ్రామాల్లో జడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ పతాకావిష్కరణ చేశారు.



మాకవరపాలెంలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు


వేములపూడి కస్తూర్బా విద్యార్థులకు బహుమతి ప్రదానం

78 మంది అధికారులకు అవార్డుల ప్రదానం



నర్సీపట్నం రూరల్/ కృష్ణాదేవీపేట : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం డివిజన్ పరిధిలో 78 మంది అధికారులకు ప్రశంసాపత్రాలు, అవార్డులను ఆర్‌డీఓ సూర్యారావు ప్రదానం చేశారు. నర్సీపట్నం డివిజన్ పరిధిలో పది మండలాలకు చెందిన తహసీల్దార్‌లు, ఎంపిడివోలు, నలుగురు డిప్యూటీ తహసీల్దార్‌లు, ఒక సూపరింటెండెంట్‌లతోపాటు పంచాయతీరాజ్, రెవెన్యూశాఖలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వో, వీఆర్‌ఏలకు ఆయన ప్రశంసాపత్రాలు, అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో నర్సీపట్నం, రోలుగుంట, మాకవరపాలెం, రావికమతం, కోటవురట్ల, గొలుగొండ, నాతవరం, పాయకరావుపేట, తదితర మండలాలకు చెందిన తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు. గొలుగొండ ఆర్‌ఐ బాలమ్ నాయుడు, ఏఎల్‌పురం, కొరిమి వీఆర్‌వోలు పడాల్, చినబ్బాయి, జూనియర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మిలకు నర్సీపట్నం ఆర్‌డీవో కె.సూర్యారావు అవార్డు ప్రనం చేశారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

నర్సీపట్నం టౌన్: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్, చిరంజీవి అభిమానుల సంఘం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని మున్సిపల్‌వైస్‌ఛైర్మన్ సీహెచ్ సన్యాసిపాత్రుడు, కౌన్సిలర్‌లు జె.బండార్రాజు, సీహెచ్ సత్యనారాయణ ప్రారంభించారు. సుమారు 70 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు జె.వి.రాజ్‌కుమార్, వెంకటేశ్వరరావు, బి.విజయ్‌కుమార్, డి.కామేష్, చిరంజీవి అభిమానులు జె.రమణబాబు, శ్రీను, జానీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాచైతన్యంతోనే స్వరాజ్యపాలన

నర్సీపట్నం రూరల్: ప్రజలు చైతన్యమైనపుడే దేశంలో స్వరాజ్యపాలన అమలవుతుందని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట ప్రసాదశివరావు అన్నారు. మంగళవారం నర్సీపట్నంలో సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక నాయకత్వంలో పౌర సమాజము-పరిపాలన అనే అంశంపై నర్సీపట్నం డివిజన్ ప్రథమ మహాసభ వేదిక రాష్ట్ర కార్యదర్శి వై.మాకిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కోశాధికారి నీలం నాగార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంగళ గౌరీవ్రతం

నర్సీపట్నం: పట్టణంలోని గవరవీధిలోని గౌరీపరమేశ్వరి ఆలయంలో మంగళవారం మంగళగౌరీవ్రతం ఘనంగా నిర్వహించారు. సుమారు 300 మంది దంపతులు ఈ వ్రతంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముత్తయిదువలకు తాంబూలాలు అందించి భోజన సౌకర్యం కల్పించారు. అనంతరం డ్రా నిర్వహించి గెలుపొందిన వారికి చీర, జాకెట్లు, పసుపు, కుంకుమలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారులకు దుస్తులు, ఆటవస్తువుల పంపిణీ


వస్తువులు అందజేస్తున్న ఆర్‌డీఓ

నర్సీపట్నం రూరల్: పట్టణంలోని బీసీ కాలనీ బాలసదనంలో చిన్నారులకు నర్సీపట్నం ఆర్డీవో కె.సూర్యారావు తన సొంత నిధులు రూ.25 వేలు వెచ్చించి కొనుగోలు చేసిన దుస్తులు, ఆటవస్తువులను మంగళవారం అందజేశారు. బాలసదనంలో గల అనాథ బాలలకు నర్సీపట్నం సీడీపీవో ఎం.శ్రీకళ, ఏసీడీపీఓ జి.వి.రమణి విజ్ఞప్తి మేరకు ఆట వస్తువులు కొనుగోలుకు ఆర్డీవో రూ.25వేలు అందజేశారు. ఆ నిధులతో 50 మంది చిన్నారులకు దుస్తులు, క్యారంబోర్డ్, వాలీబాల్, నెట్, స్కిప్పింగ్ రోప్స్, రింగ్‌లు, చెస్‌బోర్డులతోపాటు వివిధ రకాల పరికరాలను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. ఆర్డీవోను విద్యార్థులంతా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బాలసదనం ఇన్‌చార్జి బి. హేమలత, మేట్రిన్ సీహెచ్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేవతి హత్య కేసు నిందితునిపై చర్య తీసుకోవాలి

ఆరో వర్ధంతి సభలో తల్లిదండ్రుల వినతి

మాకవరపాలెం: మండలంలోని తామరం గ్రామానికి చెందిన కంచు రేవతి హత్యకు గురై మంగళవారం నాటికి ఆరు సంవత్సారాలు పూర్తయినా నిందితుడిపై చర్య తీసుకోలేదని రేవతి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తామరం గ్రామంలో రేవతి ఆరవ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు అప్పారావు, వరలక్ష్మి మాట్లాడుతూ తమ కుమార్తె రేవతి 2011 ఆగస్టు 15న రోజున కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన శేషపు సంతోష్ కుమార్ అనే వ్యక్తి చేతిలో హత్యకు గురైందన్నారు. ఇటీవల కిడ్నాప్ కేసులో కూడా ంతోష్‌పై కేసు నమోదైందని చెప్పారు. ఇదే వ్యక్తి మరో ముగ్గురు అమ్మాయిలను మోసం చేసి దర్జాగా బయట తిరుగుతున్నాడని ఆరోపించారు. రెండు నెలలో న్యాయం చేయకపోతే నర్సీపట్నం ఆర్‌డీవో కార్యలయం ఎదుట నిరవదిక నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కె.నూకినాయుడు, గొంతిన హరిబాబు, నాయుడు, అప్పారావు, మహిళలు పాల్గొన్నారు.

సమాజం కోసం ఆలోచించడం ఆనందదాయకం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ అనిత


రామారావు దంపతులను సత్కరిస్తున్న అనిత

నర్సీపట్నం టౌన్: సమాజం కోసం ఆలోచించేవారు కొందరే ఉంటారని, అటువంటి వారిలో నర్సీపట్నానికి చెందిన కొప్పర్తి రామారావు ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత కొప్పర్తి రామారావు ఒకరని మున్సిపల్ ఛైర్‌పర్సన్ చింతకాయల అనిత అన్నారు. బలిఘట్టం శ్మశాన వాటికి అభివృద్ధికి రూ.5లక్షలు విరాళంగా ఇచ్చి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో కొప్పర్తి రామారావు దంపతులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. శ్మశానవాటికకు వచ్చేవారు స్నానాలు చేయడానికి వీలుగా రూ.లక్షతో షవర్‌బాత్‌లు ఏర్పాటు చేసిన దివంగత కాంట్రాక్టర్ దాడి రాజు తనయుడు, కోఆప్షన్ సభ్యుడు దాడి సత్యరామకృష్ణ మాతృమూర్తి దాడిసత్యవతిని సైతం సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పురపాలక సంఘంలో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన 14 మంది రెగ్యూలర్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ సన్యాసిపాత్రుడు, కమిషనర్ జె.సురేంద్ర, డీఈ కామేశ్వరరావు, ఏఈ శ్రీహరి, కౌన్సిలర్‌లు చెరుకూరి సత్యనారాయణ, రుత్తల కృష్ణ, రావాడనాయుడు, రమణమ్మ పాల్గొన్నారు.

పాయకరావుపేట మండలం ఫోన్ నెంబర్లు

పాయకరావుపేట పోలీస్ స్టేషన్	: 08854 254044
ఎంపీడీవో కార్యాలయం	: 9441953611
తహసీల్దార్ కార్యాలయం	: 9441836336
వెలుగు ఏపీఎం	: 9866074067

సినిమా గైడ్

గౌతమ్ : లై
సూర్యమహల్ : జయ జానకి నాయక
సాయిమహల్ : నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీ (ఏసీ) : ఫిదా

ముమ్వన్నెల జెండా... ఎగిరింది నింగి నిండా

పాయకరావుపేట/నక్కపల్లి/ ఎస్.రాయవరం/కోటవురట్ల : పాయకరావుపేట నియోజకవర్గంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ముమ్వన్నెల జెండా రెపరెపలాడాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అల్లాడ శివకుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు, ఎంఈఓ కె.ఎన్.గాంధీ, ఈఓపీఆర్డీ పి.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. పాయకరావుపేట పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ ధనిశెట్టి నాగమణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటి యశోద, బాబూరావు, పంచాయతీ కార్యదర్శి ఎం.వి.ఎస్.లవరాజు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయం ఆవరణలో సర్పంచ్ ధనిశెట్టి నాగమణి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి తిరుమలకుమారి పాలొన్నారు. తాండవ షుగర్స్‌లో చైర్మన్ సుర్ల లోవరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ వి.సన్యాసినాయుడు, పలువురు డైరెక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బాబూరావు జెండా వందనం చేసి విద్యార్థులకు స్వీట్లు పంచారు.

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు చిక్కాల రామారావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక పాత హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు కొసిరెడ్డి వెంకటలక్ష్మి జెండా వందనం చేసి దివ్యాంగులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూత్ నాయకుడు కొసిరెడ్డి రాఖేష్, హెచ్ఎం అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మండలంలో అన్ని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ


పాయకరావుపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శివకుమార్


తిమ్మాపురం కేజీబీవీలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ వినోద్‌రాజు

పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని పంచాయతీ కార్యాలయాల ఆవరణల్లో సర్పంచ్‌లు జెండా ఆవిష్కరణ చేయగా, పాల్తేరు, ఎస్.నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యుడు చిక్కాల రామారావు జెండా వందనం చేశారు. గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎంపీటీసీ సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నక్కపల్లి తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఎంపీపీ మునపర్తి లావణ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాణీ అమ్మాజీ, ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు, ఈవోఆర్‌డీ పీఎస్ కుమార్, ఎంఈవో డీవీడీ ప్రసాద్, మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ బాబ్జీ రాజు పాల్గొన్నారు. నక్కపల్లి కేజీబీవీలో ప్రత్యేకాధికారి విమలాదేవి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు కొండబాబు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. టీడీపీ నాయకులు డి. శివ, శ్రీనివాసరావు, సత్తిబాబు, తోలేటి శ్రీను పాల్గొన్నారు. చినదొడ్డిగల్లు, గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలత్లో కూడా జడ్పీ కోఆప్షన్ సభ్యుడు కొండబాబు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కురందాసు నూకరాజు, హెచ్ఎం భవానీ, సర్పంచ్‌లు వెలగా శ్రీను, నల్లల లక్ష్మీకుమారి, వైస్ ఎంపీపీ వైబోయిన రమణ పాల్గొన్నారు. నక్కపల్లి, జానకయ్యపేట జడ్పీ హైస్కూల్‌లో జడ్పీటీసీ సభ్యుడు రాగిని వెంకట రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నక్కపల్లి గ్రంథాలయం, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వెంకటలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వీసం దేవి, శేషారత్నం పాల్గొన్నారు. నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సింహాచలం, గురుకులంలో ప్రిన్సిపాల్ రుత్తల రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఉద్దండపురంహైస్కూల్‌లో హెచ్ఎం కోడి శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ పొడగట్ల రమణ, మాజీ సర్పంచ్ పేకేటి రాజారావు పాల్గొన్నారు. ఉపమాక ఎలిమెంటరీ స్కూల్, పంచాయతీ కార్యాలయం, గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎంపీటీసీ సభ్యుడు కొప్పిశెట్టి హరిబాబు పతాకాన్ని ఆవిష్కరించారు. అయ్యన్నపాలెం గ్రామంలో హెచ్ఎం డీవీఎస్ రావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. గొడిచెర్ల ప్రాథమిక పాఠశాలలో వైస్ ఎంపీపీ వైబోయిన రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. న్యాయంపూడి, డీఎల్‌పురం, దేవవరం, జానకయ్యపేట, చినతీనార్ల, బంగారమ్మపేట, ఉద్దండపురం, గొడిచెర్ల పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు ఆకేటి గోవిందరావు, గింజాల లక్ష్మణరావు, దేవర సత్యనారాయణ, కురందాసు నూకరాజు, ఎరుపిల్లి శ్రీనివాసరావు, కొవిరి మసేనమ్మ, పొడగట్ల రమణ, లక్ష్మీకుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. నక్కపల్లి 30 పడకల ఆస్పత్రిలో వైద్యాధికారి పూర్ణచంద్రరావు, గొడిచెర్ల పీహెచ్‌సీలో డాక్టర్ మురళీకృష్ణారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

కోటవురట్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అయ్యపురెడ్డి వరహాలమ్మ జెండాను ఆవిష్కరిచారు. అనంతరం వికలాంగులకు పరికరాలు పంపిణీ చేశారు. కస్తూర్బా విద్యాలయం, స్థానిక బాలికోన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు వంతర వెంకటలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. పోలీసుస్టేషన్‌లో రూరల్ సీఐ రేవతమ్మ జెండా ఆవిష్కరించి వివిధ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. తహసీల్థార్ కార్యాలయం వద్ద తహసీల్థార్ ఎం.ఎ.శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. జల్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ లాలం పద్మావతి ఎగుర వేశారు.

ఎస్.రాయవరం తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం సహా పెట్టు గోళ్లపల్లి ప్రాథమిక పాఠశాల, తిమ్మాపురం కేజీబీవీ స్కూల్‌లో త్రివర్ణ పతాకాలను ఎంపీపీ వినోద్‌రాజు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ ప్రత్యేకాధికారి చంద్రకళ, తహసీల్దార్ చిరంజీవి పడాల్, ఎంపీడీవో డీడీ స్వరూపారాణి, జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు మాతా గుర్నాధరావు తదితరులు పాల్గొన్నారు. దార్లపూడి, గుడివాడ, వెంకటాపురం, కర్రివానిపాలెం, చినగుమ్ములూరు పంచాయతీ కార్యాలయాల వద్ద గరగ చిన్నబ్బాయి, సర్పంచ్‌లు నల్లపురాజు వెంకట్రాజు, అమలకంటి పాపారావు, పినపాత్రుని సూర్యనారాయణ, కాకర ప్రసాద్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. తిమ్మాపురం, ధర్మవరం, పెనుగొల్లు, ఎస్.రాయవరంలో సర్పంచ్‌లు వంగలపూడి సూర్యలక్ష్మి, వెదుళ్ల బంగారి, కొల్లు వరలక్ష్మి, ఆదిమూర్తి పతాకాన్ని ఎగురవేశారు.


నక్కపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు కొండబాబు


జెండాను ఆవిష్కరిస్తున్న పాయకరావుపేట జడ్పీటీసీ సభ్యుడు రామారావు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ రేవతమ్మ

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

పాయకరావుపేట : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని పాత హరిజనవాడ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను ఎంఆర్‌పీఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సలికే గోవింద, చింతాడ నాగేశ్వరరావు, తుమ్మలపల్లి లక్ష్మణరావు, కుమార్, ఇండుగపల్లి తాతబ్బాయి తదితరులు వంద మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చెల్లారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఇద్దరు ఉద్యోగులకు సేవా పురస్కారాలు

పాయకరావుపేట : ఈ ఏడాది పాయకరావుపేట మండల పరిషత్ కార్యాలయానికి చెందిన ఇద్దరు ఉద్యోగులు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. మంగళవారం నర్సీపట్నంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో కేశవరం పంచాయతీ కార్యదర్శి వై.వి.సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి.జె.లక్ష్మణరావులకు నర్సీపట్నం ఆర్‌డీఓ కె.సూర్యారావు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్న సత్యనారాయణ, లక్ష్మణరావులకు ఎంపీపీ అల్లాడ శివకుమార్, జడ్పీటీసీ సభ్యుడు చిక్కాల రామారావు, ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు అభినందించారు.

సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - నేనే రాజు నేనే మంత్రి
తులసీ చిత్రమందిర్ - నిన్నుకోరి
పరమేశ్వరి - పటేల్...సార్



హరి భజనలు చేస్తున్న మహిళలు (ఇన్‌సెట్లో) శ్రీకృష్ణుడి విగ్రహం



చిటికెల భజన చేస్తున్న మహిళలు

భక్తి పరవశంతో పులకించిన పల్లెలు

ఎలమంచిలిరూరల్: మండలంలోని పద్మనాభరాజు పేట, బయ్యవరం గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అన్నా-చెల్లెల ధార్మిక సమితి ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్తమొగ్గా సీతారామయ్య ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం తెల్లవారుజామున 4గంటల నుంచి మేలుకొలుపు, మంగళవాయిద్యాలు,సీతారామయ్యలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత పీఎన్ఆర్‌పేట, బయ్యవరం గ్రామాలకు చెందిన కనకమహాలక్ష్మి, పార్వతీదేవి, కృష్ణ పరమాత్మ, రామదండు బృందాలకు చెందిన మహిళలు భజనలు చేశారు. అలాగే రెండు గ్రామాల్లో శ్రీవారి నగర సంకీర్తన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొగ్గా సీతా రామయ్య, వైస్ ఎంపీపీ గొన్నబత్తుల నాగేశ్వరరావు, సర్పంచ్ గెంజి శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నేత ఎడ్ల నారాయణరావు, పాల్గొన్నారు. విశాఖకు చెందిన రామకృష్ణానంద శ్రీకృష్ణుడి లీలలుపై ఇచ్చిన ఆధ్యాత్మిక ఉపన్యాసంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. రామకృష్ణానంద ఇచ్చిన ఉపన్యాసం భక్తులను కదలకుండా కట్టిపడేసింది. మధ్యాహ్నం అన్న- చెల్లెలు స్మృతి మందిరానికి చెందిన ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సాయంత్రం 4 గంటల నుంచి ఉట్టి సంబరాన్ని నిర్వహించారు. ఉట్టి కొట్టిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించడంతో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన యువకులు ఉట్టి కొట్టే కర్యాక్రమంలో పాల్గొని నువ్వానేనా అన్నట్టు పోటీ పడ్డారు. తరువాత ఉట్టికొట్టిన విజేతలకు వ్యాపారవేత్త మొగ్గా సీతారామయ్య బహుమతులు అందించారు.

కొలువు తీరిన కృష్ణయ్యలు

మునగపాక : కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని నారాయుడుపాలెం, గొల్లలపాలెం, వాడ్రాపల్లి, గొల్లపేట, ఒంపోలు, రామగిరి, జగ్గయ్యపేట అగ్రహారం, మునగపాక గ్రామాల్లో శ్రీకృష్ణుని విగ్రహాలు కొలువుతీరాయి. సోమవారం రాత్రి విగ్రహాలు ఏర్పాటు చేసి వేడుకలను ప్రారంభించారు. మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మునగపాక సంతబయలు వద్ద చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో యాదవ నాయకులు సబ్బి శ్రీనివాసరావు, అప్పలరాజు, చందనాటి శ్రీను, కొయ్య రాము, కొయ్యపరాలు పాల్గొన్నారు.

సీతారామ ఆలయంలో

ఎలమంచిలి : పట్టణంలోని కొత్తపేట సీతారామ ఆలయంలో మంగళవారం సాయంత్రం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఆలయంలో పెద్దలు, పండితుల సమక్షంలో సంకీర్తనా కార్యక్రమాలతో పాటు చిన్నారుల వేషధారణలతో వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి సంబరం ఆద్యంతం అలరించాయి. సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఉట్టి కొట్టే సంబరాలు నిర్వహించారు. ఇందులో చిన్నారులు కూడా పోటీ పడిన వైనం ప్రత్యేక ఆకర్షణగా నిలించింది.సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన చిన్నారులను పలువురు అభినందించారు.

మహనీయుల బాటలో నడుద్దాం

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

అచ్యుతాపురం : ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక గురుకుల బాలికల పాఠశాల, కస్తూర్బా, జిల్లా పరిషత్ పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచే సేవా భావాన్ని అలవరచుకోవాలన్నారు. సమర యోధులు చేసిన త్యాగాలను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడాలన్నారు. అలాగే పూడిమడక పంచాయతీ కార్యాలయం, ఉన్నత పాఠశాలల్లో సర్పంచ్ మేరుగు కొండమ్మ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ శ్రీనివాసరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై దీనబంధు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసీల్దార్ రవికుమార్, కైట్స్ విద్యా విహార్‌లో లాలం భాస్కరరావు, ప్రశాంతి పాలిటెక్నిక్ వద్ద అనకాపల్లి ఏఎంఏఎల్ విశ్రాంత ప్రిన్సిపల్ ఈశ్వరరావు, దోసూరు ఉన్నత పాఠశాలలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు రాజాన రమేష్‌కుమార్, పూడిమడక మెరైన్ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ఆనంద్, బీజేపీ కార్యాలయం వద్ద రాజాన సన్యాసి నాయుడు, దిబ్బపాలెంలో సర్పంచ్ లక్ష్మీ భవాని పతాకావిష్కరణ చేశారు. దోసూరు ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య కాలం నాటి చిత్ర ప్రదర్శన పలువురికి ఆకట్టుకుంది. అలాగే ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



దోసూరు ప్రాథమిక పాఠశాలలో ఫొటో ఎగ్జిబిషన్



అచ్యుతాపురం గురుకుల పాఠశాలలో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల



పీఎన్ఆర్‌పేట, బయ్యవరం ప్రాథమికోన్నత పాఠశాలలో జెండా ఎగరవేస్తున్న వైస్ ఎంపీపీ నాగేశ్వరరావు



అచ్యుతాపురం జంక్షన్‌లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎస్ఐ దీనబంధు



ఎంపీడీవో కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న మునగపాక ఎంపీపీ మంజు, అధికారులు



మాట్లాడుతున్న లాలం భాస్కరరావు

వినూత్న బోధనతోనే సత్ఫలితాలు

అచ్యుతాపురం రూరల్: విద్యా సంస్థలు కేవలం వ్యాపారం కోసం కాకుండా నాణ్యమైన విద్య అందించాలని టీడీపీ రాష్ట్ర నాయకుడు లాలం భాస్కరరావు సూచించారు. మంగళవారం ఆయన కైట్స్ విద్యా విహార్ పాఠశాల వార్షికోత్సవంతో మాట్లాడారు. ఉపాధ్యాయులు దైవంతో సమానమని, వారు తప్పు చేయకూడదని హితవు పలికారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మేఘాలయ హోటల్ యజమాని సురేష్‌బాబు, టీఎఫ్ సినిమా దర్శకుడు జగదీష్, ఎంపీపీ శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, కరస్పాండెంట్‌లు చిరంజీవి, గణేష్, రెడ్డి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి ఆటో యూనియన్ కార్యాలయం ప్రారంభం




కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ కుమార్‌స్వామి

రాంబిల్లి : మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని ఎస్ఐ కుమార్‌స్వామి సూచించారు. మంగళవారం ఆయన రాంబిల్లిలో కనకదుర్గ ఆటో యూనియన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల ఆటో డ్రైవర్లు గౌవరభావంతో మెలుగుతూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు. జంక్షన్‌లో కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు పప్పల బాబూరావు, వైస్ ప్రెసిడెంట్ కర్రి ప్రసాద్, సెక్రటరీ పి .పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమ శిక్షణ అవసరం

రాంబిల్లి : విద్యార్థులకు క్రమ శిక్షణ అవసరమని ఎంపీపీ కె. అనిత అన్నారు. మంగళవారం ఆమె రాంబిల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యాలయం నుంచి నూజువీడులో ట్రిబుల్ ఐటీకి ఎంపికైన దేవికి ప్రోత్సాహక బహుమతి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ భవితకు పునాదులు నేటి విద్యార్థులేనని చెప్పారు. విద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆదిమహేశ్వరావు, ఎస్ఐ కుమార్‌స్వామి, పాఠశాల ప్రత్యేకాధికారిణి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

30 మంది యువకుల రక్తదానం



అచ్యుతాపురం రూరల్ : మండలంలోని కొండకర్ల అంద లాపల్లి యువకులు పలువురికి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం వారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు అనకాపల్లి ఎన్‌టీఆర్ వైద్యాలయం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు రక్తదానం చేశారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.

గణపర్తి ఉన్నత పాఠశాల దత్తత

మునగపాక : గణపర్తి ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుని పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు తన సొంత నిధులతో సమకూరుస్తాని చూచుకొండకి చెందిన కొయిలాడ సూరిబాబు స్పష్టం చేశారు. గణపర్తి ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఈ ప్రకటన చేశారు. సర్పంచ్ కర్రి జయలక్ష్మి, ఎంపీటీసీ మారిశెట్టి కనక రామలక్ష్మి, హెచ్ఎం కామేశ్వరరావు సమక్షంలో ఈ ప్రకటన చేయడంతో పలువురు హర్షం ప్రకటించారు.

స్వాతంత్ర్యం మహనీయుల త్యాగఫలం

ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పీలా
వాడవాడలా రెపరెపలాడిన మువ్వెన్నల జెండా

అనకాపల్లిటౌన్: మహనీయులు త్యాగాలు చేయడం వల్లే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలు అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వీరు జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ షేక్ సుభాని, అధికారులు, తెలుగుదేశంపార్టీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు,మళ్ల సురేంద్ర, ముత్తంశెట్టి మహేష్, తాడి రామకృష్ణ, గుత్తా ప్రభాకర్‌చౌదరి, వైద్యులు కె.వి. సత్యవతి, కె.కె.వి.ఎ. నారాయణరావు పాల్గొన్నారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఎన్టీఆర్ వైద్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలలో ఎమ్మెల్యే పీలా త్రివర్ణ పతాకం ఎగురవేసి మిఠాయిలు పంచారు. పట్టణ పోలీస్‌స్టేషన్, డీఎస్పీ కార్యాలయం, రూరల్ పోలీస్‌స్టేషన్‌లలో డీఎస్పీ కె.వి. రమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు. రైల్వేస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి పి.వెంకటరమణ, స్టేషన్ సూపరింటెండెంట్ కొమ్మిశెట్టి పార్థసారథిలు జెండా ఎగురవేశారు.

వర్తక సంఘం వద్ద సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొండ శరత్‌కుమార్, కొణతాల లక్ష్మీ నారాయణలు జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బెల్లం వర్తకులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జంక్షన్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోలపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, కొణతాల అప్పలరాజు పాల్గొన్నారు. డీసీఎంఎస్ కార్యాలయంలో చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. బీఎం రామ్మోహనరావు పాల్గొన్నారు. కోర్టు హాల్ సముదాయంలో జిల్లా పదవ అదనపు న్యాయమూర్తి బీబీ నాగేంద్రరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. నెహ్రూచౌక్ బస్టాప్ వద్ద జనసేన నాయకులు మళ్ల శ్రీను, శ్రీరామదాసు గోవిందరావు, అప్పికొండ గణేష్ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ప్రశాంతినికేతన్ ఎంవీవీఎస్ మూర్తి ఇంగ్లీషుమీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ డీవీ శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాలకృష్ణ బస్టాప్, నాయిబ్రాహ్మణ సేవా సంఘం భవనం, రింగురోడ్డు ఆటోస్టాండ్, కస్పావీధిలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్ జాతీయ జెండాను ఎగురవేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట సబ్‌రిజిస్ట్రార్ ఎం.పురుషోత్తం జాతీయ జెండాను ఎగురవేశారు. నారాయణ హైస్కూల్‌లో జెండా పండుగ కార్యక్రమం జరిగింది. పోస్టల్ కార్యాలయంలో సూపరింటెండెంట్ కెఎల్ నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో సబ్‌జైలులో ఖైదీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వివేకానంద హాల్ వద్ద వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన జెండా పండుగలో డాక్టర్ కె.విష్ణుమూర్తి, డాక్టర్ కేవి సత్యవతి, సాయికుల్వంత్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కామరాజు పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నేతల కోసం విద్యార్థులకు వివరించారు. జార్జిక్లబ్‌లో పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్ జాతీయజెండా ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. కొణతాల మురళీకృష్ణ, మళ్ల సూరిబాబు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీఐ వి.రవికుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్ఐలు శ్రీనివాసరావు, శాంతకుమారి పాల్గొన్నారు.మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే పీలా, చైర్మన్ కాయల మురళీధర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యదర్శి బి.రవికుమార్‌పాల్గొన్నారు. ఆర్టీసీ డిపో ఆవరణలో డీఎం వి.ప్రవీణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అమరేంద్ర త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక పూడిమడకరోడ్డులోని వైసీపీ కార్యాలయం వద్ద జరిగిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మందపాటి జానకిరామరాజు, గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, ఒమ్మి రాము, సూరిశెట్టి రమణఅప్పారావు పాల్గొన్నారు.


ఏఎంఏఎల్‌లో ఆకర్షించిన ఎన్‌సీసీ విద్యార్థుల ప్రదర్శన


పట్టణ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న డీఎస్పీ, సీఐలు


ఎన్టీఆర్ జంక్షన్‌లో జెండా ఆవిష్కరణ వేడుకలు


జీవీఎంసీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం


కొత్తూరు సెక్షన్ కార్యాలయం స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఆర్ఈసీఎస్ ఎండీ శ్రీనివాసరావు


డైట్‌లో జెండా ఆవిష్కరించిన అమరేంద్ర

కొత్తూరు ఆర్ఈసీఎస్ సెక్షన్ కార్యాలయం వద్ద...

కొత్తూరు: మండలంలోని కొత్తూరు ఆర్ఈసీఎస్ సెక్షన్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆర్ఈసీఎస్ ఎండీ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడిశెట్టి రాధ, టీడీపీ గ్రామ నాయకుడు మేడిశెట్టి నూకరాజు, ఏఈ వీరేంద్ర, లైన్‌మేన్లు పాల్గొన్నారు. ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల అధ్యక్షుడు శరగడం నాగేశ్వరరావు, కరస్పాండెంట్ పూసర్ల సునీల్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబులు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఎన్‌సీసీ కేడెట్‌లు చేసిన పలు ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు దాడి జగదీశ్వరరావు,ఏఎస్ఎన్ మూర్తి, కె.కొండలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆస్క ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ కొణతాల బాల సుబ్రమణ్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తమ్మన రఘుబాబు, ప్రిన్సిపాల్ వసంత రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. కూండ్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు పల్లేల గంగాభవాని జెండాను ఎగురవేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు పచ్చికూర రాము, గ్రామ సర్పంచ్ సేనాపతి స్వరూప, ఎంపీటీసీ సభ్యుడు నందారపు సూరిబాబు, హెచ్ఎం విజయ వికాసిని, స్కూల్ కమిటీ చైర్మన్ వెదుర్ల నూకరాజు పాల్గొన్నారు. కల్యాణగిరిపై వేంచేసియున్న కనకదుర్గ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మేడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు బోయిన నాగేశ్వరరావు, కోరుకొండ సాంబశివరావు, అప్పారావు, మళ్ళ భోగలింగం పాల్గొన్నారు. మేడిశెట్టి రాధ, నంబారి శ్రీను, కోరాడ నూకరత్నం, రేఖా అమ్మాజీ, దాడి కమలాదేవి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా జెండా పండగ

అనకాపల్లి రూరల్: భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొణతాల వెంకటసావిత్రి, జీవీఎంసీ విలీన గ్రామం ఎరుకువానిపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు.ఎంఈవో డి.దివాకర్, కసిరెడ్డి సత్యనారాయణ, సిరసపల్లి సన్యాసిరావు, గోవింద పాల్గొన్నారు. కొండుపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఎంపీటీసీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శెట్టి వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. మారేడుపూడి ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ రేబాక ప్రసాద్ జెండాను ఎగురవేశారు. హెచ్ఎం యర్రా చక్రవర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సీతానగరంలో గ్రామ సర్పంచ్ గంగుపాం రామలక్ష్మి పంచాయతీ కార్యాలయంవద్ద జెండాను ఎగురవేశారు. రేబాకలో రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్‌వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాచేసి పేదలకు చిక్సిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మామిడి చిన్నారావు, పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే సీపీఐ కార్యాలయంవద్ద పార్టీ నాయకులు సాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అన్ని పంచాయతీ కార్యాలయాలవద్ద, ప్రభుత్వ పాఠశాలల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కాఫీ తోటలతో ఆర్థికంగా బలపడాలి

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

3,021 ఎకరాల్లో నాటిన కాఫీ మొక్కలు

పాడేరు: కాఫీ తోటల పెంపకం ద్వారా గిరిజనులు ఆర్థికంగా బలపడాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి ఆకాంక్షించారు. సామూహిక కాఫీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం వంతాడపల్లి పంచాయతీ కోట్లగరువు ప్రాంతంలో పీవో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కాఫీ మొక్కలు నాటి, వాటికి నీరు పోశారు. అనంతరం గిరిజన రైతులతో పీవో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న కాఫీ మొక్కలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాటిని సంరక్షించుకుని చక్కని ఆదాయం పొందేందుకు కృషి చేయాలన్నారు. మొక్కల సంరక్షణకు అవసరమైన సలహాలు, సూచనలు కాఫీ విభాగం అధికారులు, సిబ్బంది అందిస్తారని, గిరిజన రైతులు ప్రత్యేక శ్రద్ధ కనబరచి తోటలను పెంచుకుంటే సరిపోతుందని పీవో సూచించారు. ఉద్యమ స్ఫూర్తితో కాఫీ మొక్కలను నాటించాలనే లక్ష్యంతోనే సామూహిక మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ కాఫీ ఏడీ రాధాకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, సబ్ అసిస్టెంట్ అప్పలనాయుడు, లైజన్ వర్కర్లు, గిరిజన రైతులు పాల్గొన్నారు.




కాఫీ మొక్క నాటి నీరు పోస్తున్న ఐటీడీఏ పీవో... గిరిజన రైతులకు సూచనలు ఇస్తున్న పీవో రవి పట్టన్‌శెట్టి

3,021 ఎకరాల్లో కాఫీ మొక్కలు

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఏజెన్సీలోని 11 మండలాల పరిధిలో మంగళవారం 3,021 ఎకరాల్లో సామూహికంగా కాఫీ మొక్కలను నాటించామని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి చెప్పారు. కాఫీ విభాగం అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులకు ఈ బాధ్యతలు అప్పగించామన్నారు. అనంతగిరి మండలంలో 264 ఎకరాల్లో, అరకులోయలో 396, డుంబ్రిగుడలో 274, హుకుంపేటలో 220, పెదబయలులో 252, ముంచంగిపుట్టులో 202, పాడేరులో 302, జి.మాడుగులలో 272, చింతపల్లిలో 275, జీకే వీధిలో 284, కొయ్యూరు మండలంలో 280 ఎకరాల్లో కాఫీ మొక్కలను నాటించినట్టు పీవో వివరించారు.



అవార్డును అందజేస్తున్న శాస్త్రవేత్త దేశగిరి శేఖర్

ఆర్ఏఆర్ఎస్ ఉద్యోగులకు ప్రతిభా అవార్డులు

చింతపల్లి: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి చెందిన ఇద్దరు ఉద్యోగులకు ఉత్తమ ప్రతిభా అవార్డులను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం సీనియర్ అసిస్టెంట్ నాగులపల్లి నాగరాజు, ఆఫీస్ సబార్డినేట్ గెమ్మెల రామన్నలకు శాస్త్రవేత్త దేశగిరి శేఖర్ ఈ అవార్డులను అందించారు. అలాగే చింతపల్లి ఎన్ఆర్ఈజీఎస్‌లో పనిచేస్తున్న వీఆర్పీ కొర్ర చిలకమ్మకు మండల స్థాయి ప్రతిభా అవార్డును ఎంపీపీ మచ్చమ్మ, ఎంపీడీవో కె.భాగ్యారావు, ఏపీడీ రవీంద్రనాథ్, ఏపీవో లక్ష్మీనారాయణ ప్రదానం చేశారు.

పెదపైపులో అన్న సమారాధన

చింతపల్లి: పట్టణంలోని పెదపైపువీధిలో కృష్ణాష్టమి పురష్కరించుకుని మంగళవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సర్పంచ్ సాగిన దేవుడమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు, ఉప సర్పంచ్ నూరు, ఉపాధ్యాయ సంఘం నాయకుడు సాగిన వీరన్న పడాల్ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు.

మలేరియా బాధితురాలికి వైద్య సేవలు

పాడేరు రూరల్: జ్వరంతో ఏరియా ఆస్పత్రికి వచ్చిన మహిళ మలేరియాతో బాధ పడుతున్నట్టు వైద్యులు గుర్తించారు. దీంతో ఆస్పత్రిలోనే ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. మండలంలోని బొర్రగొంది గ్రామానికి చెందిన కొర్రా వరలక్ష్మి(32) వారం రోజులుగా జ్వరంతో బాధ పడడంతో పరిస్థితి విషమంగా మారింది. దీంతో కుటుంబ సభ్యులు మంగళవారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యాధికారి వి.మోహనరావు వైద్య పరీక్షలు చేపట్టి మలేరియా ఉన్నట్టు నిర్ధారించారు.

జెన్‌కో కాంట్రాక్టు కార్మికుల సమ్మె నోటీసు

సీలేరు: ప్రభుత్వం ఒప్పంద కార్మికులపై నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సమ్మె చేయనున్నట్టు కార్మిక సంఘ నాయకులు పి.వరహాలు, బి.లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు ఈ నెల 16న జెన్‌కో ఎండీకి సమ్మె నోటీసు ఇస్తామని చెప్పారు. కార్మికులంతా సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

మూర్ఛ వ్యాధితో యువకుడి మృతి

కొయ్యూరు: సురేంద్రపాలెం గ్రామానికి చెందిన ఈరోజు చిన్న(25) మూర్ఛ వ్యాధితో మంగళవారం మరణించాడు. వరి పొలానికి గట్లు వేస్తుండగా చిన్న మూర్ఛ వచ్చి కుప్పకూలాడు. అతన్ని ఎవ్వరూ గుర్తించకపోవడంతో బురదలో కొట్టుమిట్టాడుతూ ప్రాణాలు వదిలాడు. చిన్న ఇంటికి చేరకపోవడంతో కుటుంబీకులు పొలానికి వెళ్లి చూడగా నిర్జీవంగా ఉన్నారు. దీంతో వారు భోరున విలపించారు.

ట్రిపుల్ ఐటీకి కొత్తవలస పాఠశాల విద్యార్థి ఎంపిక

అనంతగిరి: కొత్తవలస గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థి కిల్లో వెంకటమూర్తి నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు బందలుప్పి వివేక్ తెలిపారు. టోకూరు పంచాయతీ ములియగుడ గ్రామానికి చెందిన వెంకటమూర్తి పదో తరగతి పరీక్షల్లో 8.7 పాయింట్లతో మండలంలో మొదటి స్థానంలో నిలిచాడని చెప్పారు. వెంకటమూర్తికి ట్రిపుల్ ఐటీలో సీటు రావడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

108లో ప్రసవం

డుంబ్రిగుడ: కంఢ్రూం పంచాయతీకి చెందిన వంతాల తులావతి 108 వాహనంలో పండ్డంటి బిడ్డను జన్మనిచ్చింది. 108 సిబ్బంది అప్పలనాయుడు, వీర్రాజు అందించిన వివరాల ప్రకారం... ఉరిటి నొప్పులతో బాధపడుతున్న తులావతిని స్థానిక పీహెచ్‌సీకి తరలించేందుకు కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌ను ఫోన్ చేయగా , అంబులెన్స్ మొదట స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అయితే పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో అక్కడ నుంచి అరకులోయ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ సైతం ప్రసవం చేయలేని పరిస్థితిలో విశాఖ కేజీహెచ్‌సీలో తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో విశాఖ కేజీహెచ్‌కు తరలిస్తుండడంతో మార్గమధ్యంలోని కొత్తూరు వద్ద 108 వాహనంలో మగ శిశువును జన్మనిచ్చింది.

లక్ష్య సాధనకు పట్టుదలతో చదవండి

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు: గిరిజన విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టదలతో చదవాలని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి సూచించారు. పదో తరగతిలో చక్కని ప్రతిభ కనబరిచి మంచి గ్రేడులు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పదో తరగతిలో మంచి గ్రేడు సాధించిన కొయ్యూరు మండలం వైఎన్.పాకలు ఆశ్రమ పాఠశాల విద్యార్థిని సుర్ల గంగా భవానీ(9.0 గేడు), పొత్తూరు ఇందిర(8.8), జీకే వీధి ఆశ్రమ పాఠశాలకు చెందిన పాడి భవానీ(9.0), జీకే వీధి మండలం జర్రెల ఆశ్రమ పాఠశాలకు చెందిన వంచెర్ల భాస్కరరావు(9.0), పెదబయలు మంలడం సీకరి ఆశ్రమ పాఠశాలకు చెందిన చంటిబాబు(8.5), కొయ్యూరు గురుకుల పాఠశాలకు చెందిన ఎస్.శివదుర్గాప్రసాద్(8.5), జీకే వీధి గురుకుల పాఠశాలకు చెందిన పి.విజయకుమార్(8.8), అరకులోయ గురుకుల పాఠశాలకు చెందిన జానకి(8.2), పాడేరు గురుకుల పాఠశాలకు చెందిన ఎస్.కవిత(8.0)లకు పీవో రవి పట్టన్‌శెట్టి జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు విజయకుమార్, మాజీ మంత్రి మణికుమారి, టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి కవెర్ల పద్మ పాల్గొన్నారు.



టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపిక అందిస్తున్న పీవో

అన్ని రంగాల్లోనూ ప్రతిభ చూపాలి

పాడేరు ఎమ్మెల్యే ఈశ్వరి

చింతపల్లి: విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ఉత్తమ ప్రతిభ చూపాలని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతి ప్రదాన కార్యక్రమం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గోవిందరావు అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి వెంట ఆదివాసీలు అండగా ఉంటూ ప్రధాన భూమిక పోషించారని అన్నారు. అదే మాదిరిగా గిరిజన విద్యార్థులు దేశ అభివృద్ధికి వివిధ రంగాల్లో సేవ చేయాలన్నారు. విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఏ రంగంలో స్థిరపడినా దేశ సేవకు తపించాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల బోధనలను ఆచరిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పద్మకుమారి, లంబసింగి సర్పంచ్ కొర్ర రఘునాథ్, లంబసింగి, జర్రెల ఎంపీటీసీ సభ్యులు రమణమ్మ, జగ్గమ్మ, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోతురాజు బాలయ్య, ముక్కలి గణేశ్వరరావు, కె.వీరన్నపడాల్ పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే

రక్తదానానికి యువత ముందుకు రావాలి

ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు

కె.కోటపాడు : రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఏపీ జన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ చైర్మన్ పైలా ప్రసాదరావు అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యాన ఎన్‌టీఆర్ ట్రస్ట్ నేతృత్వంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం వలన అనారోగ్యం బారిన పడిన వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తదానానికి మించిన సేవా కార్యక్రమం మరోటి ఉండదన్నారు. యువకులు రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. గ్రామాల్లో యువజన సంఘాల ప్రతినిధులు, యువకులు స్వచ్ఛంద సంస్థల సహకారంతో రక్తదాన శిబిరాలను నిర్వహించాలని చెప్పారు. రక్తదాన శిబిరాలకు తమ ఫౌండేషన్ చేయుతనిస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

తమ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రజలు వినియో గించుకోవాలని కోరారు. అనంతరం 75మంది యువకులు రక్తదానం చేశారు. వారికి చైర్మన్ ప్రసాదరావు సర్టిఫికెట్లను అందజేశారు. తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు పైల అమ్మాజీ, పైల ఫౌండేషన్ కో-ఆర్డినేటర్లు గెంజి శ్రీను, జామి బుచ్చిరాజు, మడక శ్రీనివాస్, కోటపాడు భగత్ సింగ్ యువసేన ప్రతినిధులు, పాతవలస శ్రీరామాంజనేయ యువజన సంఘం, రొంగలిరాయుడుపాలెం చైతన్య భారతీ యువజన సేవా సంఘం ప్రతినిధుల పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు



ప్రసాదరావుకు జ్ఞాపికనందజేస్తున్న దృశ్యం

మమ్మల్ని ప్రత్యేకాధికారి అవమానించారు

కేజీబీవీ ఎస్‌వో సుధపై సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుడు మండిపాటు

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్న ప్రజాప్రతినిధులు

కె.కోటపాడు : మండలంలోని కింతాడ శివారు గొల్లలపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారి సుధపై జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ బండారు అరుణకుమారి, ఎంపీటీసీ సభ్యుడు ఒమ్మి వెంకటరావు తెలిపారు. మంగళవారం కేజీబీవీలో జరిగిన స్వాతంత్ర్య దిప వేడుకల్లో ప్రత్యేకాధికారి సుధ తమను ఘోరంగా అవమానించారని తెలిపారు.

తమకు ఆహ్వానం లేకపోయినప్పటికీ తాము పాఠశాలకు వెళితే కనీస గౌరవం కూడా ఇవ్వలేదని సర్పంచ్ అరుణకుమారి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరావు అన్నారు. మర్యాద పూర్వకంగా పాఠశాలలోకి ఆహ్వానించకపోగా పక్క గ్రామమైన కె.కోటపాడు ఎంపీటీసీ సభ్యురాలిని ఆహ్వానించి తమను ఉద్దేశ పూర్వకంగా అవమానించారని ఆవేదన చెందారు. పైగా మిమ్మల్ని ఆహ్వానించాల్సిన అవసరం లేదని ప్రత్యేకాధికారి సుధ సమాధానం చెప్పారని అన్నారు.

మండల పరిషత్ పాఠశాలల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు జెండా ఎగురవేయాలని ప్రభుత్వమే ఆదేశించిందని, అయినా కనీసం తమను పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. తమను అగౌరవ పరచిన ప్రత్యేకాధికాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై తాము కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

పిలిచి మరీ అవమానించారు

ఎం.కోడూరు జడ్పీటీసీ సభ్యుడు మజ్జి రామారావు

హెచ్‌ఎంపై చర్యకు డిమాండ్

మాడుగుల: స్వాతంత్ర్య దిన వేడుకలకు తనను ఓ ప్రజా ప్రతినిధిగా గ్రామంలో గల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పతాకావిష్కరణకు పిలిచినట్టే పిలిచి, తాను వెళ్లకముందే జడ్పీటీసీ సభ్యురాలు గొల్లవిల్లి ప్రభావతితో కార్యక్రమం ముగించి అవమానించారని ఎం.కోడూరు ఎంపీటీసీ సభ్యుడు మజ్జి రామారావు మండిపడ్డారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఏ కార్యక్రమం జరిగిన సర్పంచ్‌తో పాటు అన్ని పార్టీల నాయకులకు ఆహ్వానించాల్సి ఉన్నప్పటికీ, అందుకు విరుద్ధంగా వ్యవహరించారని అన్నారు తనను అవమానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. స్థానిక నాయకులు అప్పాన భాస్కరరావు, వెంకటరమణ, కలిమి రాము తదితరులు పాల్గొన్నారు.


సరస్వతిదేవి విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రభావతి

కోడూరు పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి

జడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి

మాడుగుల: మండలంలోని ఎం.కోడూరు పాఠశాలలో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జడ్పీటీసీ సభ్యురాలు గొల్లవిల్లి ప్రభావతి అన్నారు. తన సొంత నిధులతో తయారు చేయించిన సరస్వతి విగ్రహాన్ని స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా విగ్రహానికి ప్రభావతి పూలమాల వేశారు. అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలతోపాటు తాటిపర్తి, వొమ్మలి, సాగరం కేజీబీవీ పాఠశాలల్లో నిర్వహించి పోటీల్లో విజేతలకు బహుమతుల కొనుగోలుకు ఒక్కో పాఠశాలకు రూ.వెయ్యి వంతున అందజేశారమన్నారు. గొల్లవిల్లి సంజీవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది అప్పలనాయుడు మృతి

దేవరాపల్లి: మండలంలోని పెదనందిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది రావాడ అప్పలనాయుడు (65) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఈయన మరణవార్త తెలుసుకున్న చోడవరం సీనియర్ సివిల్ జడ్జి శివరాంప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రసాద్, పలువురు న్యాయవాదులు తమ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగళవారం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకుడు రావాడ సింహాద్రినాయుడుకు అప్పలనాయుడు సోదరుడు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి తదితరులు అప్పలనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.


పొలాల్లో వరినారు వేస్తున్న రైతులు


నాట్లు వేస్తున్న కూలీలు

ఊరటనిస్తున్న వర్షాలు..

ఊపందుకున్న వరినాట్లు

మాడుగుల రూరల్ : మండలంలో వరినాట్లు ఊపందుకున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున వర్షాలు రైతులకు ఉపకరించాయి. దీంతో మండలంలో పొలంపనులు మరింత ముమ్మరంగా జరుగుతున్నాయి.

జూలై అడపాదడపా కురిసిన వర్షాలకు రైతులు దుక్కులు దున్ని దమ్ములు పట్టి వరి విత్తనాలు చల్లారు. ఆ తరువాత ఆకుఎదిగే సమయానికి సయిన వర్షాలు కురవకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. దీంతో కొంతమేరకే మండలంలో వరినాట్లు పడ్డాయి. సరయిన వర్షాలు కురవక చాలా మంది రైతులు దుక్కులు, దమ్ములు చేపట్టలేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో దుక్కులు, దమ్ములు చేపడుతున్నారు. ట్రాక్టర్లుతో దముృలు పట్టించి ఆకు ఉడుపులు వేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.

కూలీలకు పెరిగిన డిమాండ్

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సుమారుగా 11వేల ఎకరాల్లో వరినాట్లు పడాల్సి ఉంది. ప్రస్తుతం రెండు వేల ఎకరాల్లో వరినాటక్లొ పడ్డాయని మండల వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. ముకుందపురం, ఘాట్ రోడ్డు, ఎం.కోటపాడు, సురవరం, సత్యవరం, వమ్మలి, వీరనారాయణం పలు గ్రామాల్లో వరినాట్లు వేస్తున్నారని చెప్పారు. వర్షాలు పడితే మిగిలిన ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యే పరిస్థితులు నెలకొంటాయని చెప్పారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం వరినాట్లు వేసేందుకు కూలీల కొరత ఎక్కువగా ఉందని, కూలీల డిమాండ్ మేరకు ఆడకూలీలకు రూ 300, మగవాళ్లకి రూ.400 చొప్పున చెల్లించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గిరిజాంబగిరిపై అక్రమంగా కంది సాగు

పట్టించుకోని గ్రామ పంచాయితీ అధికారులు

కుంచించుకుపోయిన రహదారి

బుచ్చెయ్యపేట : వడ్డాది గిరిజాంబగిరి వెనుక ప్రాంతం ఆక్రమ ణలకు గురికావడంతో స్వామి వారి దర్శనానికి వెళ్లే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మెట్ల మీదుగా వెళ్లలేని భక్తులు కొండ వెనుకభాగం నుంచి యాదవ కాలనీ మీదుగా వివిధ వాహనాలపైనా, కాలినడకన చేరుకుంటారు. స్వామి వారి కొండ దిగువ ప్రాంతం సర్వే నెంబరు 41/1లోని గ్రామ కంఠానికి చెందినది. ఈ భూమిని కొంత మంది స్థానికులు ఆక్రమించుకుని దర్జాగా కంది పంట సాగు చేస్తు న్నారు. సాగుతో పాటు పశువుల పాకలు, గడ్డివాములను వేసుకు న్నారు. కొండకు వెళ్లే రహదారిని సైతం వదలేదు. రోడ్డుకు ఇరువైపులా ముళ్ల కంచెలు వేయడంతో 30 అడుగుల రోడ్డు కాస్తా 5 అడుగుల మేర కుంచించుకుపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడు తున్నారు. అదినా పంచాయతీ అధికారులు, పాలకవర్గం స్పందించకపో వడంపై భక్తులతోపాటు స్థానికులు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి కొండ వెనుక భాగంలో ఆక్రమణలు తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని పలువురు కోరుతున్నారు.



కుంచించుకుపోయిన గిరిజాంబగిరి రోడ్డు

ఘనంగా మరిడిమాంబ విగ్రహం ఊరేగింపు

రోలుగుంట: మండలంలోని జె.నాయుడుపాలెంలో మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు మంగళవారం ప్రారంభ మయ్యాయి. గ్రామంలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. అన్న వరం పుణ్యక్షేత్రానికి చెందిన ఆరుగురు పురోహితులు దేవాలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. బుధవారం మరిడిమాంబ విగ్రహ ప్రతిష్ఠ ఉంటుం దని ఉత్సవ కమిటీ ప్రతినిధి కళిరెడ్డి రమణ తెలిపారు. ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే రాజు, గోవాడ షుగర్స్ ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మల్లునాయుడు తది తరులు హాజరవుతారని తెలిపారు.



మరిడిమాంబ అమ్మవారి ఉత్సవ ఊరేగింపు దృశ్యం

విద్యార్థులకు యూనిఫారం పంపిణీ



యూనిఫారం పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ, ఛైర్మన్

రోలుగుంట : మండలంలోని గుండు బాడు పంచాయతీ గుర్రాలపాలెం ఎంపీపీ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు పా ఠశాల ఛైర్మన్ కోడి అప్పారావు తన సొంత నిధులతో సమకూర్చిన యూనిఫారాన్ని మంగళవారం పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేలా ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్యాబోధన జరుగుతోందని వైస్ ఎంపీపీ పరిశం లోవరాజు అన్నారు.

శ్రీనివాస్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



రోలుగుంట : మండల పరిషత్ కార్యాలయంలో జూని యర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వ హిస్తున్న శ్రీనువాస్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. ఈ మేరకు నర్సీపట్నంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నర్సీ పట్నం ఆర్డీవో కె.సూర్యారావు చేతుల మీదగా ఈ అవార్డు అందుకున్నారు. 2016-17 సంవ త్సరానికి గాను ఉత్తమ సేవలు అందించినందుకు ఈ అవార్డు లబించింది. ఈ సందర్భంగా ఆయనను ఎంపీడీవో శచీదేవి, ఈవోపీఆర్డీ రామ్మోహన్‌రావు, ఎంపీపీ గండి అరుణ క్రాంతి, టీడీపీ మండల నాయకులు గండి సింహాద్రి, గుము లూరు చంద్రమౌళి తదితరులు అభినందించారు.

యూనిఫారం పంపిణీ

బుచ్చెయ్యపేట : మండలంలోని చిన అప్పన్న పాలెం ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు వితరణగా అందించిన యూనిఫారాలను మంగళవారం ఎంపీటీసీ సభ్యుడు గొన్నాబత్తుల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దొండా అచ్చియ్యదొర అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు దాతలను కోరారు.



యూనిఫారం అందజేస్తున్న శ్రీనివాసరావు

దివ్యాంగులను అన్ని విధాలా ఆదరించాలి

ఎంపీపీ దంగేటి రామకృష్ణ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రసాదరావు, ఎంపీపీ రామకృష్ణ

రావికమతం: దివ్యాంగులను ఆదరించాలని ఎంపీపీ దంగేటి రామకృష్ణ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులందజేశారు. అనంతరం మాట్లాడుతూ భవిత కేంద్రాన్ని పైలా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పైలా ప్రసాదరావు దత్తత తీసుకోవడం అభినందనీయ మన్నారు. ప్రసాదరావు మాట్లాడుతూ ఈ కేంద్రాన్ని జిల్లాలోనే మోడల్ కేంద్రంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌ఫోర్స్ అధికారి సర్వే శ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు రాజాన కొండ నాయుడు, ఎంఈవో కె.అప్పారావు, ఉగ్గిన నర్సయ్యనా యుడు, మేడివాడ పీఏసీఎస్ అధ్యక్షుడు వై.శేషు బాబు, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు మహలక్ష్మినా యుడు, జగన్నాథనాయుడు, సీఆర్పీలు గుంటూరు రామారావు, శ్రీను, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

135 మంది రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

బుచ్చెయ్యపేట : వడ్డాది కేపీడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అమ్మ హెల్పింగ్ హార్ట్స్ నిర్వహిం చిన రక్తదానం శిబిరంలో 135 మంది యువకులు స్వచ్ఛం దంగా రక్తాన్ని దానం చేశారు. విశాఖ లయన్స్ క్లబ్ ప్రతి నిధులు రక్తాన్ని సేకరించారు. మాజీ ఎంపీపీ బత్తుల తాత య్యబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు తదితరులు రక్తదానం చేసిన యువకు లను అభినందించారు.

పాఠశాలకు నీటిశుద్ధి పరికరం వితరణ

రావికమతం: జీవితంలో ఎంత పెద్ద ఎత్తుకు ఎదిగిన తాము చదువుకున్న పాఠశాలను మరచిపో కుండా అభివృద్ధికి తమ వంతు సహకారం అందించా లన్న పూర్వపు విద్యార్థులు కృషి అభినందనీయమని ఎంఈవో కాగిత అప్పారావు ప్రశంసించారు. మండలం లోని మట్టవానిపాలెం పాఠశాలలో మంగళవారం నిర్వ హించిన కార్యక్రమంలో రూ.లక్ష విలువైన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆ పాఠశాల పూర్వపు విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడుకు వితరణగా అందజేశారు. దీన్ని ఎంఈవో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి గణేష్, ఎంపీటీసీ సభ్యురాలు రాపర్తి అప్పలన ర్సమ్మ, ప్రధానోపాధ్యాయుడు జి.బాలస్వామి, సీఆర్పీ శ్రీనివాసరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ దేవర నానాజీ తదితరు లు పాల్గొన్నారు.

దొండపూడిలో ఆ గ్రామానికి చెందిన యక్కలదేవి, చల్లయ్య ఫౌండేషన్ సహకారంతో 10వ తరగతిలో మెరిట్ విద్యార్థులకు రూ.13వేల నగదు ప్రోత్సాహకం, సర్టిఫికెట్‌లను అందజేశారు. అలాగే వికలాంగ విద్యార్థు లకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు రాజాన శ్రీవాణి, సర్పంచ్ జి.తాత బాబు, ఎంపీటీసీ సభ్యురాలు నేతల దుర్గాలమ్మ, ఉపస ర్పంచ్ వెదురుపర్తి వెంకటాచారి, ఎస్ఎంసీ ఛైర్మన్ గొంతిన శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు పీవీఎస్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పూర్వపు విద్యార్థులు అందజేస్తున్న వాటర్‌ప్లాంట్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండా ఎగురు వేస్తున్న ఆర్డీవో సూర్యారావు



మండల పరిషత్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ రమణమ్మ

నర్సీపట్నం టౌన్/నర్సీపట్నం రూరల్ : నర్సీపట్నంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ చింతకాయల అనిత పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ మున్సిపాలిటీ రెండు సార్లు స్వచ్ఛమున్సిపాలిటీగా అవార్డు రావడం వెనుక సిబ్బంది కృషి ఎంతో ఉందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, డీఈ కామేశ్వరరావు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కె.సూర్యారావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.వి.రమణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుకల రమణమ్మలు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఏరియా ఆస్పత్రిలో సూపరింటిండెంట్ డా.ఎన్.వి.సుధాశారదా జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కార్యక్రమంలో వైద్యులు హెచ్.వి.దొర, విజయశాంతి, గౌతమి, స్టాఫ్‌నర్స్‌లు తదితరులు పాల్గొన్నారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో టౌన్ సీఐ ఎస్.సింహాద్రినాయుడు జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్‌లు జి.ఎన్.అప్పన్న, పి.దామోదర్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీవిద్య కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు డీఎఫ్‌వో ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గావి సత్యవాణి, డైరెక్టర్ బి.దొరబాబు తదితరులు పాల్గొన్నారు. వేములపూడి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి పతాకాన్ని ఆవిష్కరించి ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, పాఠశాల ప్రత్యేకాధికారి కె.భవానీ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో వైస్‌చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, లయన్స్‌క్లబ్ సభ్యులు జెండా ఆవిష్కరణ చేశారు. ఏబీఎం డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకలకు కళాశాల కరస్పాండెంట్ ఎ.జమీలు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో శ్రీకళ, పంచాయతీరాజ్ కార్యాలయంలో డీఈ సత్యంనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ రామస్వామి జాతీయ జెండాలను ఎగురవేయగా, తహసీల్దార్ కార్యాలయంలో వి.వి.రమణ, తదితరులు జాతీయ జెండాలను ఎగురవేసారు. మండలంలోని తొమ్మిది పంచాయతీల కార్యాలయాలు వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మసాగరం ఎంపీయుపీ పాఠశాలలో ఎంపీపీ రమణమ్మ పతాకావిష్కరణ చేశారు.



ఏరియా ఆస్పత్రిలో జెండా ఎగురవేస్తున్న సూపరింటెండెంట్ డా.సుధాశారదా

బలిఘట్టం శ్మశానవాటిక ప్రారంభం



శ్మశానవాటికలో షెడ్లను ప్రారంభిస్తున్న కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్‌లు

నర్సీపట్నం టౌన్: మున్సిపాల్టీ పరిధిలో బలిఘట్టం శ్మశానవాటికను మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర మంగళవారం ప్రారంభించారు. కొప్పుర్తి రామారావు ఛారిటబుల్‌ట్రస్ట్ అధినేత కొప్పుర్తి రామారావు తన సొంత నిధులు రూ.5 లక్షలతో శ్మశాన వాటికను ఆధునీకరించారు. ఈ సందర్భంగా శివుని విగ్రహాన్ని విరాళ దాత రామారావు ప్రారంభించారు. అనంతరం కైలాసవాటికలోని షెడ్లను, రూ.లక్షతో కో-ఆప్షన్ మెంబర్ దాడి సత్యరామకృష్ణ ఏర్పాటు చేసిన స్నానపు గదులను కమిషనర్, కౌన్సిలర్‌లు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ సురేంద్ర మాట్లాడుతూ అంత్యక్రియల నిమిత్తం ఆధునిక హంగులతో శ్మశానవాటికు నిర్మించామన్నారు. అంత్యక్రియలకు హాజరయ్యే వారు స్నానాలు చేయడానికి, షవర్‌బాత్‌లను ఏర్పాటుచేశామన్నారు. మున్సిపాలిటీలోని మిగిలిన శ్మశానవాటికలు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో డీఈ కామేశ్వరరావు, ఏఈ శ్రీహరి, కౌన్సిలర్‌లు చెరుకూరి సత్యనారాయణ, రుత్తలకృష్ణతో పాటు టీడీపీ నాయకులు మామిడిశ్రీను, గవిరెడ్డి రమణ, రాము, కాంట్రాక్టర్ ఆర్.లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ల రుణాలకు ఇంటర్వ్యూలు రేపు

మాకవరపాలెం: మండల పరిషత్ కార్యలయంలో ఈ నెల 17వ తేదీన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉదయశ్రీ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆ రోజు ఉదయం పది గంటలకు మండల ప్రత్యేక అధికారి, బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

మూడు నెలల్లో స్కేటింగ్ రింక్ పనులు

పబ్లిక్‌హెల్త్ చీఫ్ ఇంజనీర్ చంద్రయ్య



నర్సీపట్నం టౌన్: స్థానిక ఏరియా ఆసుపత్రి ఎదురుగా వున్న లత్సాపాత్రుడు నందనవనంలో రూ.25 లక్షలతో ఏర్పాటు చేయనున్న స్కేటింగ్ రింక్ పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర పబ్లిక్‌హెల్త్ చీఫ్ ఇంజనీర్ డా.వి.చంద్రయ్య ఆదేశించారు. మంగళవారం స్కేటింగ్ రింక్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని వుడా ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సురేంద్ర, డీఈ కామేశ్వరావు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కేటింగ్ రింక్ ఏర్పాటుకు ఈ నెల 17న మంత్రులు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పార్కులో ప్రస్తుతం వాడిపోయిన చెట్లను తొలగించి, పాడైయిన సామగ్రిని సైతం తీసివేయాలని సూచించారు. దీనికి సంబంధించి టెండర్లు కూడా పూర్తయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వుడా ఇంజనీరింగ్ అధికారులు వేణుగోపాల్‌తోపాటు స్థానిక మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

మాకవరపాలెం: ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని మండల టీడీపీ అధ్యక్షుడు రుత్తల శేషుకుమార్ అన్నారు. కస్తూర్బా పాఠశాల్లో ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఈ పాఠశాలను దత్తత తీసుకున్న ఎస్ఐ విజయకుమార్ సుమారు పది వేల రూపాయల విలువ చేసే వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కసిపల్లి కుమారి, సర్పంచ్ తలుపులయ్య, ఎంపీటీసీ సభ్యుడు రుత్తల సన్నిప్రసాద్, ఎస్సై విజయ్‌కుమార్, విశాఖ డెయిరీ డైరెక్టరు శీరంరెడ్డి సూర్యనారాయణ, పాఠశాల ప్రత్యేక అధికారి సరితాదేవి పాల్గొన్నారు.

చెరువు మధ్యలో గట్టు తొలగించాలి

మాకవరపాలెం: నారాయణరాజుపేట రాళ్లకండి చెరువు మధ్యలో వేసిన గట్టును తక్షణమే తొలిగించాలని సర్పంచ్ దువ్వాసి వెంకట్‌గిరి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చెరువు మధ్యలో బయ్యవరం గ్రామస్థులు గట్టు వేసి సాగు నీరు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నీరు చెట్టు పథకం ద్వారా మంజూరైన రూ.40 లక్షలతో చెరువు అభివృద్ధి చేశామన్నారు. చెరువులో గట్టు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

- ముందుకు రాని పంచాయతీ పాలకవర్గాలు
- చొరవ చూపని అధికారులు
- సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు కోటవురట్ల దూరం
- ఏ పంచాయతీలోనూ ప్రారంభం కాని వైనం

ఏదీ చెత్తశుద్ధి?


కైలాసపట్నం డంపింగ్‌యార్డు గోతులకు పరిమితమైన దృశ్యం

కోటవురట్ల: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్) ఏర్పాటు కు కోటవురట్ల మండలం నోచుకోలేదు. తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువులను తయారు చేసి తద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం నెరవేరడం లేదు. అధికారులలోనూ, పంచాయతీ పాలకవర్గాల్లోనూ చిత్తశుద్ధి లేకపోవడంతో మండలంలో ఏ ఒక్క గ్రామంలోనూ సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు కాలేదు. తొలివిడతగా కోటవురట్ల మేజర్ పంచాయతీలో ఈ కేంద్రం ఏర్పాటుకు పది లక్షల రూపాయలు మంజూరైంది. స్థల వివాదం కారణంగా రెండేళ్ల నుంచి పనులు ప్రారంభం కాలేదు. జిల్లాలో అన్ని మండలాల్లో ఈ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ విషయంలో మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో నర్సీపట్నం డీఎల్‌పీఓ శిరీషారాణి మండల స్థాయి అధికారులపై ఒత్తిడి పెంచారు. దీంతో మండలంలో పాములవాక, రాజుపేట, కైలాస పట్నం పంచాయతీల్లో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ కేంద్రం ఏర్పాటు చేస్తే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడంపై ప్రజలకు అవగాహన కల్పించడం, వీటి సేకరణకు ఒక కార్మికుడిని నియమించడం, జనాభా ప్రాతిపదికన ఉపాధి నుంచి నిధులు ఇవ్వడం తదితర బాధ్యతలు పంచాయతీలు నిర్వహించాలి. ఇందుకు సర్పంచ్‌లు సుముఖంగా లేకపోవడంతో ఈ కేంద్రాల ఏర్పాటు జాప్యమవుతుంది. ఈ పథకం కింద పాములవాక, రాజుపేట, కైలాసపట్నం గ్రామాల్లో రూ.4.5 లక్షలు చొప్పున నిధులు మంజూరు య్యాయి. కైలాసపట్నంలో మాత్రం గోతులు తవ్వి పనులు నిలిపివేశారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

పాయకరావుపేట : పాయకరావుపేటలో సోమవారం రాత్రి మృతి చెందిన హెటిరో ఉద్యోగి కె.రాంబాబుది అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని ఎస్ఐ వి.సత్యనారాయణ తెలిపారు. నక్కపల్లి మండలంలోని హెటిరో కంపెనీలో షిఫ్ట్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్న కె.రాంబాబు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుమేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని తెలిపారు.

నక్కపల్లిలో హాకీ క్లబ్ ప్రారంభం


క్రీడాకారులకు హాకీ కిట్లు అందజేస్తున్న సర్పంచ్ వెంకటలక్ష్మి

నక్కపల్లి : నక్కపల్లిలో హాకీక్లబ్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాకీ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాట్లు, క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. వీటిని సర్పంచ్ వీసం వెంకటలక్ష్మి, వైసీపీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ వీసం రామకృష్ణ, మాజీ సర్పంచ్ తుమ్మా కల్పన క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నక్కపల్లిలో హాకీ క్రీడను సాధన చేసేందుకు విద్యార్థులు ఉత్సాహం కనబర్చం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బలిరెడ్డి సూరిబాబు, కొల్నాటి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే అనిత ప్రచారం


నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనిత

పాయకరావుపేట : నంద్యాల నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత పాల్గొన్నారు. మంగళవారం నంద్యాలలో జరిగిన నగర(ఉప్పర) సదస్సులో ఆమె ప్రసంగించారు.

సొసైటీ సేవలు మరింత విస్తృతం

పాయకరావుపేట : తూర్పుగోదావరి జిల్లా టీడీపీ నాయకుడు, రాష్ట్ర మంత్రి యనమల రామకృష్ణుడు సోదరుడు పేరు మీద ప్రారంభించిన కృష్ణుడు రూరల్ ఇంప్రూవ్‌మెంట్ సర్వీస్ సొసైటీ సేవలను రానున్న రోజుల్లో మరింత విస్తృతం చేయనున్నామని సొసైటీ అధ్యక్షుడు తాటిపర్తి కాసులు తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట మండలం పాల్మన్‌పేట పంచాయతీ రాజియ్యపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు సుమారు రూ.8వేల విలువైన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పిర్ల నూకరాజు, శ్రీను, యాదాల గోవిందు, సత్తిబాబు, గోవిందు, నేమాల శ్రీను, సుబ్బరాజు, రమణతోపాటు పలువురు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదలకు చీరల పంపిణీ


పేదలకు చీరల పంపిణీ చేస్తున్న దృశ్యం

పాయకరావుపేట : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పాయకరావుపేటలో పేదలకు ఎంఆర్‌పీఎస్ నాయకులు చీరలు పంపిణీ చేశారు. స్థానిక చిత్రమందిర్ సెంటర్లో పతాకావిష్కరణ అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మోరంపూడి బుజ్జి, రూరల్ జిల్లా అధ్యక్షుడు చింతాడ నూకేశ్వరరావు మాదిగ తదితరులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు అప్పారావు, సలికే అచ్చియ్య, ఇంగుడపల్లి మహేష్, కాకాడ జయ, కుందురు కుమార్, వేమగిరి లక్ష్మణరావు, కడింపల్లి రాజు, ఆరుగుల అప్పలకొండ పాల్గొన్నారు.

చినదొడ్డిగల్లులో చండీహోమం


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నక్కపల్లి : మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో కొత్తగా నిర్మించిన మరిడిమాంబ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం చండీహోమం ఘనంగా నిర్వహించారు. పురోహితుడు వీరంకి శ్రీనివాసరావు, వేదపండితులు దేవులపల్లి వెంకటేశ్వర్లు, రామాయణం సాయినాథ శర్మ శాస్త్రోక్తంగా పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. అలాగే చండీ హోమం నిర్వహించారు. అదేవిధంగా విష్వక్సేన పూజ, పంచగవ్య ప్రాశన, క్షీరాభిషేకం, జలాధివాసం, దీక్షాధారణ కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, కళశస్థాపన కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు.

మదరసాలకు ఆర్ఓ ప్లాంటు

పాయకరావుపేట : పాయకరావుపేటలో ముస్లిం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మదరసాలకు స్థానిక రోటరీక్లబ్ సభ్యులు మంగళవారం ఆర్ఓ ప్లాంటును విరాళంగా అందజేశారు. పాయకరావుపేట పెదపీర్లపంజా వీధిలో ఉన్న దలాల్ ఉలుమ్ మదరసా గౌసల్‌వరాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పి.ఎస్.ఆర్.ప్రసాద్, ఎన్.పద్మావతి, కోశాధికారి జగదీష్ పటేల్ ఈ ప్లాంట్‌ను మదరసాల అధ్యక్షుడు షేక్ మదీనా తదితరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖాజా బాబా, షెక్ రబ్బాని, అసన్‌వల్లీ, మదీనవల్లీ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి సన్మానం

పాయకరావుపేట : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సాయం అందించిన పూర్వ విద్యార్థి, కానిస్టేబుల్ కోటివల్లి అప్పారావును నామవరం సర్పంచ్ పల్లా బాబూరావు మంగళవారం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు సిమెంట్ పోల్స్, ఐరన్ ఫెన్సింగ్ అందజేసిన పూర్వ విద్యార్థిని ఈ సందర్భంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లా బాబూరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రామాల శ్రీను, కనక సుందరలత, ఇసరపు తాతారావు, ఎస్ఎంసీ చైర్మన్ దార్ల భవానీ, హెచ్ఎం నీలం జోగిరాజు, ఉపాధ్యాయులు ఎస్‌కె.సత్తర్ సాహెబ్, శ్రీను, సూరిబాబు, బి.వి.రమణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థి కె.అప్పారావును సన్మానిస్తున్న దృశ్యం

యనమల కృష్ణుడికి శుభాకాంక్షలు చెప్పిన టీడీపీ నేతలు

పాయకరావుపేట : తుని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడి సోదరుడు యనమల కృష్ణుడికి పాయకరావుపేట టీడీపీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తునిలోని ఆయన ఇంటికి వెళ్లిన మండల టీడీపీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పాండురంగస్వామి దేవస్థానం చైర్మన్ యాళ్ళ వరహాలబాబు తదితరులు యనమల కృష్ణుడికి పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా విలియం కేరి, నాగం బుల్లిదొర, వేములపూడి అప్పారావు, సలికే రమణ తదిరులు పాల్గొన్నారు.

నేతల జెండా ఆవిష్కరణ



ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ రమాకుమారి, తదితరులు



రాంబిల్లి ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనిత



రాంబిల్లి వైసీపీ కార్యాలయం వద్ద పతాక ఆవిష్కరణ చేస్తున్న బొడ్డేడ ప్రసాద్



ఏఎంసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న రంగనాయకులు

జాతీయ జెండాకు వందనం

- నియోజకవర్గంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- మహనీయుల త్యాగ ఫలం
- మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమరి
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఎలమంచిలి/రూరల్ : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ 70వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఎలమంచిలి పట్టణంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు,విద్యా సంస్థలు, కోర్టు సముదాయం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ రమాకుమారి, రాజీవ్‌గాంధీ క్రీడా మైదానం వద్ద ఉన్న కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి విశ్వనాథం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్ట్రార్ సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సందీప్, తహసీల్దారు కార్యాలయం వద్దతహసీల్దార్ అప్పలరాజు, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ విజయ్‌నాథ్ జెండాలు ఆవిష్కరించారు.అలాగే కొత్తపేట పాఠశాలలో టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు పిట్టా శ్రీను, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్మన్ రంగనాయకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కె. మాల్యాద్రి, వైస్ ప్రిన్సిపాల్ జగన్నాథం, తులసీనగర్ ఉన్నత పాఠశాలలో కౌన్సిలర్ మళ్ల శైలజ, మళ్ల కొండబాబు జాతీయ జెండా ఎగురవేశారు. బీజేపీ,ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయం, రవీంద్ర భారతి, శ్రీ చైతన్య, క్రిష్ణవేణి పాఠశాలల్లో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాల్లో నాయకులు నగిరెడ్డి కాసుబాబు, కొప్పిశెట్టి బుజ్జి, సియ్యాద్రి శ్రీను, సుందరపు బాబ్జీ, గుప్తా, పండూరి శ్రీను, గోపీ, శ్రీకాకుళం అడిషనల్ జిల్లా జడ్జి కె. సుదామయి, జడ్జిలు జి. ధర్మారావు, కిషోర్‌బాబు, న్యాయవాదులు కూనిశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస పట్నాయక్, పాల్గొన్నారు. అలాగే ఏటికొప్పాక ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కొలుకులూరి వెంకట పద్మావతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇదే గ్రామంలో మార్కెట్ వీధిలో ఉన్న మహాత్మా గాంధీవిగ్రహానికి టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కాండ్రకోడ చిరంజీవి పూలమాల వేసి, నివాళి అర్పించారు. పద్మనాభరాజుపేట, బయ్యవరంల్లో గ్రామీణ స్వచ్ఛంద సేవా ట్రస్టు ఆధ్వర్యంలో వేడుకులను నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ గొన్నబత్తుల శివ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ములకలాపల్లి పాఠశాలలో సర్పంచ్ గెంజి శ్రీనివాసరావు, మర్రిబంద పాఠశాలలో సర్పంచ్ లవుడు లోవరాజు, పులపర్తిలో ఈటి వెంకట పద్మావతి, పులపర్తి ఆటోస్టాండ్‌లో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఎస్ ట్రస్టు సభ్యులు మొగ్గా బాబూరావు, మోటూరి ఈశ్వరరావు, శానా నానాజీ, మొగిలి అప్పలనాయుడు, బదిరెడ్డి శంఖర్, హెచ్ఎం రాజవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా సంబరాలు

అచ్యుతాపురం/రూరల్ :మండలంలోని అన్ని గ్రామాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. అచ్యుతాపురం జంక్షన్‌లో ఎస్ఐ దీనబంధు జెండా ఎగురవేసి, వంద మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు. హరిపాలెం ఉన్నత పాఠశాల, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు భారతి జెండా ఎగురవేశారు.

భారతీయుల పండుగ ఇది

రాంబిల్లి :స్వాతంత్ర్య దినోత్సవం భారతీయు పండుగ అని ఎంపీపీ అనిత అన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, కేజీబీవీ, రాంబిల్లి ఉన్నత పాఠశాలల్లో ఆమె జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశ ఉన్నతికి అందరూ సహకరించాలన్నారు. కాగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులు నిర్వహించిన పలు సాంస్కృతి కార్యాక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో తహసీల్దార్ ఆదిమహేశ్వరావు, ఎంపీడీవో నిర్మల, ఈఓపీఆర్‌డీ పద్మజ, ఎంఈఓ సూర్యారావు, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ఉమాదేవి, పాల్గొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ వద్ద,రాంబిల్లి ఆటోయూనియన్ కార్యాలయం వద్ద ఎస్ఐ కుమార్‌స్వామి జెండా ఎగురవేశారు.వైసీపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్‌పతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనుభావులు ప్రాణ త్యాగం చేసి స్వాతంత్ర్యాన్ని తెచ్చారని, దీన్ని రేపటి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ వైసీపీ కన్వీనర్ ఎన్. సాయివరప్రసాద్, వాననర్సాపురం సర్పంచ్ చింతకాయల ఎర్రయ్య, వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు నాయుడు, పాల్గొన్నారు.

మహ

మునగపాక : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది.ఏపీ మోడల్‌స్కూల్, కేజీబీవీ,తోటాడ, వాడ్రాపల్లి, మునగపాక, నాగులాపల్లి పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మి సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయం, వాడ్రాపల్లి, గొల్లలపాలెం ప్రాథమిక పాఠశాలల్లో ఎంపీపీ ఆడారి మంజు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ స్వామినాయుడు, జెండాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. రాంబాబు, ఎంపీడీవో శాంతలక్ష్మి, ఎంఈవో ఎస్ఎస్ ధనలక్ష్మి, పాల్గొన్నారు.

ఐదు వేల అడుగుల జెండాతో ర్యాలీ

ఎలమంచిలి : పట్టణంలో ఐదు వేల అడుగుల జాతీయ జెండాతో చేపట్టిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. లైనుకొత్తూరు వద్ద న్యూ లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎల్ఐసీ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ లైఫ్ సంస్థ డైరెక్టర్లు రాజా కుల పతి, శ్రీమతి నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

అదరగొట్టిన చిన్నారులు



జాతీయ జెండాతో రాంబిల్లి కేజీబీవీ విద్యార్థినులు



దోసూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విన్యాసం



మునగపాకలోని నాగులాపల్లి విద్యార్థినుల ప్రదర్శన

అధికారుల సందడి



ఎలమంచిలి కోర్టు ఆవరణలో గాంధీ చిత్రపటం ముందు నివాళి అర్పిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు



కొత్తపేట పాఠశాలలో జెండా వందనంలో ఉపాధ్యాయులు



పూడిమడక మెరైన్ పోలీస్ స్టేషన్ వద్ద పతాకావిష్కరణ చేస్తున్న సీఐ ఆనంద్

ఘనంగా గోధూళి

అనకాపల్లిటౌన్: స్థానిక శ్రీహరి సేనా సేవా సమితి నిర్వహించిన గోధూళి కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. నిదానందొడ్డిలోని సమితి కార్యాలయం నుంచి హరే రామ హరే కృష్ణ నామ సంకీర్తనతో పురవీధుల్లో సమితి సభ్యులు నగర కీర్తన చేశారు. గోవు పాదధూళితో వీధులు శుభ్రమవుతాయని సమితి ప్రతినిధి దాడి రాజేశ్వరి తెలిపారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- నిన్నుకోరి
శ్రీసత్య - లై
రాజా - జయ జానకి నాయక
షిర్డీసాయి - లై
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : నేనే రాజు నేనే మంత్రి
శ్రీసత్యనారాయణ : జయ జానకి నాయక

'నెహ్రూను పట్టించుకోని పాలకులు'

అనకాపల్లి: భారతదేశ మొదటి ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు జవహర్‌లాల్ నెహ్రూను అనకాపల్లి నాయకులు భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున స్మరణకు తెచ్చుకోకపోవడం విచారకరం. విగ్రహం చేతిలో వుండే శ్వేతకపోతం పడిపోయే స్థితిలో ఉంది. కనీసం స్వాతంత్ర్య దినోత్సవం రోజునైనా ఆయనను గుర్తు చేసుకొని విగ్రహానికి ఓపూలమాల అయినా వేస్తారని భావించారు. కానీ ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలు వచ్చి ఆయన చుట్టూ తిరిగి ఆర్డీవో కార్యాలయానికి, జోనల్ కార్యాలయానికి వెళ్లి అక్కడి కార్యక్రమాల్లో పాల్గొని వెళ్లిపోయారు. ఆయన వంక కన్నెత్తైనా చూడకపోవడంతో పాపం చాచాజీ ఆత్మ ఎంత క్షోభించిందో!

చురుగ్గా పోలేరమ్మ ఆలయ నిర్మాణ పనులు

నెహ్రూచౌక్: స్థానిక శారదానది తీరాన గల పరుశురాముడిపేటలో పోలేరమ్మ ఆలయ నిర్మాణ పనులు రూ.3 లక్షలతో చురుగ్గా సాగుతున్నాయని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు జి. సూరిబాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్థానికేతరులు కూడా తమ వంతు సహాయసహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి గత నెల 30న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ భూమి పూజ చేశారన్నారు. అమ్మవారి విగ్రహదాత నమ్మిన నానాజీరావు, గోపీ నంబాళ మాధవాచారులు, కోరాడ మహేష్‌బాబు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధనగిరిపై ఘనంగా కృష్ణాష్టమి

కొత్తూరు:మండలంలోగల సత్యనారాయణపురంలో మూలపేట వద్దగల గోవర్ధన గిరిపై శ్రీకృష్ణాష్టమి వేడుకలను మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. టీడీపీ గ్రామ నాయకుడు కోరాడ మహేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహానికి వేకువజాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అర్చకులు గోపి నంబాళ మాధవాచార్యులు నిర్వహించారు. అనంతరం సుందరయ్యపేట గ్రామస్థులచే తోడపెద్దు సేవ, తప్పెటగుళ్లు, కోలాటాలు, శ్రీకృష్ణుడి భక్తి గేయాలు, అన్నమయ్య కీర్తనలు భక్త బృందాలతో ఆలపించారు.గ్రామ సర్పంచ్ కోరాడ నూకరత్నం పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు పేదలకు అందించాలి

అనకాపల్లిటౌన్: స్వాతంత్ర్య ఫలాలు పేదలకు అందించాలని రౌండ్ టేబుల్ సమావేశం కోరింది. మంగళవారం స్థానిక కార్మిక, కర్షక భవనంలో స్వాతంత్ర్యానికి ముందు- అనంతరం పేదల పరిస్థితి అనే అంశంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకురాలు ప్రసన్న మాట్లాడారు. మహిళల శ్రమకు విలువ లేకుండా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. సీపీఎం డివిజన్ కన్వీనర్ ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో పాల్గొనని బీజేపీ, టీడీపీ పాలకులు సామ్రాజ్యవాద దేశాలకు నాయకత్వం వహిస్తున్న అమెరికాకు దాసోహం కావడం దుర్మార్గం అన్నారు. జి.వరలక్ష్మి, జాజుల రమేష్, కె.సురేష్‌బాబు, గంటా శ్రీరామ్, కోరిబిల్లి శంకరరావు, చిన్నియాదవ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

అనకాపల్లిటౌన్: పౌర్ణమి సేవా సంస్థ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం నిర్వహించిన క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందించారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కెవీపీ నారాయణరావు కల్యాణి నర్సింగ్‌హోమ్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులను భాష్యం విద్యార్థులకు తృతీయ బహుమతి విద్యాధర్ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ నారాయణరావు బహుమతులను అందించారు. డ్రాయింగ్ పోటీల్లో ప్రథమ బహుమతి జీవీఎంసీ పాఠశాల జీవీఎన్‌ప్రసాద్‌కు,ద్వితీయ బహుమతి ఎంజీహెచ్ స్కూల్, తృతీయ బహుమతి ఆర్.నవ్యశ్రీకి అందజేశారు. పెతకంశెట్టి ఆదికోటి, కర్రి సుబ్రహ్మణ్యం,కె.త్రినాధరావు, బి.ఆదిబాబు, ఎ.శివా జీ, ఎం. నాగేశ్వరరావు, కె.రమణబాబు న్యాయ నిర్ణేతలుగా పండూరి సత్యనారాయణ, ఎం.అనురాధలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

అనకాపల్లిటౌన్: స్థానిక ఉడ్‌పేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాజుపాలెం గ్రామానికి చెందిన సుబ్రహ్మణేశ్వరస్వామి ఛారిటబుల్ ట్రస్టు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసింది. సంస్థ చైర్మన్ జోశ్యుల హరినాథబాబా, గజలక్ష్మి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

పేదలకు బియ్యం పంపిణీ

గవరపాలెం: స్థానిక సతకంపట్టు గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద, గౌరీ పరమేశ్వరుల కమిటీ, గౌరీ పరమేశ్వరుల ప్రజా టెంట్‌హౌస్, గౌరీ పరమేశ్వరుల యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్థానికులు, విద్యార్థులు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం 50 మంది పేదలకు బియ్యం పంపిణీ చేశారు. 60 మంది పాఠశాల విద్యార్థులకు జాతీయ జెండాలు, పుస్తకాలు, చాక్లెట్‌లను పంపిణీ చేశారు. మాజీ మండలాధ్యక్షుడు కొణతాల బాబురావు, మాజీ కౌన్సిలర్ కొణతాల మురళీకృష్ణ, కొణతాల రాజారావు, కొణతాల సంతోష్ అప్పారావునాయుడు, పీవీ రమణ, దాడి కృష్ణ, సూరిశెట్టి నరసింగరావు (పైసా), సీహెచ్. శ్రీనివాసరావు, బుద్ద భూలోకనాయుడు తదితరులు పాల్గొన్నారు.



బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

గౌరీ వ్యాయామశాలలో జిమ్ ప్రారంభం

గవరపాలెం:స్థానిక గౌరీ పంచాయతన దేవాలయంలోగల గౌరీ వ్యాయామ శాలలో జిమ్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ విచ్చేసి మాట్లాడారు. దేశాభివృద్ధికి యువతే కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైడీఎస్ మూర్తి, డాక్టర్ కాళ్ల ఈశ్వరాజు, గౌరీ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు మళ్ల సాంబశివరావు, గౌరీ సేవా సంఘం కార్యదర్శి బుద్ద మురళీ తాతారావు, గౌరీ వ్యాయామ సంఘం అధ్యక్షుడు విల్లూరి రాజేష్, కార్యదర్శి మారిశెట్టి బాస్కరరావు, కోశాధికారి భీశెట్టి తిరుమల, ఇతర జిమ్ సభ్యులు పాల్గొన్నారు.



జిమ్ సభ్యులు సత్కరిస్తున్న దృశ్యం

క్యాన్సర్ రోగిని ఆదుకున్న తపాల ఉద్యోగులు

అనకాపల్లిటౌన్: ఆపదలో ఉన్న వారిని మేము సైతం ఆదుకోవడానికి సిద్ధం అంటూ తపాలాశాఖ అధికారులు నిరూపించుకున్నారు. మాడుగులకు చెందిన గంటిమూడి కొండబాబు కుమారుడు సంజయ్ అనే ఆరేళ్ల విద్యార్థి సెయింటెన్స్‌లో యూకేజీ చదువుతున్నాడు. ఇతనికి బ్లడ్ క్యాన్సర్ అని తెలిసి కుటుంబసభ్యులు తల్లడిల్లిపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కేజే పురం సబ్ పోస్ట్‌మాస్టర్ మీగడ ఈశ్వరరావు సోషల్ మీడియా ద్వారా తపాలా ఉద్యోగులకు చేరవేశారు.ఇందుకు స్పందించిన తపాలా ఉద్యోగులు రూ.1.5 లక్షలు సేకరించారు..ఈమొత్తాన్ని అనకాపల్లి తపాల ప్రధాన కార్యాలయంలో సూపరింటెండెంట్ కెవిఎన్నాయుడు కుటుంబసభ్యులకు మంగళవారం అందించారు.

వివాహిత అదృశ్యంపై కేసు

అనకాపల్లిటౌన్: మండలంలోని తుమ్మపాల గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైనట్టు పట్టణ ఎఎస్ఐ వి.అప్పారావు తెలిపారు. చోడవరం ప్రాంతానికి చెందిన గొలజాన లక్ష్మి కుమార్తె ఉమామహేశ్వరికి తుమ్మపాల గ్రామానికి చెందిన కనుబుడ్డి నాగేశ్వరరావుతో రెండు నెలల క్రితం వివాహమైందన్నారు. సోమవారం ఉమామహేశ్వరిని తల్లి లక్ష్మి తుమ్మపాల తీసుకువచ్చి ఇంటి వద్ద దింపిందన్నారు. ఆక్షణం నుంచి ఆమె కనిపించకపోవడంతో మంగళవారం లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

యువకుడిని గాయపరిచిన ఇద్దరిపై కేసు

అనకాపల్లిటౌన్: స్థానిక రాణిగారి పూలతోట జంక్షన్‌లో సోమవారం అర్ధరాత్రి ఒక యువకుడిని కొట్టి గాయపరిచిన ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నూకాంబికనగర్‌కు చెందిన మద్దాల సోమశ్రీహర్ష అనే యువకుడు రెండో ఆట సినిమా చూసి ఇంటికి వెళుతుండగా నూకాంబిక ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న కొణతాల సత్యనారాయణ,మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి రాణిగారి పూలతోట జంక్షన్‌లో సీసాతో తలపై బలంగా కొట్టారని శ్రీహర్ష ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. శ్రీహర్షకు సత్యనారాయణ బంధువులకు మధ్య గతంలో ఉన్న గొడవలే ఇందుకు కారణంగా ఆయన చెప్పారు.

గవరపాలెం హైస్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు

గవరపాలెం: స్వాతంత్ర్య వేడుకలను స్థానిక జీవీఎంసీ గవరపాలెం హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కెవిఎన్‌వీ సత్యనారాయణ, ఎన్‌సీసీ ఆఫీసర్ కాండ్రేగుల జనార్ధన్, కె.రాము, కె.శంకర్రావు, డి.అప్పలనాయుడు, బి.రమణాజీ, పాల్గొన్నారు.

రుణాల కోసం

రెండో విడత ఇంటర్వ్యూలు రేపు

అనకాపల్లి రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, బ్రాహ్మణ కార్పొరేషన్‌లద్వారా రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నవారికి రెండో విడత ఇంటర్వ్యూలు గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీవీ రమణ తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు మండల కమిటీ, బ్యాంకర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

పుస్తకాల పంపిణీ

గవరపాలెం: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉమ్మలాడకి చెందిన గణేష్, పట్టణానికి చెందిన కరణం సుధ వారి ఆధ్వర్యంలో స్థానిక రాణిగారి పూలతోట వద్ద ఉన్న దోబీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు నోటు పుస్తకాలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్తలు ఎ.. కాంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫారాల పంపిణీ

నెహ్రూచౌక్: స్థానిక గాంధీనగరంలో గల లయన్స్‌క్లబ్ హాల్‌లో స్వాతంత్ర వేడుకల సందర్భంగా జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 40 మంది పేద విద్యార్థులకు స్కూల్ యూనిఫారాలు, పేద మహిళలకు కిరాణా సరుకులు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కె.ఎస్. శ్రీనివాసరావు, కార్యదర్శి ఎంకెఎస్ బాబు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధుడికి ఘన సన్మానం

నెహ్రూచౌక్: బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు మంగళవారం స్థానిక గూడ్సురోడ్డులో గల భాష్యం స్కూల్‌లో చింతా ధర్మా అనే వందేళ్ల వృద్ధుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వృద్ధుడి కుటుంబసభ్యులు, స్థానికులు, బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.